
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

★★★★★★



20

అమరావతి కృష్ణా

గురువారం 4 జనవరి 2018

సెంటర్ ఆఫ్ అట్రాక్షన్



- స్టార్ హోటల్స్, వస్త్ర, బంగారు, ఆటోమొబైల్, హైపర్ మార్కెట్లు
- భారీ మల్టీప్లెక్స్‌లతో సూపర్ సందడిగా...
- ఇదీ బెజవాడ ఎంజీ రోడ్డు

8 లో

బదరీనాథ్‌బాబు చుట్టూ

బిగుస్తున్న ఉచ్చు

- దుర్గగుడిలో పూజలపై విచారణ జరిపించాలి
- పోలీసులకు న్యాయవాదుల తొలి ఫిర్యాదు

7

అసైన్డ్‌లో ఆక్వా

- సాగు పత్రాలతో అవకాశం
- ఏడాది పాటు సీవోసీ
- పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- అక్రమాలకు ఆస్కారం



ఆక్వాసాగు కోసం అసైన్డ్ భూముల్లో తవ్వకాలు

అసైన్డ్ భూముల్లో ఆక్వా సాగుకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో అక్రమాలకు ఆస్కారం ఏర్పడుతోంది. సాగుదారులకు ఏడాదిపాటు సీవోసీ (కల్టివేషన్ ఆఫ్ సర్టిఫికెట్) జారీ చేస్తున్నారు. ఫలితంగా జిల్లాలో సాగు విస్తీర్ణం పెరుగుతోంది. వ్యవసాయ, అసైన్డ్ భూముల్లో ఆక్వా సాగు వల్ల పర్యావరణం కలుషితమవుతోంది.

12 లో

పర్యాటక హబ్‌గా ముక్త్యాల

- రూ.1.12 కోట్ల నిధులతో పనులు ప్రారంభం

19 లో



ఉషోదయ వేళలో ముక్త్యాల వద్ద కృష్ణానది ఉత్తర వాహిని

నాటు సారాను

నియంత్రిస్తాం

- చినగొల్లపాలెంలో ఎక్సైజ్, ఈఎస్‌టీఎఫ్ దాడులు
- 200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి అధికారుల స్పందన

(కృత్తివెన్ను)

తీరప్రాంత గ్రామాల్లో నాటుసారా తయారీపై నిత్యం దాడులు చేస్తామని, ప్రత్యేక నిఘా ఉంచి, సారాను నియంత్రిస్తామని ఎక్సైజ్ ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. చినగొల్లపాలెంలో నాటుసారా తయారీ, విక్రయాలపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన కథనాల పై స్పందించిన కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు తక్షణమే దాడులు నిర్వహించి, సారాను అరికట్టాలంటూ ఆదేశాలిచ్చారు. దీంతో చినగొల్లపాలెంలో ఎక్సైజ్, ఈఎస్‌టీఎఫ్ మచిలీపట్నం అధికారులు వారి సిబ్బందితో బుధవారం -మిగతా 12లో



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

అభివృద్ధిని ఆదరించండి

- సీఎంకు ఓటును కానుకగా అందజేయాలి
- అన్ని పంచాయతీలు ప్లాటినం అవార్డులు తీసుకునే బాధ్యత నాది
- పోరంకి జన్మభూమి గ్రామసభలో మంత్రి నారా లోకేష్

- మెయిన్‌లో



పోరంకి జన్మభూమి సభలో మహిళలకు చీరలు అందజేస్తున్న మంత్రి నారా లోకేష్

జన్మభూమి గ్రామ సభల నిర్వహణలోనూ

జిల్లా ముందంజ

- ప్రభుత్వ ఐవీఆర్ఎస్ సర్వేలో రాష్ట్రంలోనే మొదటి స్థానం
- మరింత ఉత్సాహంగా పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం పిలుపు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): జన్మభూమి గ్రామ సభల నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై ప్రజలలో సంతృప్తి కొలమానంలోనూ కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. జన్మభూమి కార్యక్రమం ప్రారంభమై రెండు రోజులు అయిన నేపథ్యంలో, వీటి నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంది. ఐవీఆర్ఎస్ ద్వారా రాష్ట్ర ప్రజల నుంచి ప్రభుత్వం ఫీడ్‌బ్యాక్ తీసుకోగా ... కృష్ణా జిల్లా నుంచి 72 శాతం మేర సంతృప్తి వ్యక్తమైంది. రాష్ట్రంలోని 13 జిల్లాలలోనే కృష్ణాజిల్లా అత్యున్నతమైన సంతృప్తికర సగటును సాధించింది. జన్మభూమి - మా వూరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలలో సంక్షేమం, సంతృప్తి శాతాన్ని పెంచామని కలెక్టర్ బాలయ్య నాయుడు లక్ష్మీకాంతం చెప్పారు. ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయటం ద్వారా ప్రజలకు మరింత లబ్ది కలిగించాలని, వారిని జన్మభూమి కార్యక్రమాలలో భాగస్వాములను చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామ సభలలో లబ్దిదారుల చేత వారి అభిప్రాయాలు వివరించటం ద్వారా ప్రజలలో ప్రభుత్వ పథకాల పట్ల మరింత అవగాహన పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. జన్మభూమి - మావూరు కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవటం జరుగుతోందన్నారు.

కృష్ణా జిల్లా గ్రిగ్ మెమోరియల్ పోటీలు ప్రారంభం



స్కూల్స్ పీఈటీలతో విన్నర్‌గా నిలిచిన అండర్-14, 17 బాలుర హాకీ జట్లు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 3: 81వ జిల్లా గ్రిగ్ మెమోరియల్ స్కూల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో భాగంగా బుధవారం స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని క్రీడా ప్రాంగణంలో అండర్-14, 17 బాల, బాలికల ఫుట్‌బాల్, హాకీ, హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సుమారుగా 130 మంది బాలబాలికలు పాల్గొన్నారు. అండర్-17 హాకీ బాలుర విజేత మాంటిస్సోరి స్కూలు, రన్నర్‌గా ఏకేటీపీఎం స్కూల్ నిలిచాయి. అండర్-14 విభాగంలో నలందా విద్యానికేతన్ విన్నర్, జడ్పీహెచ్ఎస్ స్కూలు రన్నర్‌గా నిలిచింది.



అద్భుత ఆలోచనా శక్తే పెట్టుబడిగా అటు పేరు, ఇటు ఉపాధి పొందుతున్నాడు విజయవాడకు చెందిన యువకుడు సాయికుమార్ రెడ్డి. ఒక్కో అడుగు వేస్తూ భవిష్యత్‌కు పునాది వేసుకుంటున్నాడు. వెబ్‌సైట్లలో దొర్లే పొరపాట్లను (బగ్స్)ను గుర్తించి సైబర్ నేరాలు అరికట్టేందుకు తన వంతు కృషి చేస్తున్నాడు. ఆ సంస్థల ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తున్నాడు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన సాయి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు.

- గూగుల్‌ను మెప్పించిన బీటెక్ విద్యార్థి
- వెబ్‌సైట్ తప్పులను గుర్తించిన సాయికుమార్‌రెడ్డి
- పారితోషికంగా రూ.8.70 లక్షలు
- రుణ విముక్తి కలిగించాడంటున్న తల్లిదండ్రులు
- సెక్యూరిటీ ఎనలిస్ట్‌గా స్థిరపడాలనుకుంటున్న సాయి

బగ్ మేధావి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) నగరంలోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (కం ప్యూటర్ సైన్స్) చదువుతున్న సాయికుమార్ ఇంటర్ సెకండియర్ నుం చే వెబ్‌సైట్ల బగ్స్ వెతకడంపై ఆసక్తి పెంచుకున్నాడు. ఫ్రెండ్స్‌తో ముచ్చ ట్లలో భాగంగా విన్న బగ్స్ సెర్చింగ్‌ను సీరియస్‌గా తీసుకున్న సాయి నిరంతరం బగ్స్ పనిలో మునిగిపోయేవాడు. అర్ధరాత్రి వరకు కంప్యూటర్‌లో మునిగిపోతున్న తమ కుమారుడిని చూసి భయపడే వారమని, తనకు పలానా సంస్థ డబ్బులు బదిలీ చేస్తుందని, బ్యాంకు అకౌంట్ నంబరు, ఆధార్ నంబరు కావాలని అడిగిన రోజు కూడా కం గారు పడ్డామని తల్లిదండ్రులు చెబుతున్నారు. కానీ నేడు తమ బిడ్డను చూసి సంతోషపడుతున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ ద్వితీయ సంవ త్సరం చదువుతుండగా.. కాలేజీలో 48 గంటలపాటు సైబర్ సెక్యూరిటీ మారథాన్ నిర్వహించారు. అది తనకు బాగా ఉపయోగపడిందని, వెబ్ సైట్‌ను ఎలా టెస్ట్ చేయాలి.. తదితర అంశాలపై అవగాహన పెంచుకు నేందుకు సహకరించిందని సాయి చెబుతున్నాడు. తనలాగే బగ్ సెర్చింగ్ చేసే వాళ్లు ఏపీలో చాలా మందే ఉన్నారు కానీ.. ఇంత పెద్ద మొత్తాన్ని బగ్స్ గుర్తించడం వల్ల వచ్చింది మాత్రం తనకేనని, భవిష్యత్ లో సెక్యూరిటీ ఎనలిస్ట్ అవ్వాలనుకుంటున్నానని వివరించాడు.

రూ.లక్షల అప్పు తీర్చిన సాయి

లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న తండ్రి శ్రీనివాసరెడ్డి కొన్నేళ్లుగా లక్షల అప్పుతో ఇబ్బంది పడుతున్నాడు. అయినా సాయి చదువుకు ఎలాంటి ఆటంకం కలగనివ్వలేదు. ప్రస్తుతం సాయి సంపాదించిన సొమ్ముతో దాదాపు రూ.3.70 లక్షల అప్పు తీర్చాడని తండ్రి సంతోషపడుతున్నాడు. మిగిన సొమ్మును కుమారుడి చదువుకే కేటాయించామని చెబుతున్నారు.

బగ్ అంటే?

వెబ్‌సైట్లో ఉండే సెక్యూరిటీ ప్రాబ్లమ్‌ను బగ్ అంటారు. దాన్ని సం బంధిత సంస్థే గుర్తిస్తే డిలేట్ చేస్తారు. లేదా సాయిలా బయట నుంచి బగ్స్ గుర్తించిన వాళ్లు రిపోర్టును అందజేస్తే పరిష్కారం దొరుకుతుంది. అలా పరిష్కార మార్గం చూపిన వారికి రివార్డు కింద ఆ సంస్థలు కొంత మొత్తాన్ని అందిస్తుంటాయి. ఒక దానికి 13 వేల 337 డాలర్లను సంస్థ నిర్వాహకులు పంపారు. ఒక బగ్‌కు చెందిన కంపెనీని గూగుల్ విలీనం చేసుకుని ఆరు నెలల్లోపే అయిందని, ఆరు నెలలు దాటితేనే ఇవ్వగల మని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఆ బగ్‌కు సొమ్ముకు బదులు గూగుల్లో 104 పేజీలకు ఉన్న హాల్ ఆఫ్ ఫేమ్ కింద సాయికుమార్ రెడ్డి ఫొటోను 15వ పేజీలో ఉంచారు.



సాయి తల్లిదండ్రులు శ్రీనివాస్‌రెడ్డి, సుధారాణి

బగ్స్ గుర్తింపు ఇలా!

గూగుల్‌కు చెందిన యూ ట్యూబ్ వెబ్‌సైట్‌లో సిస్కో రూటర్‌ను ఆడి యో, వీడియో సిగ్నల్స్ డీ కోడ్ ఇన్‌కోడింగ్ అవ్వడం కోసం వాడతారు. బగ్స్ వెతకడంలో ఆసక్తితో సెర్చింగ్‌లో ఉన్న సమయంలో సర్వర్ నుంచి వచ్చే, వెళ్లే రిక్వెస్ట్‌ను చెక్ చేశాను. అదే సమయంలో దానికి సంబంధిం చిన ఐపీ కోడ్‌ను గుర్తించి, ఆ ఐపీ అడ్రస్ మొత్తం నెట్‌వర్క్‌ను స్కాన్ చేశాను. అందులో కొన్ని నంబర్లు ప్రత్యేకంగా కనిపించాయి. దీంతో ఆ ఐపీ అడ్రస్‌ను బ్రౌజ్ చేసి చెక్ చేస్తే.. యూజర్ నేమ్ లాగిన్ ప్యానెల్ ఓపెన్ అయింది. సిస్కో రూటర్స్ (శాటిలైట్ రిసీవర్) అని ఉన్నాయి. అవి ఆడియో, వీడియో సిగ్నల్స్‌ను ఎన్‌కోడ్ చేసుకుంటుందని తెలిసింది. నాకు దొరికిన డిఫాల్ట్ యూజర్ పాస్‌వర్డ్ గూగుల్‌లో చెక్ చేశాను. కనిపించిన ప్రతీ పాస్‌వర్డ్‌ను నోట్ చేసుకుని, ఒకదాని తరువాత ఒకటి లింకప్ చేసుకుంటూ వెళితే లోకల్ అడ్మిన్, లోకల్ పాస్‌వర్డ్ లభించింది. వాటిని ఉపయోగించి గూగుల్లో లాగిన్‌కు ప్రయత్నిస్తే ఓపెన్ అయిపోయింది. దాన్ని వెంటనే స్క్రీన్ రికార్డు(స్క్రీన్ షాట్) చేసి వెంటనే గూగుల్‌కి మెయిల్ పంపించాను. నెల తరువాత నాకు గూగుల్ నుంచి మెయిల్ వచ్చింది. అనంతరం రూ.8.70 లక్షలు బ్యాంకు అకౌంట్‌కు వచ్చి చేరింది. బగ్‌ను కనిపెట్టినందుకు ఆ మొత్తాన్ని అందుకున్నాను.

\- సాయికుమార్ రెడ్డి

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. డిసెంబర్ 26 నుంచి జనవరి 1 వరకు, జనవరి 24వ తేదీలో దర్శనం టికెట్లు జారీ చేయబడవు.


కాటేజీలు : ఫిబ్రవరి 15, 27, 28 తేదీలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆర్జితం: మార్చి 5వ తేదీకి గురువారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకు వెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

జన్మభూమిని అడ్డుకుంటే కఠిన చర్యలు

ఆర్డీవో, డీఎస్పీ హెచ్చరిక

నూజివీడు, జనవరి 3: నూజివీడు జన్మభూమి కార్యక్రమాలను అడ్డుకుంటే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని, నూజివీడు ఆర్డీవో సి.హెచ్. రంగయ్య, డీఎస్పీ వి. శ్రీనివాసరావులు హెచ్చరించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారవేదిక జన్మభూమి కార్యక్రమం అని అయితే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురానివ్వకుండా ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే వారిపై కేసులు నమోదుచేస్తా మన్నారు. నిరసనలు తెలియచేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే కార్యక్రమాన్ని అడ్డుకునేలా ఆ నిరసనలు ఉండకూడదన్నారు.

గత రెండు రోజులుగా నూజివీడు పట్టణంలో జన్మభూమి కార్యక్రమాలను అడ్డుకోవడం వల్ల అనేకమంది తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. నోడల్ అధికారిగా తనకు రేషన్‌కార్డులు మంజూరు చేసే అధికారంవున్నా తన దృష్టికి ఒక్క సమస్య తీసుకురాలేని పరిస్థితి ఈ రెండురోజులుగా నెలకొందన్నారు.

విభిన్నంగా జన్మభూమి అమలు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు

నూజివీడు, జనవరి 3: గత జన్మభూములకు భిన్నంగా ప్రస్తుత జన్మభూమిని రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోందని, జిల్లా టీడీపీ అధ్యక్షుడు, నూజివీడు జన్మభూమి ప్రొటోకాల్ సభ్యుడు బచ్చుల అర్జునుడు తెలిపారు. బుధవారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో రోజుకో అంశంపై ప్రజలతో చర్చించి, ఆ గ్రామాల్లో ఆ అంశాలపైవున్న సమస్యల గురించి వాటి పరిష్కారాల గురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటిని అధికారికంగా నమోదు చేయించి, సీఎం డ్యాష్‌బోర్డుకు వెళ్ళేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్థిక వనరులతో పనిలేని సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని, ఆర్థిక వనరులతో కూడిన సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరించటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలపారు. రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌గవర్నెన్స్ ద్వారా సమస్యలను ఆయాశాఖల కమిషనర్ల ద్వారా ఎంత సమయం పడుతుందో చర్చించి, ఆ మేరకు ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తోందన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో 2వేల వృద్ధాప్య పింఛన్లు అందించనున్నామని తెలిపారు. అలాగే 21వేల రేషన్‌కార్డులు ఇవ్వడమేకాక, మరో 2,400 కార్డుల కుటుంబాల విభజనచేసి వారికి కొత్తకార్డులు మంజూరు చేస్తామన్నారు. రాబోయే తెలుగుసంవత్సరాది అయిన ఉగాదినుండి గ్రామంలో అర్హులైన వృద్ధదంపతులిద్దరికి (ఇప్పటిదాకా ఒక్కరికే ఇస్తున్నారు) వృద్ధాప్య పింఛన్లు ఇవ్వనున్నట్లు బచ్చుల తెలిపారు.

గృహనిర్మాణ పాపం కాంగ్రెస్‌దే

గతంలో కాంగ్రెస్‌హయాంలో 4,600కోట్ల గృహనిర్మాణ శాఖ నిధులను కాంగ్రెస్ నాయకులు దిగమింగడంతో ఈ పథకం కింద గృహనిర్మాణాల మంజూరులో కొంత జాప్యం జరిగిందన్నారు. అయినా ఈ ప్రభుత్వం ఈ సంక్రాంతికి లక్షన్నర గృహాలను గృహప్రవేశానికి సిద్ధం చేసిందన్నారు. నిధుల కొరతవున్నా పేదప్రజల గూడుకోసం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోపు మరో రెండున్నర లక్షల గృహాలను ప్రజలకు అందించనున్నామన్నారు.

ఏమాత్రం అవగాహన లేని ఎమ్మెల్యే

ప్రజా సమస్యలపై నూజివీడు శాసనసభ్యుడు మేకావెంకట ప్రతాప్ అప్పారావుకు ఏ మాత్రం అవగాహన లేదని బచ్చుల అర్జునుడు విమర్శించారు. జన్మభూమి సభలకు ఆయన వచ్చినప్పుడు తాను సాదరంగా రాజకీయాలకు అతీతంగా ప్రజాసమస్యల గురించి చర్చించి పరిష్కరిద్దాం అని ఆహ్వానించగా మూర్ఖంగా వితండవాదం చేస్తున్నారే తప్ప, ఆయనకు దేనిగురించి సరైన అవగాహన లేదని విమర్శించారు. ఈ సమావేశంలో నూజివీడు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



ఐఏఎస్ అధికారి శారదాదేవికి పూర్ణకుంభ స్వాగతం

కోదండరామస్వామిని దర్శించుకున్న ఐఏఎస్ అధికారి

చాట్రాయి, జనవరి 3: అపరభద్రాద్రి చనుబండ కోదండరామస్వామిని బుధవారం భూపరిపాలనశాఖ కార్యదర్శి, ఐఏఎస్ అధికారి శారదాదేవి దర్శించుకున్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో శారదాదేవికి ఆలయఅర్చకులు, సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామికి శారదాదేవి ప్రత్యేకపూజలు జరపగా అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను దర్మకర్త చెన్నకేశవరెడ్డి, ఐఏఎస్ అధికారి శారదాదేవికి వివరించారు. స్వాగతం పలికిన వారిలో తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, ఆలయ సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రతాప్ బైఠాయింపు



- సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఆందోళన
- అధికారులు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితని ఆగ్రహం

నూజివీడు టౌన్, జనవరి 3: 'ప్రజా సమస్యల పరిష్కారంలో తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. జన్మభూమి సభలో అధికారులు సైతం సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొంది.' అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకటప్రతాప్‌అప్పారావు జన్మభూమి సభాస్థలివద్ద రహదారిపై బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. బుధవారం నూజివీడు మూడు, నాలుగు వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు టీడీపీ కల్యాణమండపం వద్ద మూడోవార్డు జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ఆయన రేషన్‌కార్డులు, నివేశనాస్థలాల సమస్య తదితరాలపై అధికారులపై ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. గత నాలుగు విడతల జన్మభూమిలో నివేశనాస్థలాలు, రేషన్‌కార్డులు, పింఛన్లకు దరఖాస్తు చేసుకోవడమే కాని మంజూరైన దాఖలా కనిపించటం లేదని గత జన్మభూమిలో లబ్ధిదారులనే ఇప్పుడు లబ్ధిదారులుగా పేర్కొంటున్నారని ఈ జన్మభూమి ప్రసంగాలకు మాత్రమే పరిమితమైందే కాని ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు సుదూరంగా ఉందంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన టీటీడీ కల్యాణమండపం వద్దగల జన్మభూమి వేదిక పక్కనే రహదారిపై బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ శ్రేణులు నినాదాలు ఇచ్చారు. నూజివీడు సీఐ రామ్‌కుమార్, ఎస్సై సి.హెచ్ రంజిత్‌కుమార్‌లు రహదారిపై బైటాయించిన ఎమ్మెల్యే ప్రతాప్, ఇతర కౌన్సిలర్లకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా వారు ససేమిరా అనడంతో అధికారులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. చివరికి ముఖ్యమంత్రి ప్రసంగానికి మాత్రమే 3వవార్డు జన్మభూమి పరిమితమైంది. నాలుగవ వార్డులో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైంద ంటూ నూజివీడు పట్టణ వై.సి.పి కన్వీనర్ పగడాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు బహిష్కరించారు. అంతకు ముందు నూజివీడు ఆర్డీవో సి.హెచ్ రంగయ్య జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించగా ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ బసవారేవతి, కౌన్సిలర్లు కాలి సురేష్, శీలం రాము, వైసీపీ నాయకులు రామిశెట్టి మురళీ, మానూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ లేకుండా ఒంటరిగా తిరిగే సత్తా ఉంది



ట్రిపుల్‌ఐటీ విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి కామినేని

మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్

కైకలూరు, జనవరి 3: నియోజకవర్గంలో ఏ గ్రామానికైనా ఎలాంటి రక్షణ లేకుండానే ఒంటరిగా తిరగగలిగే సత్తా తనకు ఉందని వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం కైకలూరు మండలం చటాకాయ, వదర్లపాడు, గోనెపాడు గ్రామాల్లో అధికారులు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. చటాకాయ గ్రామంలో పాల్గొన్న మంత్రి కామినేని ప్రభుత్వ పథకాలను, కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. జన్మభూమి కార్యక్రమాల్లో పోలీసులను రక్షణ పెట్టుకుని పాల్గొనవలసిన అవసరం లేదని, ఏ గ్రామంలోనైనా పాల్గొనే సత్తా తనకు ఉందని అన్నారు. కొల్లేరు అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని, త్వరలోనే జిరాయితీ, సొసైటీ భూములు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. చటాకాయ గ్రామ ప్రధాన రహదారి నిర్మాణానికి రూ. 1.92 కోట్లు కేటాయించినట్లు, నత్తగుళ్ళపాడు గ్రామ రహదారికి నాబార్డు నుంచి రూ. 92 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో కాలనీని మెరక చేయడం, అంగన్‌వాడీ భవన నిర్మాణం, నూతన పైప్‌లైన్ నిర్మాణం, ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని ట్రిపుల్‌ఐటీ సీట్లు సాధించిన ఇరువురి విద్యార్థులను మంత్రి కామినేని ఘనంగా సత్కరించారు. డీఆర్‌డీఏ ద్వారా గ్రామంలోని 50 డ్వాక్రా గ్రూపుల నుంచి 558 మంది మహిళలకు పసుపు, కుంకుమ పథకం కింద రూ. 6 వేల చొప్పున రూ. 35 లక్షల నిధులను అందచేశారు. వదర్లపాడు గ్రామంలో గ్రామ ప్రధాన రహదారి ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని, నిధులను కేటాయించినప్పటికీ పనులు చేపట్టడం లేదని గ్రామస్తులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గోనెపాడు గ్రామంలో అంతర్గత రహదారి నిర్మాణానికి మరిన్ని నిధులను మంజూరు చేయాలని, పాఠశాల భవనాల మరామ్మత్తుల కోసం నిధులను కేటాయించాలని గ్రామ సర్పంచ్ మేకా నరసింహమూర్తి కోరారు. ఈ గ్రామసభల్లో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఎంపీపీ బండి సత్యవతి, ఏఎంసీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ, చేపల రైతుల సంఘ అధ్యక్షుడు ముదునూరి సీతారామరాజు, టీడీపీ నాయకుడు సయ్యపురాజు గుర్రాజు, పెన్మెత్స త్రినాధ్‌రాజు, బంకపల్లి సీతమ్మ, బీజేపీ మండల అధ్యక్షుడు అడవి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

అవనిగడ్డ నియోజకవర్గం

అవనిగడ్డ, చల్లపల్లి, కోడూరు, మోపిదేవి, నాగాయలంక, ఘంటసాల

సినిమాలు

చల్లపల్లి: కోమల: ఒక్క క్షణం, **కమల్:** ఎంసీఏ, **శ్రీలక్ష్మి:** గృహం, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** హలో, **రామకృష్ణ:** ఎంసీఏ

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: జనవరి 6లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: జనవరి 4లోపు

(జనవరి 3వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

సంక్షిప్త వార్తలు



చెరకు వంగడాలను పరిశీలిస్తున్న కేసీపీ డీజీఎం రామ్మోహనరావు

అధిక దిగుబడులే లక్ష్యం

మోపిదేవి, జనవరి 3: నూతన వంగడాలతో అత్యుత్తమమైన దిగుబడులు సాధించటమే లక్ష్యంగా కేసీపీ సంస్థ కృషి చేస్తున్నట్లు కేసీపీ డీజీఎం ఎం.రామ్మోహనరావు చెప్పారు. బుధవారం స్థానిక కేసీపీ వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ 2016-17లో లక్ష్మీపురం కేసీపీలో లక్షా 41వేల టన్నుల చెరకు గానుగ ఆడగా, 8.12 శాతం రికవరీ సాధించినట్లు చెప్పారు. 2017-18లో లక్షా 75 వేల టన్నులు క్రషింగ్ చేస్తున్నామని, 9 శాతం రికవరీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో ఎకరాకు 50 టన్నులకుపైగా దిగుబడులు సాధించే దిశగా రైతులకు పలు సూచనలు చేస్తున్నట్లు చెప్పారు. పదిశాతం చెరకు రికవరీ సాధించేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. దుక్కిలో ట్రైకోడెర్మా విరిడి వంటి ఎరువులు వేయటంతోపాటు కలుపు నివారణపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వీఎంఆర్-8, ఐఆర్ఎం-3, కేసీపీ-9, 2009వి 127, 2009వి 257 వంటి నూతన వంగడాలను రైతులకు రావి శాంతిస్వరూప్, నరసింహారావు పాల్గొన్నారు.



బతుకుతెరువు కోసం..

అవనిగడ్డ రూరల్ జనవరి 3: గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో వరికోతలు పూర్తికావడంతో పెట్టాబేడా సర్దుకుని కొన్ని కుటుంబాల వారు దక్షిణ చిరువోలు లంకకు చేరుకున్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాల కోసం బతుకు తెరువును వెతుక్కుంటూ వలస వస్తున్నారు. ఈ గ్రామంలో కోతలు పూర్తికాకపోవటం, ఇటుక బట్టీలు ఉండటంతో జీవనోపాధి పొందుదామనుకున్న కూలీలు ట్రాక్టర్‌పై సామాగ్రిని సర్దుకుని గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ, తమ జిల్లాల్లో వరికోతలు ముగియటంతో పనుల కోసం వచ్చామన్నారు.

ఆదర్శగ్రామాలుగా తీర్చిదిద్దుతా: మండలి

- వాడవాడలా జన్మభూమి గ్రామసభలు
- అధికారుల దృష్టికి పలు సమస్యలు



కోడూరు గ్రామసభలో మాట్లాడుతున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్

జయపురం (కోడూరు), జనవరి 3: గ్రామాలను ఆదర్శగ్రామాలుగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తానని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జయపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఐదో విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల వద్దకే పాలన పేరుతో గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించటానికి కృషి చేస్తున్నారన్నారు. కులం, మతం వర్గవిభేదాలు లేకుండా అర్హులైన వారందరికీ పక్కా గృహాలు, పెన్షన్లు, చంద్రన్న బీమా, సీఎం సహాయనిధి అందించటం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో జయపురం, హంసలదీవి పంచాయతీలకు ఎల్ఈడీ వీధిదీపాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించారు.

కోడూరు, మందపాకల పీహెచ్‌సీలో ఏదో ఒకటి 24 గంటలు వైద్యసేవలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మాచర్ల భీమయ్య కోరారు. డీఎల్‌పీవో, మండల ప్రత్యేకాధికారి జె.సత్యనారాయణ, ఎండీవో బి.వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంఈవో టి.వి.ఎం.రామదాసు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, ఎంపీపీ మాచర్ల భీమయ్య, జయపురం ఉపసర్పంచ్ జానకి రామయ్య, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గోగినేని సోమశేఖరరావు, ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పట్టిసీమతోనే డెల్టా రైతులకు మేలు

నడకుదురు(చల్లపల్లి), జనవరి 3: దార్శనికుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపుతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించటం ద్వారానే డెల్టా రైతులకు మేలు జరిగిందని బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. జన్మభూమి-మా ఊరు గ్రామసభ నడకుదురులో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది కృష్ణానది నుంచి చుక్కనీరు రాకున్నా వ్యవసాయం ఆశాజనకంగా సాగిందంటే అందుకు పట్టిసీమే కారణమన్నారు. పక్కా ఇల్లు కట్టుకునేవారికి గృహ నిర్మాణ పథకం మంజూరు చేస్తామని స్పష్టంచేశారు.

చల్లపల్లి-నడకుదరు రహదారి అధ్వానంగా మారటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు చెప్పగా, రహదారి నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపామనీ, నిధులు మంజూరవుతాయని తెలిపారు. ప్రత్యేకాధికారి పి.సురేష్, ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్ పుట్టి వీరాస్వామి, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖరరావు, ఎండీవో పి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ బి.భిక్షారావు, వీఆర్వో కొండాయిగుంట వెంకటేశ్వరరావు, కార్యదర్శి తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు. గర్భిణీలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో సీమంతాలు నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే..



మాట్లాడుతున్న ఎంపీపీ కనకదుర్గ

దక్షిణచిరువోలులంక (అవనిగడ్డ రూరల్), జనవరి 3: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ బి.కనకదుర్గ అన్నారు. దక్షిణచిరువోలులంక పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం సర్పంచ్ సనకా రాంబాబు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ, పేదవర్గాల ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నప్పటికీ చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు, విశ్వనాథపల్లి పాప, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఆసియా, ఎండీవో సునీతాశర్మ, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు అందజేశారు. యాసం చిట్టిబాబు, మాచవరపు ఆదినారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యం..ఆనందంపై సమీక్ష

చల్లపల్లి, జనవరి 3 : జన్మభూమి..మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో రోజువారీ సమీక్షల్లో బుధవారం ఆరోగ్యం..అనందం అనే అంశంపై సర్పంచ్ కట్టా పద్మావతి, కార్యదర్శి బొల్లినేని ప్రసాద్‌లు సమీక్ష నిర్వహించారు. వైద్యఆరోగ్యశాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, గర్భిణీ.. బాలింతల వివరాలు, పథకాల అమలుపై సమీక్షించారు. పండుగలా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించాలనే ముఖ్యమంత్రి, కలెక్టర్‌ల సూచన మేరకు పంచాయతీ ఆవరణను సుందరంగా ముస్తాబు చేసి నిత్యం రంగవల్లులు తీర్చిదిద్దుతున్నారు. తొలుత విద్యార్థుల చేత సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. ఐకేపీ సీసీ భూషణం, హెచ్ఎం గణేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, సంధ్య, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ పద్మావతి, తదితరులు

స్వచ్ఛ కృష్ణా 21రోజుల ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా బుధవారం ఉదయం గ్రామంలో పశువుల వ్యర్థాలను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించారు.

అందరికీ నష్టపరిహారం ఇవ్వండి

- ప్రత్యేకాధికారికి రైతుల వినతి

గుల్లలమోద (నాగాయలంక), జనవరి 3: గుల్లలమోదలో డీఆర్‌డీవో నిర్మించే క్షిపణి ప్రయోగకేంద్రం భూమిలో మిగిలిన సాగుదారుల పేర్లను చేర్చి అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని పలువురు రైతులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. బుధవారం గుల్లలమోదలో జన్మభూమి గ్రామసభ జరిగింది. నష్టపరిహారం జాబితాలో మరో 33 మంది రైతులు ఉన్నారని, సాగులో ఉన్న వారందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి జి.ఉమామహేశ్వరరావుకు రైతులు వినతి చేశారు. స్పందించిన ఆయన వివరణ ఇవ్వాల్సిందిగా తహసీల్దార్ ఎస్.నరసింహారావును ఆదేశించగా, ప్రాజెక్టు నిర్మాణానికి 321 ఎకరాలు తీసుకోగా, అందులో 112 మంది రైతులే ఉన్నారన్నారు. ఎకరాకు ప్రభుత్వం రూ.1.80లక్షలు చెల్లించేందుకు సిద్ధంగా ఉందన్నారు. మిగిలిన సాగుదారులను గుర్తించి నష్టపరిహారం ఇవ్వాలనిజిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపామని చెప్పారు.



ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరరావుకు విజ్ఞప్తి చేస్తున్న రైతులు

మండల ప్రత్యేకాధికారి ఆర్.విజయకుమార్, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు నాగరాజు, ఎండీవో ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్, సర్పంచ్ దానేశ్వరమ్మ ప్రసంగించారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖల పనితీరును వివరించారు.

అనంతరం పెదకమ్మవారిపాలెం, ఏటిమొగ గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. సర్పంచ్ సైకం అర్జునరావు, ఎంపీటీసీలు మోకా బుచ్చిబాబు, సబ్బినేని రాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉమామహేశ్వరరావు, నరసింహారావులు ఏటిమొగలో పంటును ఎక్కి దీవుల గ్రామాలను సందర్శించారు.

కాగా, గుల్లలమోదలో ఐదుగురు గర్భిణీలకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఎదురుమొండి పీహెచ్‌సీ వైద్యాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సలీమున్నీసా, పి.నాగలక్ష్మి, పి.లక్ష్మీగౌరమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమి కమిటీని కొనసాగించండి

- పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం
- అధికారులకు వినతి

చల్లపల్లి, జనవరి 3 : పురిటిగడ్డ గ్రామ జన్మభూమి కమిటీని కొనసాగించాలని కోరుతూ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. జన్మభూమి కమిటీల మార్పుల నేపథ్యంలో సర్పంచ్ పరుచూరి సురేష్ అధ్యక్షతన బుధవారం పంచాయతీ సమావేశం నిర్వహించారు. జన్మభూమి కమిటీలో ఏవిధమైన వివాదాలు లేనందున గత కమిటీనే యథాతథంగా కొనసాగించాలని కోరుతూ తీర్మానించారు. అనంతరం తీర్మానం నకళ్లను, వినతిపత్రాన్ని మండల ప్రత్యేకాధికారి పి.సురేష్, ఎండీవో పి.వెంకటేశ్వరరావులకు అందజేశారు. పలువురు వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 5
కృష్ణా • గురువారం
4 జనవరి 2018
www.andhrajyothy.com



రంగవల్లుల పోటీలు

నాగాయలంక, జనవరి 3: మర్రిపాలెం, భావదేవరపల్లి గ్రామాల్లో 16వ రోజైన బుధవారం ఆత్మగౌరవ దీక్షలు కొనసాగాయి. మర్రిపాలెంలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సర్పంచ్ చంద్రశేఖర్, బోసు, గ్రామస్మార్ట్ అధికారి విజయలక్ష్మి, వి.మహేష్, హెచ్ఎం ఎల్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. భావదేవరపల్లిలో ప్రజా ప్రతినిధులు, కార్యదర్శి కె.స్వామి ముగ్గుల పోటీలను నిర్వహించారు.

నిద్రపోతున్నారా.. సస్పెండ్ చేయిస్తా..


మహిళలకు చెక్కులు అందజేస్తున్న బుద్ధప్రసాద్


అర్జీలు ఇచ్చేందుకు పడిగాపుల కాస్తున్న వృద్ధులు

- నిధులు మంజూరు చేయిస్తే పనులు ప్రారంభించరా
- డ్రెయినేజీ అధికారులపై బుద్ధప్రసాద్ ఆగ్రహం

పెదకళ్లేపల్లి (మోపిదేవి), జనవరి 3: ఎంతో కష్టపడి నిధులు మంజూరు చేయిస్తే పనులు ప్రారంభించకుండా నిద్రపోతున్నారా.. సస్పెండ్ చేయిస్తా అంటూ డ్రెయినేజీ శాఖ పనితీరుపై ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పెదకళ్లేపల్లిలో జన్మభూమి-మా ఊరు గ్రామసభ సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా బుద్ధప్రసాద్ విచ్చేశారు. మండల ప్రత్యేకాధికారి ఎస్.సలీమ్ ఆయా శాఖలవారీ ప్రగతిని వివరించారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు.. మంగళవానిశింకు డ్రెయిన్‌పై వంతెన విరిగి సంవత్సరాలు గడుస్తుందని, తాము నానా అవస్థలు పడుతుండగా, వంతెన నిర్మాణంలో ఏ ఒక్కరూ పట్టించుకోరా అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. స్పందించిన బుద్ధప్రసాద్ వంతెన నిర్మాణానికి సంబంధించి ఆర్థికలోటు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ ముఖ్యకార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించినట్టు చెప్పారు. నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకుండా నిద్రపోతున్నారా..! అంటూ డ్రెయినేజీ అధికారులపై మండిపడ్డారు. ఈఈ స్థాయి అధికారి నుంచి కిందిస్థాయి వరకు సస్పెండ్ చేయిస్తానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చేసిన తప్పిదాలకు రైతుల నుంచి ఆరోపణలు ఎదుర్కోవలసి వస్తుందంటూ అసహనం వ్యక్తం చేశారు.

దేవస్థానం చెరువు గట్టుపై నివశిస్తున్న తమకు నివేశనాస్థలాలు ఇప్పించాలంటూ కాలనీవాసులు బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. అర్హులను గుర్తించి నివేదిక తయారు చేయించాల్సిందిగా తహసీల్దార్ జె.విమలకుమారికి సూచించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ లేఅవుట్‌ను పరిశీలించి గృహనిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులను రద్దు చేసి, అర్హులైన కొత్తవారికి స్థలాలు మంజూరు చేయాల్సిందిగా సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు లింకేజీ రుణాలుగా రూ.13.50 లక్షలను రెండు సంఘాలకు చెక్కులు అందజేశారు. వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన యంత్రాల ప్రదర్శనను తిలకించి మంజూరైన ట్రాక్టర్‌ను రైతుకు అందజేశారు.

అర్జీదారులు పడిగాపులు

నివేశనాస్థలాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులు మూడు గంటలకుపైగా పడిగాపులు పడాల్సి వచ్చింది. ఉదయం 10 గంటలకు గ్రామసభ ప్రారంభం కాగా, అధికారులు అర్జీలు తీసుకోవటంలో ఆలస్యం కావటంతో వృద్ధులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. మండల ప్రత్యేకాధికారి ఎస్.సలీమ్, వైస్ ఎంపీపీ అరజా సుబ్రహ్మణ్యప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, నడకుదుటి జనార్ధనరావు, రావి నాగేశ్వరరావు, కోనేరు వెంకట బసవసుబ్బారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు అరజా నరసింహారావు, తహసీల్దార్ జె.విమలకుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీకి అధికారులే జవాబుదారీ కావాలి

కొడాలి(ఘంటసాల), జనవరి 3: జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో వచ్చిన ప్రతి అర్జీకి అధికారులే జవాబుదారులు కావాలని బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. కొడాలి పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జన్మభూమి గ్రామసభ జరుగుతుండగా, ఉద్యోగులు ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకునే విధానంపై మండలి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన దరఖాస్తుకు రశీదు ఇస్తున్నారా? అని ఉద్యోగులను ప్రశ్నించారు. అన్నీ కలిపి చెత్తబుట్టలో పారేసేందుకేనా ఇలా దరఖాస్తులు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఇచ్చిన అర్జీకి తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. సమస్యను పరిష్కరించకపోతే ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో ప్రజలకు వివరించాలని ఆయన అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. చిన్నారులకు అన్నం ముట్టించారు. రంగవల్లులను బుద్ధప్రసాద్ ఆసక్తిగా తిలకించారు. సర్పంచ్ గుమ్మడి విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణయ్య, రాంబాబు, ఇన్‌చార్జ్ ఎండీవో వి.టి.రామ్ కుమార్, ప్రత్యేకాధికారి నారాయణ, హౌసింగ్ డీఈ భానూజీ రావు, కార్యదర్శి ఎల్.రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. చిట్టూర్పు గ్రామసభలో ప్రత్యేకాధికారి నారాయణ ప్రభుత్వ పథకాలను వివరించి లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్ లను పంపిణీ చేశారు. సర్పంచ్ చాట్రగడ్డ నాగలక్ష్మి, కార్యదర్శి కృష్ణవేణి, గుత్తికొండ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వేములపల్లి, కొత్తపల్లి గ్రామసభల్లో తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్న 25 రకాల ఆరోగ్య సేవలను వివరించారు. అనంతరం రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. సర్పంచ్ లీలావతి, మూల్పూరి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు గోగినేని కృష్ణయ్య, ఆత్కూరి సీతారామరాజు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్

గిరిజనుల అభివృద్ధే ధ్యేయం

• క్యాలెండర్ ఆవిష్కరణ

అవనిగడ్డ: గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో గిరిజన హక్కుల సంక్షేమ సమితి -2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మండలి మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగపర్చుకోవాలన్నారు. గిరిజనులకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గిరిజన హక్కుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కందుల పవన్, కార్యదర్శి కుంబా లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు దేవరకొండ వసంత్, మండవ బాలవర్ధిరావు, చల్లపల్లి సర్పంచ్ కట్టా పద్మావతి, కందుల రాధాకృష్ణ, ఆదిశేషు, వర్మ తదితరులు పాల్గొన్నారు.


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న స్వర్ణభారతి

పశువైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

పెదకళ్లేపల్లి (మోపిదేవి): పశువైద్యశిబిరాలను ప్రతి రైతు సద్వినియోగపర్చుకోవాలని వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యప్రసాద్ చెప్పారు. బుధవారం పెదకళ్లేపల్లిలో ఏర్పాటు చేసిన పశువైద్యశిబిరాన్ని ఎండీవో స్వర్ణభారతి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్ ఎంపీపీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఎక్కువగా పశుపోషణపై ఆధారపడి జీవిస్తారని తెలిపారు. 265 జీవాలకు పశువైద్యాధికారి కోసూరు రవీంద్రరావు, డా.అల్తాఫ్ హుస్సేన్ వైద్యపరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


సీతారామారావును సత్కరిస్తున్న దాలిపర్రు గ్రామస్థులు

దాసి సీతారామారావుకు పౌరసన్మానం

దాలిపర్రు (ఘంటసాల), జనవరి 3: దాలిపర్రు పంచాయతీ కార్యదర్శి, ఘంటసాల మండల ఈవోపీఆర్‌డీగా పనిచేసి పదవీ విరమణ పొందిన దాసి సీతారామారావును బుధవారం గ్రామస్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, కార్యదర్శిగా దాలిపర్రులో రెండు సంవత్సరాల కాలం పనిచేసిన సీతారామారావు గ్రామాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపారన్నారు. ఆయన హయాంలోనే రెండు కోట్లకుపైగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రజలతో మమేకమై అందరిలో ఒకడిగా మెలిగిన సీతారామారావు సేవలు అభినందనీయమన్నారు. సర్పంచ్ గడ్డేటి రేవతి ఆధ్వర్యంలో సీతారామారావును దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ కె.వెంకన్న, జి. శ్రీనివాస్, జి.కిషోర్, బి. వెంకటేశ్వరరావు, భవానిప్రసాద్, శివరామకృష్ణయ్య, పల్లికొండ నాగరాజు, గడ్డేటి శ్రీనివాస్, కార్యదర్శి అర్జునరావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే

• జయంతి సభలో నేతల ఘననివాళి

చల్లపల్లి, జనవరి 3: స్త్రీ విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే అని, 1848లోనే పాఠశాలలు నడిపి చదువు చెప్పిన మొట్టమొదటి ఉపాధ్యాయిని అని చల్లపల్లి జడ్పీటీసీ సభ్యురాలు పి.కృష్ణకుమారి పేర్కొన్నారు. సావిత్రిబాయి 188వ జయంతిని స్థానిక ఎన్టీఆర్ పార్కులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ, స్త్రీ విద్య కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలేతో కలిసి ఆమె విశేష కృషి సల్పారన్నారు. ఎన్నో సామాజిక ఉద్యమాల్లో ప్రధాన పాత్ర పోషించారన్నారు. భర్త ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైన సావిత్రిబాయి స్త్రీలకు విద్య ఎంతో ముఖ్యమని తన 18వ ఏట నుంచి విద్యావ్యాప్తికి కృషిచేశారని కొనియాడారు. దాసి సీతారామరాజు, కైతేపల్లి దాస్, వెంకటేశ్వరరావు, కృష్ణమోహన్, లీలాబ్రహ్మేంద్ర, ప్రసాద్, శరత్‌బాబు పాల్గొన్నారు.


సావిత్రిభాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, అధికారులు


ఉపాధ్యాయినులకు సన్మానం

అశ్వారావుపాలెం (అవనిగడ్డ రూరల్), జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని అశ్వారావుపాలెం యూపీ పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయినులను బుధవారం సన్మానించారు. పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.ఎస్.పెరుమాళ్లు మాట్లాడుతూ, మహిళలు అన్నిరంగాల్లో పురోగమించాలని ఆకాంక్షించారు. బాలాజీసింగ్, ఉమామహేశ్వరరావు, కూనపరెడ్డి జివేంద్రరావు పాల్గొన్నారు.

చీడపీడలను నివారించగలిగారా?

● పరిశోధనలతో రైతులకు ఒరిగిందేమిటి?
● ఆత్మహత్యల నివారణకు ప్రకృతి సేద్యమే శరణ్యం
● శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్


సదస్సులో ప్రసంగిస్తున్న సుభాష్ పాలేకర్


శిక్షణకు హాజరైన అధికారులు, ఉద్యోగులు, రైతులు

గుంటూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): 'జాతీయ స్థాయిలో రూ. వేలకోట్లతో జరుగుతున్న వ్యవసాయ పరిశోధనల వల్ల రైతులకు జరిగిన మేలు ఏమిటి? ఈ ఏడాది పింక్ బోల్‌వామ్‌తో పత్తి రైతులు దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున నష్టపోయారు.. రెండేళ్ల నుంచి పింక్ బోల్‌వామ్ వస్తోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, శాస్త్రవేత్తలు, కార్పొరేట్ సంస్థలు దీనిని ఎందుకు నివారించలేకపోయాయి' అని పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్ ప్రశ్నించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బైబిల్ మిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ప్రకృతి సేద్యం శిక్షణ తరగతులు నాలుగోరోజు బుధవారం కొనసాగాయి. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ అధ్యక్షత వహించారు. సుభాష్ పాలేకర్ మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యల ఘటనలను అరికట్టాలంటే ప్రకృతి సేద్యమే శరణ్యమన్నారు. దేశవ్యాప్తంగా పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులు ఎక్కడా ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు లేవని పేర్కొన్నారు.

వ్యర్థాలు దగ్ధం చేయడం తగదు

భూమిపై ఉండే వివిధ రకాల వ్యర్థాలను దగ్ధం చేయడం మయసభలో ద్రౌపది వస్త్రాపహరణంతో సుభాష్ పాలేకర్ పోల్చారు. వస్త్రాపహరణం చేసే దుశ్శాసనులుగా ప్రభుత్వాలను పరిగణించారు. ఈ జాబితా నుంచి సీఎం చంద్రబాబును మినహాయిస్తున్నట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వం ముందుగానే మేల్కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వమే ఈ విధానాన్ని ప్రోత్సహించడం వలన 4-5 ఏళ్లలోనే ప్రపంచమంతా ఏపీ వైపు చూసే దశ వస్తుందన్నారు. భూమిపై ఉండే వ్యర్థాలను దగ్ధం చేయకుండా, అక్కడే కలిసే విధంగా ఏర్పాట్లు చేయాలి. దీని వల్ల భూమిలో పోషక పదార్థాలు పెరిగి మొక్కలకు మేలు జరుగుతాయని పాలేకర్ వివరించారు.

పర్యావరణానికి మేలు

ప్రకృతి సేద్యం పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడం వల్ల ఆర్థికంగా నష్టపోవడమేకాకుండా వ్యవసాయ ఉత్పత్తుల్లో నాణ్యత తగ్గుతున్నట్లు చెప్పారు. పెట్టుబడి లేని సేద్యం వల్ల రైతులు ఆర్థికంగా ఎదుగుతారని రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు సూచించారు. ప్రధానంగా ఆవుల వలనే ఇది సాధ్యమన్నారు. జాయింట్ కలెక్టర్-2 ముంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో పెట్టుబడి లేని సేద్యంపై దృష్టి పెట్టామన్నారు. మారిషస్ హైకమిషనర్ జగదీష్ ప్రకాశ్ మాట్లాడుతూ సుభాష్ పాలేకర్ విధానాల వల్ల తమ దేశం ఎంతో అభివృద్ధి చెందినట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్, గుంటూరు డీఎల్‌పీవో సుబ్రమ్మణ్యం పాల్గొన్నారు.


శిక్షణలో పాల్గొన్న ఐటీ ఉద్యోగులు


శిక్షణలో జీరో బడ్జెట్ సిబ్బంది...


భోజన నాణ్యతను పరిశీలిస్తున్న జేసీ-2 ముంగా, వ్యవసాయ అధికారులు

ప్రకృతి సేద్యమే సరైన సమాధానం

● మారిషస్ హై కమిషనర్ జగదీష్ ప్రకాష్



గుంటూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా పొంచి ఉన్న ఆహార కొరత నివారణకు ప్రకృతి సేద్యమే సరైన సమాధానమని మారిషస్ హైకమిషనర్ జగదీష్ ప్రకాష్ పేర్కొన్నారు. ప్రకృతి సేద్యం శిక్షణ తరగతుల్లో పాల్గొంటున్న ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ప్రకృతిసేద్యంతో రైతులకు, వినియోగదారులకు, భూమికి మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి సేద్యాన్ని మారిషస్‌లో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఇటువంటి శిక్షణ తరగతులు నిర్వహించటం హర్షణీయమన్నారు. దేశీయ ఆవుల జాతులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రకృతి సేద్యంలో అంతర పంటల విధానం వల్ల రైతులకు అధిక ప్రయోజనం కలుగుతుందన్నారు. అయితే పండిన పంటను మార్కెటింగ్ చేయటంలో రైతులకు సరైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజుల క్రితం రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రకృతి సేద్యం చేస్తున్న పొలాలను పరిశీలించామని ఆయన తెలిపారు. అక్కడి అరటి చెట్ల మధ్యలో బూడిద గుమ్మడి సాగుచేశారు... అయితే, విరగ పండిన బూడిద గుమ్మడిని మార్కెటింగ్ చేసుకోలేక వృథాగా పారపోస్తుండడాన్ని గమనించామన్నారు.

ఉత్తర భారతదేశంలో బూడిద గుమ్మడితో తయారు చేసే స్వీట్స్‌కు గిరాకీ ఉంది... కానీ రైతులకు మార్కెటింగ్ చేసుకోలేక ఉత్పత్తులను వృథాగా పారపోస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాల్సి ఉందని జగదీష్ ప్రకాష్ అన్నారు.

ఆవులను సబ్సిడీ కింద ఇవ్వాలి

రైతుల ప్రయోజనాల కోసం ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు ఎలాగైతే సబ్సిడీలో అందజేస్తున్నారో అలాగే రైతులకు ఆవులను సబ్సిడి కింద ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రకృతి సేద్యానికి అవసరమైన నాటు విత్తనాల కొరత ఎక్కువగా ఉంది. అందుకే ప్రభుత్వం ముందుగా కొన్ని గ్రామాలను గుర్తించి నాటు విత్తన కర్మాగారాలుగా మారిస్తే ప్రకృతి సేద్యంకు కావల్సిన విత్తన కొరత తీరుతుంది. దీంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి.



- యడ్లపల్లి వెంకటేశ్వరరావు, చైర్మన్, రైతునేస్తం ఫౌండేషన్

వ్యవసాయంలో ఆనందం ఉంది

నేను, నా భర్త ఇద్దరం ఐటీ రంగంలో ఉన్నాం. జీవితం అంతా బాగానే ఉంది. కాని తినే ఆహారంపై అభద్రత. ఈ పరిస్థితుల్లో ఇంటర్నెట్‌లో పాలేకర్ ప్రసంగాలను చూసి స్ఫూర్తి పొందాం. అందుకే ఈ తరగతులకు హాజరయ్యా. మొదట నేను కొంత భూమి తీసుకొని వ్యవసాయం చేస్తా. లాభసాటిగా ఉంటే తర్వాత నా భర్తతో కలిసి పెద్దఎత్తున వ్యవసాయం చేస్తా.



- జ్యోతి, ఐటీ ప్రొఫెషనల్, హైదరాబాద్

భవిష్యత్తులో వ్యవసాయం చేస్తా...

నా మిత్రులు చాలామంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను వదిలేసి భూమి కొనుగోలు చేసి ప్రకృతి సేద్యం చేస్తున్నారు. మూడు నాలుగు సంవత్సరాల్లో వెనక్కి వస్తారనకున్నా కాని వారు చాలా సంతృప్తిగా జీవనం సాగిస్తున్నారు. వారి స్థితిగతులను చాలా దగ్గరగా చూశా. అలాంటి వారి జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయి. నేను నా సాఫ్ట్‌వేర్ కంపెనీని వదిలేసి ప్రకృతి వ్యవసాయం చేద్దామనుకుంటున్నా. పాలేకర్ ప్రకృతి సేద్యం తరగతులకు హాజరై వ్యవసాయ పద్ధతులను నేర్చుకుంటున్నా. భవిష్యత్తులో వ్యవసాయం చేస్తా.



- లికిత్, ఐటీ కంపెనీ యజమాని

ఏఎన్‌యూలో 60 పోస్టులు

- నేడు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి నోటిఫికేషన్
- ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 25 వరకు గడువు
- పూర్తి చేసిన దరఖాస్తులు 30 లోగా అందజేయాలి

ఏఎన్‌యూ, జనవరి 3: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి వర్సిటీ అధికారులు గురువారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను గురువారం నుంచి ఈనెల 25వ తేదీ లోపు పూర్తిచేయాల్సి ఉంటుంది. పూర్తిచేసిన ఆన్‌లైన్ దరఖాస్తులను, అకనాలెడ్జ్‌మెంట్, రిజిస్ట్రేషన్ ఫీజులను డౌన్‌లోడ్ చేసి వర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీ లోగా అందజేయాలి. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ గతేడాది విడుదల చేసిన జీవో 41 ప్రకారం మొత్తం 60 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు రోస్టర్ పాయింట్లను నిర్ణయించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు గతంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈనెల 6 లోగా విశ్వవిద్యాలయాలలో నోటిఫికేషన్ జారీచేయాలనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఏఎన్‌యూ ముందస్తుగా ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ జారీచేస్తున్నారు. ఆర్ట్స్ గ్రూపుల్లో -26, సైన్స్ గ్రూపుల్లో -22, ఇంజనీరింగ్ గ్రూపులో -11, పరిశోధనా కేంద్రాల్లో -1 వంతున పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

ప్రభుత్వం సూచించిన మేరకు స్క్రీనింగ్ టెస్టులో రెండు పేపర్లు, అభ్యర్థులు రాయాల్సి ఉంటుంది. పేపర్-1లో 120 మార్కులు, పేపర్ -2లో 180 మార్కులు ఉంటాయి. అబ్జెక్టివ్ విధానంలో జరిగే పరీక్ష పేపర్-1 రెండు గంటలు, పేపర్- 2 మూడు గంటలు వ్యవధిలో పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షలు ప్రతి తప్పు జవాబుకు 1/3 వంతు నెగిటివ్ మార్కులు ఉంటాయి. ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్టుల్లో అర్హత సాధించిన అభ్యర్థులు ఓరల్ ఇంటర్వ్యూలకు ఓసీ అభ్యర్థులు 40 శాతం, బీసీ అభ్యర్థులు 35శాతం, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు 30 శాతం అర్హత మార్కులను సాధించాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూల నిర్వహణ బాధ్యతను వర్సిటీలే తీసుకోనున్నాయి. స్క్రీనింగ్ టెస్టు బాధ్యతను విశ్వవిద్యాలయం లేదా ఏదైనా ఏజెన్సీకి అప్పగించే అవకాశం ఉంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఖాళీల వివరాలు

ఆర్ట్స్ గ్రూపులో... కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్- 4, ఎకనామిక్స్ -5, ఇంగ్లీష్ -2, లా -3, పొలిటికల్ సైన్స్ - 3, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -4, రూరల్ డెవలప్‌మెంట్ -1, తెలుగు ఓరియంటల్ లాంగ్వేజెస్ -4 వంతున పోస్టులు ఉన్నాయి.

సైన్స్ గ్రూపులో..

బయోటెక్నాలజీ -4, బోటనీ అండ్ మైక్రో బయాలజీ -4, కెమిస్ట్రీ -2, జియాలజీ -2, మ్యాథమెటిక్స్ -3, ఫార్మసీ -2, ఫిజిక్స్ -1, స్టాటిస్టిక్స్ -1, యునిక్ -1, జువాలజీ -2 పోస్టులు

ఇంజనీరింగ్ గ్రూపులో...

ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్‌లో 1, సివిల్ ఇంజనీరింగ్ -2, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ -3, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) -2, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ -1, మెకానికల్ ఇంజనీరింగ్ -2, పరిశోధనా కేంద్రాల గ్రూపులో సెంటర్ ఫర్ సైంటిఫిక్ సోషలిజం -1 వంతున పోస్టులు ఉన్నాయి. ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, ఆన్‌లైన్ దరఖాస్తులు తదితర వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in, http://www.sche.ap.gov.in నుంచి పొందవలసి ఉంది.

రహదార్ల గ్రావెల్ కోసం

సీఆర్‌డీఏ కమిషనర్ పరిశీలన



లేమల్లెలో గ్రావెల్ నిల్వలను తెలుసుకుంటున్న సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్

అమరావతి, జనవరి 3: రాజధాని నిర్మాణంలో రహదారుల ఏర్పాటుకు అవసరమైన గ్రావెల్‌ను సమకూర్చేందుకు సీఆర్‌డీఏ పరిధిలోని కర్లపూడి, లేమల్లె ప్రాంతాల్లోని కొండ దిగువన ఉన్న భూములను బుధవారం సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ స్వయంగా పరిశీలించారు. కర్లపూడి నుంచి చావపాడు వరకు ఉన్న కొండచుట్టూ 750 మీటర్ల పరిధిలో గ్రావెల్ అందుబాటులో ఉన్నట్లు మైనింగ్ అధికారులు గుర్తించడంతో కమిషనర్ శ్రీధర్, సీఆర్‌డీఏ డైరక్టర్ చెన్నకేశవులు, అదనపు కమిషనర్ శ్రీనివాసులు, షణ్ముగన్‌లు గ్రావెల్ నిల్వలు ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. వీరి వెంట అమరావతి తహసీల్దార్ భాస్కరరావు ఉన్నారు.



సీఐ కాశీనాథ్‌కు ఫిర్యాదు చేస్తున్న న్యాయవాదులు తదితరులు

బదరీనాథ్‌బాబు చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

- దుర్గగుడిలో పూజలపై విచారణ జరిపించాలి
- పోలీసులకు తొలి ఫిర్యాదు

విజయవాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడి అంతరాలయంలో గతనెల 26వ తేదీ అర్ధరాత్రి జరిగిన భైరవి పూజ విషయంలో ఆలయ ముఖ్య అర్చకుడు బదరీనాథ్‌బాబు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. దుర్గమ్మను దర్శించుకునేందుకు రాష్ట్రపతి సతీమణి వస్తున్నందున ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేయడం కోసం అర్ధరాత్రి కార్యక్రమాన్ని నిర్వహించామని చెబుతున్నప్పటికీ, వారి ఉద్దేశం వేరుగా ఉందన్నది స్పష్టమవుతోంది. ముఖ్య అర్చకుడు బదరీనాథ్‌బాబుతో పాటు ఆయన వదిన మనవడు సుజన్, పిన్నికొడుకు పార్థసారథి అలియాస్ రాజ, ఆలయ అర్చకుడి బంధువు ప్రణవ్ మొత్తం నలుగురితోపాటు మరో ముగ్గురు సిబ్బంది ఆ రోజున ఆలయంలో తంతును నడిపించినట్టు తెలుస్తోంది. పోలీసులు సుమోటోగా స్వీకరించి చేపట్టిన ప్రాథమిక విచారణలో రాత్రి పూజలు జరిగినట్టు చెప్పారు కానీ, ఏ పూజ అన్నది చెప్పలేకపోతున్నారని తేలింది. అయితే పోలీసు విచారణలో తామంతా బదరీనాథ్ బాబు పిలిస్తే వచ్చామని, ఏదో పూజఉంది రమ్మని పిలిపించారని కూడా స్పష్టంచేశారు. తమకు ఏమీ తెలియదని తొలుత బుకాయించినప్పటికీ చివరికి పూజలు జరిగినట్టు అంగీకరించారు. తాము అలంకారం మాత్రమే చేశామని, పూజలు నిర్వహించిందెవరో తమకు తెలియదని స్పష్టం చేశారు. ఆ రోజు అక్కడ రెగ్యులర్‌గా ఉండే సిబ్బందిని బయటకు పంపించినట్టు కూడా పోలీసుల విచారణలో తేలింది. రెగ్యులర్‌గా ఉండే ఎస్‌పీఎఫ్ పోలీసులు మాత్రమే అక్కడ ఉండడం గమనార్హం!

ప్రత్యేక పూజలపై విచారణ జరిపించాలి

దుర్గగుడిలో అర్ధరాత్రి పూజలపై బుధవారం తొలిసారిగా వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సీఐ దాసరి కాశీనాథ్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. గుడిలో అర్ధరాత్రి పూజ ఆగమానికి విరుద్ధమని, భైరవి పూజలు పరిచయం ఉన్నవారే చేయాల్సి ఉంటుందని, దీనికి భారీ వ్యయయమవుతుంది, దీని వెనుక ఎవరు ఉన్నారో విచారణ చేయించి దర్యాప్తు చేయించాలని ధర్మ ప్రచార సమితి నాయకులు ఏలేశ్వరపు జగన్మోహనరాజు, బ్రాహ్మణ సంఘం నాయకులు కొప్పరపు బలరామ్, న్యాయవాదులు కోటంరాజు వెంకటేష్ శర్మ, అన్నవరపు వెంకటేశ్వరరావు, కొణిజేటి రమేష్, కొనకళ్ళ విద్యాధరరావు తదితరులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

దర్యాప్తు చేస్తాం

డిసెంబరు 26వ తేదీ అర్ధరాత్రి ఘటనపై ఇద్దరు న్యాయవాదులతో పాటు మరికొందరు కలిసి మొదటిసారిగా ఫిర్యాదుచేశారు. ఫిర్యాదు ఆధారంగా విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి వారిచ్చే ఆదేశాల మేరకు దర్యాప్తు చేస్తాం. భక్తుల మనోభావాలకు భంగం వాటిల్లకుండా సున్నితమైన ఈ అంశంపై జాగ్రత్తగా విచారణ చేయాల్సి ఉంది. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా జరిగి ఉంటే చర్యలు తీసుకుంటాం.

- సీఐ కాశీనాథ్

అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞానికి సర్వం సిద్ధం




యజ్ఞశాలలో సిద్ధమైన యజ్ఞ కుండములు



సేదతీరుతున్న దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు



పేర్లు నమోదు చేసుకుంటున్న భక్తులు




ఏర్పాట్ల పర్యవేక్షకులు బ్రిజ్‌మోహన్‌గౌడ్

మంగళగిరి రూరల్, జనవరి 3: మంగళగిరి మండలం చినకాకానిలోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాల ప్రాంగణంలో ఈ నెల 5వ తేదీ నుంచి జరగనున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞానికి సర్వం సిద్ధం చేసినట్లు పర్యవేక్షకులు బ్రిజ్‌మోహన్‌గౌడ్ తెలిపారు. హరిద్వార్ నుంచి వచ్చి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న బ్రిజ్‌మోహన్‌గౌడ్ బుధవారం వివరాలు వెల్లడించారు. వాతావరణ కాలుష్యాన్ని పోగొట్టి దేశాన్ని సమర్థమంతం, శక్తిమంతం, సుసంపన్నం చేయడంతో పాటు, నవ్యాంధ్ర సుభిక్షంగా ఉండి బాలారిష్టాలను తట్టుకుని అభివృద్ధి పథంలో పయనించాలని చేస్తున్న గొప్ప ఆధ్యాత్మిక ప్రయోగం అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞమని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీ 11 వేల కలశాల శోభాయాత్రతో ప్రారంభమయ్యే అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం 8వ తేదీ మహా పూర్ణాహుతితో పూర్తవుతుందని తెలిపారు. హరిద్వార్ నుంచి ప్రముఖ పూజారి పరమానంద్ ద్వివేది, పండిట్ గాయత్రి కిషోర్, 20 మంది పురోహితుల బృందం యజ్ఞశాలకు చేరుకున్నారని హిమాలయ ప్రదర్శిని బాగా జరుగుతుందన్నారు. యజ్ఞ ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని 2500మంది కార్యకర్తలు ఇప్పటికే చేరుకున్నారని తెలిపారు. ఇంగ్లండ్, అమెరికా, రష్యా, నేపాల్ నుంచి గాయత్రి సాధకులు యజ్ఞశాలకు ఇప్పటికే విచ్చేశారని, దేశంలోని 29 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని తెలిపారు. మాతా భాగవతీదేవి భోజనాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. ఏడు ఎకరాల్లో ఆవాసం ఏర్పాటు చేశామన్నారు. జాతి, మత, కుల, లింగ భేదాలు పాటించని విశ్వగాయత్రి పరివార్ మహాసమ్మేళనం దిగ్విజయంగా జరిగేందుకు అందరూ సహకరించాలని, ఈ యజ్ఞంలో అందరు పాల్గొనవచ్చని బ్రిజ్‌మోహన్‌గౌడ్ తెలిపారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- సాయంత్రం 4.00 గం. : పుస్తక ప్రియుల పాదయాత్ర.. ప్రెస్‌క్లబ్ నుంచి..
- **సీవీ సాహిత్య వేదికపై..**
- సాయంత్రం 5.00 గంటలకు : ప్రత్యేక సభ
- సాయంత్రం 6.30 గంటలకు : డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ టాక్ షో
- రాత్రి. 8.00 గంటలకు : సోర్సెస్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ తెలుగు పుస్తకావిష్కరణ
- **అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై..**
- సా.6.00 నుంచి: పిల్లలకు ప్రత్యేక కార్యక్రమాలు

గౌరీ లంకేశ్.. కొలిమి రవ్వలు



ఇటీవల మతోన్మాదుల చేతిలో హత్యకు గురైన ప్రముఖ పాత్రికేయురాలు గౌరీ లంకేశ్ జాతీయ స్థాయిలో రాసిన పలు పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక కథనాల సమాహారం 'కొలిమి రవ్వలు' పుస్తకం బుక్ ఫెస్టివల్‌లో కొలువుతీరింది. ఎందరో అభిమానాన్ని చూరగొన్న గౌరీ లంకేశ్ జీవితాన్ని, జర్నలిస్టుగా, యాక్టివిస్టుగా ఆమె పనితీరును పరిచయం చేసే పుస్తకం ఇది. వివిధ రంగాలలో చోటు చేసుకుంటున్న ఛాందస ధోరణులను, ప్రభుత్వ బాధ్యతారహిత చర్యలను, రాజకీయ నాయకుల తప్పులను, వ్యాపారవేత్తల అవకతవకలను ఎత్తి చూపుతాయి ఆమె రచనలు. హైదరాబాద్ బుక్ ట్రస్టు వెలువరించిన ఈ పుస్తకం పుస్తక మహోత్సవంలో కొలువుదీరింది.

వస్తు గుణ ప్రణాళిక



ఇది.. ప్రాచీన ప్రామాణిక ఆయుర్వేద గ్రంథం. 1983 నుంచి ప్రచురిస్తున్న గ్రంథం ఇది. వీటూరి వాసుదేవ శాస్త్రి ఈ పుస్తకావిష్కరణకు ఆద్యులు. ఆయన ఇప్పుడు లేరు. కానీ ఆయన కర్తగా వచ్చిన ఈ పుస్తకం అనేక ముద్రణలకు నోచుకుంది. ఆయుర్వేద వైద్యానికి కూడా ఈ గ్రంథం ఎంతగానో దోహదపడుతోంది. ఎంతోమందికి రీసెర్చ్ గ్రంథంగానూ మారుతోంది. ఈ పుస్తకంలో ఆయుర్వేద మొక్కలు, ఔషధాల వివరాలు, వైద్య విధానాలు, చికిత్సా పద్ధతులు ఉంటాయి. కోటికి పైగా ఔషధ గుణాల వివరణ ఉంటుంది.

మనసులో మాట

శాస్త్ర గ్రంథాలన్నీ తెలుగులో రావాలి



ఆంధ్రజ్యోతితో పీకాక్ క్లాసిక్స్ ఎడిటర్ గాంధీ

సమాజంలో సాహిత్య అభిరుచిని పెంపొందింప చేసేందుకు 60 సంవత్సరాల క్రితమే మంచి కథా సాహిత్యం వచ్చింది. ఎందరో కవులు, మేధావులు, రచయితలు, జాతీయ నేతలు, ప్రముఖులు జీవిత చరిత్రలు ఎన్నో తెలుగులో ఉన్నాయి. తెలుగు భాషకు ఎంతో ప్రాధాన్యత ఉన్నప్పటికీ నేటికీ ఇంగ్లీషులో రాయడం, చదవడం దురదృష్టకరమైన విషయం. ఇప్పటికీ ఫిలాసఫీ, సైన్సు, ప్రకృతి శాస్త్రాలకు సంబంధించి తెలుగులో ఒరిజనల్ పుస్తకాలు లేవు. సరైన అనువాదాలూ లేవు. తత్వ శాస్త్రాలు, ఇతర శాస్త్రాలకు సంబంధించిన పుస్తకాలు ఆణిముత్యాలు లాంటివి. ఇవి పూర్తిగా తెలుగులో రావాలి. పీకాక్ క్లాసిక్స్ ఆ ప్రయత్నంలో ఉంది. పుస్తకాలను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా ఈ పుస్తక మహోత్సవంలో ఏర్పాటు చేసిన పీకాక్ క్లాసిక్స్‌లో (స్టాల్ నెంబరు 92)లో అన్ని రకాల పుస్తకాలపై 30 శాతం రాయితీ ఇస్తున్నాం.

జ్ఞానాంధ్రగా మార్చేందుకు...



వాసిరెడ్డి నవీన్, 'కథ' సంపాదకుడు

పుస్తక ప్రదర్శన అంటే నాకు మహా ఇష్టం. దేశంలో అతి పెద్ద రెండవ పుస్తక ప్రదర్శన విజయవాడలో నిర్వహిస్తున్నాం. సాహిత్య కార్యక్రమాల నిర్వహణ ఈ ఏడాది ప్రత్యేకత. ఈ బాధ్యతలను నాపై ఉంచడం ఆనందంగా ఉంది. దీనికోసమే ఈ సారి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 80 మంది రచయితలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి మాట్లాడించాలని నిర్ణయించాం. ఇది గొప్ప ప్రయత్నం. రచయితలకు, పుస్తకాలకు ఎప్పుడూ ఒక రకమైన ఆత్మీయ సంబంధం ఉంది. ఈ సంబంధాలను మెరుగు పరచడం నేను చేస్తున్న ప్రయత్నం. రోజుకు ఎనిమిది నుంచి పది మంది సాహితీవేత్తలు సదస్సులో పాల్గొంటున్నారు. కవులు, రచయితల భాగస్వామ్యంతో నవ్యాంధ్రను జ్ఞానాంధ్రగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాం.

విప్లవ సాహిత్యం ప్రజల్లోకి వెళ్లాలి



అరసవిల్లి కృష్ణ, విరసం

విప్లవ అభ్యుదయ సాహిత్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లుగా ఈ ప్రాంగణంలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రధానంగా బోల్షివిక్ పార్టీ చరిత్ర, బీళ్ళు దున్నేరు, నిషిధ, గౌరీ లంకేష్ 'కొలిమి రవ్వలు', పూలన్ దేవి జీవిత కథ, కోకూ సాహిత్యం వంటి పుస్తకాలు బాగా కొంటున్నారు. విప్లవ, అభ్యుదయ భావాలను తెలియజెప్పే పుస్తకాలు మా వద్ద ఉన్నాయి.

అలకనందకు మంచి ఆదరణ



నరసింహరావు, అశోక్ బుక్ సెంటర్

తెలుగులో అలకనందన ప్రచురణలకు పాఠకుల నుంచి మంచి ఆదరణ ఉంది. ప్రధానంగా మా స్టాల్స్‌లో చిన్నపిల్లల కార్టూన్ బుక్స్, లైఫ్ సైన్స్, పాలిటిక్స్, బయోగ్రఫీ పుస్తకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. పాఠకులు ఎప్పటికీ తగ్గరు. ఆదరణ చూపించే వారు తగ్గినా పుస్తకాలు నిరంతరం చదువుతున్న వారు ఉన్నారు. ఇంకా పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పుస్తకాలు తీసుకు రావడానికి కృషి చేస్తున్నాం.



సాహితీ శోభ

పుస్తక మహోత్సవ ప్రాంగణంలో సాహితీ శోభ వెల్లివిరుస్తోంది. ప్రతి ఏటా అక్షర ప్రేమికులైన సాహితీవేత్తలు ఈ మహోత్సవాలకు వస్తూనే ఉన్నా, ఈ ఏడాది ప్రత్యేకించి సాహితీ సభలు పెట్టడంతో సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు.. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పుస్తక మహోత్సవానికి వస్తున్నారు. బుధవారం వీరి సంఖ్య రోజూ కంటే అధికంగా కనిపించింది. సందర్శకుల సంఖ్య కూడా పెరగటంతో పుస్తక మహోత్సవానికి ప్రత్యేక కళొచ్చింది. విద్యార్థులు అధిక సంఖ్యలో రావడం ఈ ఏడాది ప్రత్యేకంగా కనిపిస్తోంది.





అనువాదంతోనే తెలుగుకు వెలుగు

- హిందీ అకాడమీ ఏర్పాటుతోనే అది సాధ్యం
- మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



తెలుగు భాష చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వెలమల సిమ్మన్న, గడ్డం కోటేశ్వరరావు, మనోహర్‌నాయుడు తదితరులు

విజయవాడ కల్చరల్, జనవరి 3 : తెలుగు రచనలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించాలంటే అనువాదం కావాలని, దీని కోసం హిందీ అకాడమీని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సూచించారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఆధ్వర్యంలో బుధవారం పుస్తక ప్రదర్శన ప్రాంగణంలోని ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన పుస్తకాల ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఇతర రాష్ట్రాలకు అనువాద రూపంలో వెళితే మన రచనల శక్తి తెలుస్తుందని, ఈ విషయంలో మన రాష్ట్రం మాత్రమే దేశంలో వెనుకబడి ఉందన్నారు. మన రచనలకు అనువాదాలు జరగకపోవటంతో జ్ఞానపీఠంలాంటి అవార్డులు మనకు దక్కటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనువాదాల అవసరాలు తెలుసుకొని హిందీ అకాడమీని ఏర్పాటు చేసి, ఒక చైర్మన్‌ను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న, ద్వానా శాస్త్రి రచించిన తెలుగు భాష చరిత్ర పుస్తకాలు విద్యార్థులకు తల్లిదండ్రులలాంటివన్నారు. సిమ్మన్న రచించిన తెలుగు భాష చరిత్ర పుస్తకాన్ని యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆవిష్కరించగా, తాళ్లూరు నాగేశ్వరరావు, ఉషశ్రీ రచించిన శతవసంతాల తెలుగు కథను ప్రొఫెసర్ సిమ్మన్న ఆవిష్కరించారు. పెండ్యాల వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి రచించిన మహాభారత చరిత్రం పుస్తకాన్ని ఎం.నాగేశ్వరరావు, ముక్తవరం పార్థసారథి రచించిన విశ్వకథా శతకం పుస్తకాన్ని డాక్టర్ గుమ్మా సాంబశివరావు ఆవిష్కరించారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించగా, మేనేజర్ మనోహర్‌నాయుడు వందన సమర్పణ చేశారు.

నేడు పుస్తక ప్రియుల పాదయాత్ర

- సాయంత్రం 4 గంటలకు ప్రెస్‌క్లబ్ నుంచి..
- నేతృత్వం వహించనున్న ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్

విజయవాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : 29వ పుస్తక మహోత్సవం సందర్భంగా.. గురువారం నగరంలో పుస్తకప్రియుల పాదయాత్ర జరగనుంది. పుస్తకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించటానికి, పుస్తకానికి ఆదరణ తీసుకురావటానికి 27 సంవత్సరాలుగా బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నారు. ప్రతిఏటా భావితరానికి ప్రతీకలైన విద్యార్థులను, యువతను పెద్ద ఈ పాదయాత్రలో భాగస్వాములను చేస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడ ప్రెస్‌క్లబ్ నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుంది. సీనియర్ సంపాదకులు కె.రామచంద్ర మూర్తి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ పాదయాత్రకు నేతృత్వం వహిస్తారు. అనంతరం బుక్ ఫెస్టివల్ గ్రౌండ్‌లోని సీవీ సాహిత్య వేదికపై ప్రత్యేకసభ జరుగుతుంది. సభలో ఇండియా టుడే మ్యాగజైన్ సంపాదకులు ఎస్ వెంకటనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. విశిష్ట అతిథులుగా ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి పాల్గొంటారు.



యండమూరి రచించిన 'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకాన్ని సాహిత్య వేదికపై మంత్రి కొల్లు రవీంద్ర, రచయిత యండమూరి, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ తదితరులు బుధవారం ఆవిష్కరించారు.

రచనల్లో ఇంటర్ సెక్షనాలిటీ రావాలి

- కొత్త పుంతల్లో దళిత సాహిత్యం
- క్రిస్టియన్, మైనారిటీ రచనలు పెరగాలి
- 'సాహితీ సృజనలో స్త్రీలు' చర్చావేదికపై రచయిత్రులు


విజయవాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

'దళిత సాహిత్యం ఇప్పుడిప్పుడే కొత్త పుంతలు తొక్కుతోంది. క్రిస్టియన్, మైనారిటీ వర్గాలపై రచనలు మరింతగా పెరగాలి. కోస్తాంధ్ర, రాయలసీమల్లో రచయిత్రులు పెరగాల్సిన ఆవశ్యకత ఉంది...' అని మహిళా రచయితలు అభిప్రాయపడ్డారు. విజయవాడ పుస్తక సంబరాల్లో సీవీ సాహిత్య వేదికపై బుధవారం 'సాహితీసృజనలో స్త్రీలు' అన్న అంశంపై చర్చ జరిగింది. ప్రముఖ రచయిత్రులు ఓల్గా, విమల, పి.సత్యవతి, ఏఎన్ మల్లీశ్వరి, చంద్రలత, షాజహానా ఈ సదస్సులో ప్రసంగించారు.

నాడు తమకు తెలిసిన అంశాలపై రచనలు చేసే మహిళలు ఇప్పుడు ప్రపంచాన్ని అవగాహన చేసుకుని రచనలు చేసే స్థాయికి ఎదిగారన్నారు. సాహిత్యంలో ఇంటర్ సెక్షనాలిటీ పెరగాలని అభిప్రాయపడ్డారు. నాడు బాధితులుగా ఉన్న రచయిత్రులు ఇప్పుడు సంరక్షకులుగా మారారని, రాబోయే రోజుల్లో సాహిత్యానికి రక్షకులుగా ఎదగాలన్నారు. ముస్లిం మహిళలు బుర్ఖాలు, పరదాల విషయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని దేశాల్లో వారికి ఓటు హక్కు లేని దుస్థితి ఉందన్నారు. శాశ్వత తలాక్‌లు లేకుండా, వారి సమస్యలకు శాశ్వత మార్గాలను ప్రభుత్వాలు చూపాలన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఓల్గా




ఈ సారి కొత్తగా కనువిందు చేస్తున్న తెలుగు అనువాద రచనలు

అనువాద సాహిత్య ఝరి..!

- విభిన్న భారతీయ భాషల సమాహారం కేంద్ర సాహిత్య అకాడమీ స్టాల్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఆణిముత్యాల్లాంటి అనువాద రచనల సమాహారం అది. వైజ్ఞానికాంశాలు, వర్తమాన విషయాలు, జీవిత చరిత్రలు, భారతీయ కథలు, జానపదాలు, వాస్తవిక ప్రాపంచిక విషయాలు ఇలా ఎన్నెన్నో అంశాలు, ఇతివృత్తాలకు సంబంధించి దేశ వ్యాప్తంగా విభిన్న భాషల్లో కొన్ని వేల పుస్తకాలు ముద్రితమవుతుంటాయి. అయితే వీటిలో కొన్ని మాత్రమే అత్యున్నత సాహిత్యంగా నిలుస్తాయి. అవి ప్రజలను ప్రభావితం చేస్తాయి. పురస్కారాలకు ఎంపికవుతాయి. అటువంటి సాహిత్యం ఏ భాషలో వచ్చినా కేంద్ర సాహిత్య అకాడమీ సేకరిస్తుంది. వీటిని దేశ వ్యాప్తంగా మొత్తం 24 భాషలలో అనువాదం చేసి ముద్రిస్తుంటుంది. కేంద్ర సాహిత్య అకాడమీ స్టాల్ (నెం53)లో లభ్యమయ్యే రచనల్లో నవ్యత కనిపిస్తుంది. విభిన్న భాషా సాహిత్యాల కమ్మదనాన్ని తెలుగు పాఠకులకు అందించేందుకు కేంద్ర సాహిత్య అకాడమీ కృషిచేస్తోంది. ఈ ఏడాది పుస్తక మహోత్సవంలో కేంద్రసాహిత్య అకాడమీ, బెంగళూరు శాఖ వారు ప్రత్యేకంగా స్టాల్ ఏర్పాటు చేశారు. తెలుగులోకి అనువదించిన పలు రచనలను ఆ స్టాల్లో ఉంచారు. వీటిలో వైజ్ఞానిక కథలు, బయోగ్రఫీలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ఆంగ్లంలో సమకాలీన భారతీయ కథానికలు, అమృతం - విషం, ఒక తరం తెలుగు కథ, తమిళ దేశపు జానపదకళలు, తెలుగు కావ్యమాల, ముద్రలు, పాకిస్తాన్ కథానికలు, హిందీ కథా సంగ్రహం, కిషన్ చందర్ ఎన్నిక చేసిన కథానికలు, గుప్పెడు సూర్యుడు వంటి అనేక తెలుగు అనువాద పుస్తకాలు ఇక్కడ ఆకట్టుకుంటున్నాయి.



కేంద్ర సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసిన స్టాల్

పుస్తక సమాచారం

ఏ స్టాల్.. ఎక్కడ?

29 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా జరుగుతున్న విజయవాడ పుస్తక మహోత్సవంలో ప్రతి ఏటా నవ్యత కనిపిస్తోంది. ఇక్కడ పెద్ద సంఖ్యలో పుస్తక స్టాల్స్ ఏర్పాటవుతుంటాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రచురణ సంస్థలు బెజవాడలో స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరుస్తుంటాయి. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది మూడు శతకాల స్టాల్స్ ఏర్పాటయ్యాయి. ఈ ఏడాది కూడా అకడమిక్, ఆధ్యాత్మిక స్టాల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. తర్వాత బాల సాహిత్యం, పిల్లల స్టాల్స్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. సాహిత్యం - బయోగ్రఫీలు మూడో స్థానానికి పరిమితమయ్యాయి. ఈసారి అభ్యుదయ - విప్లవ సాహిత్య స్టాల్స్ పెరిగాయి. కంప్యూటర్, లా, మెడికల్ పుస్తకాల స్టాల్స్ కూడా అధికంగానే ఉన్నాయి. ఏ కేటగిరీ పుస్తకాలు ఏ స్టాల్స్‌లో ఉన్నాయో చూద్దాం..

– ఆంధ్రజ్యోతి, విజయవాడ

ఆధ్మాత్మికం స్టాల్స్
స్టాల్ నెం. 1, 2, 7, 8, 18, 29, 30, 31, 33, 39, 51, 58, 59, 60, 63, 81, 82, 94, 95, 96, 97, 98, 100, 109, 129, 131, 138, 149

అకడమిక్ స్టాల్స్
స్టాల్ నెం. 2, 9, 10, 19, 20, 27, 32, 43, 44, 67, 68, 69, 76, 77, 78, 80, 88, 101, 102, 107, 126, 190, 215

కంప్యూటర్, టెక్నికల్, సాంకేతికత స్టాల్స్
స్టాల్ నెం. 13, 14, 15, 87, 93, 104, 189, 193, 218, 229

సాహిత్యం - బయోగ్రఫీ
స్టాల్ నెం. 11, 12, 21, 22, 23, 42, 49, 50, 53, 85, 91, 103, 105, 110, 115, 116, 117 , 118, 119, 120, 121, 128, 139, 81, 182, 202, 213, 219, 220, 221, 221

ఆంగ్ల సాహిత్యం
స్టాల్ నెం. 26, 27, 33, 49, 50, 123, 124, 125, 157, 158, 164, 204

బాల సాహిత్యం
స్టాల్ నెం. 14, 17, 18, 25, 26, 27, 28, 46, 47, 48, 54, 55, 56, 57, 58, 64

అభ్యుదయ - విప్లవ సాహిత్యం
స్టాల్ నెం. 83, 99, 140, 141, 142, 143, 170, 171, 172, 173, 194, 195, 196, 197, 201

పిల్లల అకడమిక్, యాక్సెసరీస్ స్టాల్స్
స్టాల్ నెం. 36, 40, 50, 51, 65, 79, 111, 112, 122, 130, 135, 136, 144, 147, 148, 152, 153, 176, 179, 187, 210, 211

సైకాలజీ
స్టాల్ నెం. 4, 13, 126, 127, 132, 133, 134

కథలు - నవలలు
స్టాల్ నెం. 2, 14, 22, 33, 48, 75, 84, 89, 92, 165, 166

ఆయుర్వేదం - మెడికల్ - హెల్త్
స్టాల్ నెం. 2, 13, 14, 15, 29, 185, 186, 203

న్యూమరాలజీ - ఆస్ట్రాలజీ
స్టాల్ నెం. 4, 48, 62, 66

మహిళల సౌందర్యం - వంటలు
స్టాల్ నెం. 70, 74, 90, 126, 127

లా, పోలీసు - సీడీలు
71, 72, 86, 169, 177, 178, 212



సంక్షిప్తం



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మురళీమోహన్

కాంగ్రెస్ మహా పాదయాత్ర

ఏడు నుంచి

మైలవరం, జనవరి 3 : పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్ పేర్కొన్నారు. మైలవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకర్లతో బుధవారం మాట్లాడారు. పాదయాత్ర ఈనెల 7, 8, 9 తేదీల్లో జరగనున్నట్లు వివరించారు. ఏడో తేదీ ధవళేశ్వరం కాటన్ విగ్రహం నుంచి ప్రారంభమై తొమ్మిదిన పోలవరం వద్ద ముగుస్తుందన్నారు. 10న పోలవరంలో సామూహిక సత్యాగ్రహం చేపట్టనున్నట్లు తెలిపారు. 2018-19 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తిచేయాలని, రాష్ట్రానికి భారం కాకుండా కేంద్రమే పనులు చేపట్టాలని నిర్వాసితులకు న్యాయం చేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలన్న డిమాండ్లను పేర్కొన్నారు. రాజకీయ ఆధిపత్యం కోసమో లేదా కమీషన్లలో వాటా కోసమో తెలియదుగానీ ఈ విషయంలో టీడీపీ, బీజేపీ మధ్య ఇటీవల తలెత్తిన విభేదాలు బాహాటంగానే బయటపడ్డాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొర్రా కిరణ్, పీసీసీ సభ్యుడు కఠారి ఉమా, నేతలు ఏసుదాసు, వీరంకి శ్రీధర్, పజ్జూరు తిరుపతిరావు, తదితరులు పాల్గొని, వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.

సీనియారిటీ ప్రకారమే ప్రమోషన్లు ఇవ్వాలి

▸ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

గవర్నర్‌పేట, జనవరి 3 : విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రమోషన్స్ లేదా ఎఫ్ఏసీలుగా నియమించేటప్పుడు సీనియారిటీ ప్రకారం ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బాబ్జీ, పి. బాబురెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల డిప్యూటీ డీఈవో పోస్టుల్లో ఎఫ్ఏసీ నియామకాలు అక్రమంగా చెపట్టారన్నారు. రాజకీయ వత్తిళ్లు, పైరవీలతో పదుల సంఖ్యలో సీనియర్లను తప్పించి జూనియర్లకు ప్రమోషన్స్, ఎఫ్ఏసీలు ఇచ్చారన్నారు.

ఉన్నత స్థాయి పోస్టుల్లో పైరవీలతో వచ్చిన వారిని నియమిస్తే నిజాయితీగా విధులు నిర్వహించలేరన్నారు. రూల్స్‌కు విరుద్ధంగా నియమిస్తే పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.





బెజవాడకే.. సెంటరాఫ్ అట్రాక్షన్! టూ టైర్ సిటీకి కాస్మోపాలిటన్ లుక్ తెచ్చిన రోడ్డు!! ద కంప్లీట్ రోడ్. పేరు మహాత్మా గాంధీ రోడ్డు. నగర ప్రధాన రోడ్లలో అగ్రస్థానంలో ఉన్న ఎంజీ రోడ్‌పై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

- ఆంధ్రజ్యోతి, విజయవాడ

ద కంప్లీట్ రోడ్...

▸ బెజవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్ ▸ టూ టైర్ సిటీకి కాస్మోపాలిటన్ లుక్ ▸ స్టార్ హోటల్స్ , వస్త్ర, బంగారు, ఆటోమొబైల్, హైపర్ మార్కెట్స్ ▸ వస్త్ర, బంగారు దుకాణాలు, ఆస్పత్రులు, , యాక్సెసరీస్ షోరూమ్‌లు ▸ భారీ మల్టీప్లెక్స్, 13 సినిమా థియేటర్లు ▸ ఇదీ ఎంజీరోడ్డు

నగర భౌగోళిక విస్తీర్ణం 61.88 చదరపు కిలోమీటర్లు! పదిహేను లక్షల మంది జనాభా నివశిస్తున్న విజయవాడకు అత్యంత ప్రధానమైనది ఎంజీ రోడ్డు. 3.97 కిలోమీటర్ల పొడవున బెంజ్‌సర్కిల్ నుంచి పోలీసు కంట్రోల్ రూమ్ వరకు స్ట్రెయిట్‌గా ఉంటుంది. నగరంలోనే ఉన్నా, ఆర్అండ్‌బీ పర్యవేక్షణలో హైదరాబాద్ తలపిస్తుంది. అభివృద్ధి చెందిన నగర ఛాయలు కనిపిస్తాయి. ఈ రోడ్డుతోనే బెజవాడకు బ్రాండ్ ఇమేజ్ వచ్చిందంటే అతిశయోక్తి కాదు! 2006వరకు సాధారణంగా ఉన్నా అంచెలంచెలుగా నాలుగేళ్లుగా రూపురేఖలు మారిపోయాయి. ఎన్నింటికో కేంద్రంగా మారింది. తెల్లవారితే బందరురోడ్డులోకి రాకుండా పని జరగని పరిస్థితి! సగటున నిమిషానికి ఒక బస్సు తిరిగే ఇక్కడ రద్దీ ఏస్థాయిలో ఉందో తెలిసిందే. అలాంటి రోడ్డు ప్రజల అవసరాలు తీర్చే ఆల్ ఇన్ వన్‌గా మార్పు చెందడం గమనార్హం.

ఆర్థిక కార్యకలాపాలకు బెజవాడ పెట్టింది పేరు. వర్తక, వాణిజ్యానికి వన్‌టౌన్, సినిమా, వ్యాపార రంగాలకు గాంధీనగర్, వస్త్ర, బంగారు వ్యాపారాలకు బీసెంట్ రోడ్డు, ఆస్పత్రులకు సూర్యారావుపేట ఒకప్పుడు కేంద్రాలు. ఇప్పుడు ఎంజీరోడ్డు వాటన్నింటికీ కేంద్రంగా మారింది. ఎలక్ట్రానిక్స్, యాక్సెసరీస్, ఫ్యాన్సీ, కాస్మొటిక్స్ షోరూమ్‌లతో రూపురేఖలు మారడానికి దోహదపడితే... భారీ వస్త్ర దుకాణాలు, స్టార్ హోటల్స్ క్రేజీలుక్ తెచ్చాయి. కాంధారీ వంటి టూస్టార్ హోటల్, మనోరమ, మమత హోటల్స్ ఇక్కడే ఉండేవి. క్వాలిటీ ఇన్ పేరుతో త్రీ స్టార్ రేటెడ్‌గా డీవీ మానర్ ఏర్పాటుతో హోటల్ రంగం ఇక్కడ కేంద్రీకృతమైంది. డీవీమానర్ అంటే అట్రాక్షన్‌గా మారింది. కాలక్రమంలో కాంధారి ఆధునీకరణ చెంది ఫోర్ స్టార్ రేటెడ్‌తో మురళీ ఫార్ఛ్యూన్‌గా సంతరించుకుంది. తర్వాత తొలి ఫైవ్‌స్టార్ హోటల్‌గా గేట్‌వే ఏర్పాటైంది. మనోరమ, మమత కూడా ఆధునీకరణ చెందాయి. మానర్ ప్లాజా, ఫ్యాబ్ హోటల్ వంటివి ఏర్పడ్డాయి. రసూయ్, సదరన్ స్పైస్, బర్కాస్, ప్యారడైజ్ బిర్యానీ వంటి ఎన్నో బడ్జెట్ హోటల్స్ వచ్చాయి. ఇవికాక ఆహారపరంగా వీగ్రిల్ టేక్ అవే, ఇడ్లీ ఎన్ ఇడ్లీ, జీ బార్, బిర్యానీస్ అండ్ మోర్, డోమినోస్ పిజ్జా, ఖాన్‌సాబ్ రెస్టారెంట్, బిస్మిల్లా ప్యారడైజ్, క్యాబ్ రెస్టారెంట్ వంటి వెజ్ అండ్ నాన్‌వెజ్ రెస్టారెంట్స్ వచ్చాయి. రుచికరమైన ఫుడ్‌కు కేంద్రంగా మారడంతో సరదాగా ఫ్యామిలీలతో పెద్ద ఎత్తున వచ్చి వెళతారు.

న్యూలుక్ వచ్చిందంటే

ఈ రోడ్డుకు న్యూ లుక్ వచ్చిందంటే... భారీ వస్త్రశ్రేణి షోరూమ్‌లు ఏర్పాటు కావడమే. రిలయన్స్ ట్రెండ్స్, ఎంఅండ్ ఎం, లైఫ్ స్టయిల్, రేమాండ్, కళాంజలి, వీఐపీ, ఎంవీఆర్, కళానికేతన్, చందనా గ్రాండ్, గోలి శిల్క్స్, మాన్య, ఆర్ఎస్ బ్రదర్స్, టిప్సీ టాప్సీ, ట్విల్స్, మెట్రో ఎక్స్‌పోర్ట్స్, కంకటాల వంటి స్వదేశీ, విదేశీ బ్రాండ్లతో కూడిన అనేక వస్త్రశ్రేణి మెగా షోరూమ్స్ వచ్చాయి. కళ్లు చెదిరే దుకాణాలతో ఈరోడ్డు సరికొత్తగా కనిపిస్తోంది. తర్వాత బంగారు దుకాణాలు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. మలబార్ జ్యూబెవలరీ, కొఠారి జ్యూవెలరీ, దీపక్ సిల్వర్స్, కల్యాణ్ జ్యూవెలర్స్, కీర్తిలాల్స్ డైమండ్ జ్యూవెలరీ వంటి భారీ మాల్స్ ఏర్పాటు కావడం మరో కారణం. వాటి తర్వాత ఆటోమొబైల్ దుకాణాలదే ప్రత్యేక స్థానం. సుందరం హోండా, టాటా మోటార్స్, బజాజ్ ఆటో లిమిటెడ్, మారుతీ నెక్సా (మిత్రా హోండా), ఆర్ఎం మోటార్స్, కుశలవ హ్యూండయ్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి భారీ వాహన దుకాణాలతోపాటు ఫీనిక్స్, మద్రాస్ ఆటో సర్వీస్ వంటి యాక్సెసరీస్, సర్వీస్ ఓరియంటెడ్ షాపులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. ఎలక్ట్రానిక్స్ మరింత విస్తృతమయ్యాక మొబైల్ షోరూమ్స్ పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. ఎంజీ రోడ్డులో బీసెంట్ రోడ్డు నుంచి కంట్రోల్ రూమ్ వరకు గ్లాస్ అండ్ వుడ్ మెగా షోరూమ్‌లకు పెట్టింది పేరుగా మారింది. ఏషియన్ పెయింట్స్, మహావీర్ గ్లాస్ కంపెనీ వంటి ఫేమస్ దుకాణాలు వెలిశాలి. కేటగిరీల వారీ వెలసిన దుకాణాలు వరుసగా కొలువు తీరడంతో కళ వచ్చింది. ఆస్పత్రులు కూడా ఇక్కడే కొలువు తీరాయి. అమెరికన్ ఆస్పత్రి, రమేష్‌హెల్స్, గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ, ఆశ్రఫియన్, ప్రశాంత్ వంటివి ఏర్పడ్డాయి. రిలయన్స్, నీల్‌గిరీస్, బాలాజీ, గ్రాండ్ ఆధునిక, మెట్రో షూస్ వంటి సూపర్ బజార్లు అనేకం వచ్చాయి. ఇలా అన్నిరకాల సమాహారంగా రోడ్డు ఉండడంతో ప్రజల అవసరాలకు కేంద్రంగా మారిపోయింది.


భారీ మల్టీప్లెక్స్‌లతో సూపర్ అట్రాక్షన్

భారీ మల్టీప్లెక్స్ మాల్స్ ఏర్పాటుతో ఎంజీ రోడ్డుకు సూపర్ అట్రాక్షన్ వచ్చేసింది. ట్రెండ్‌సెట్, పీవీఆర్, పీవీపీ మల్టీప్లెక్స్‌లు ఈ రోడ్డుకే హైలెట్స్. ఈ మూడు మల్టీప్లెక్స్‌లో కలిపి 13 సినిమా థియేటర్లు ఉన్నాయి. వాటిలో ఒకటి 9డీ థియేటర్, ఒకటి 7డీ, ఒక త్రీడీ థియేటర్ ఉండడం గమనార్హం.

కళ్లు చెదిరే అద్దెలు

ఈ రోడ్డులో అద్దెకు తీసుకోవాలంటే అత్యంత కాస్ట్లీ వ్యవహారం. చదరపు అడుగు సగటు అద్దె రూ.100 గా ఉంది. ఒక షోరూమ్ పెట్టుకోవాలంటే నెలకు కనీసం లక్ష రూపాయలు అద్దె చెల్లించాలి. ఆరు నెలల అడ్వాన్స్ ముందుగా చెల్లించాలి. అంటే ఆరు లక్షలను ముందుగా చెల్లించాలి. పెద్దతరహా దుకాణాలయితే కనీసం మూడువేల చదరపు అడుగుల స్థలమైనా కావాలి. ఈ లెక్కన మూడు లక్షల రూపాయల అద్దె చెల్లించాలి. ఇటీవల తాజాగా ఎంజీరోడ్డులో ఏర్పాటు చేసిన డీ అడ్రస్ మాల్‌లో డ్యూప్లెక్స్ మాల్ అద్దెలు చూస్తే కళ్లు తిరుగుతాయి. అందులోని ఒక్కొక్క షాపు అద్దె ఐదారు లక్షల రూపాయల మధ్య ఉండడం గమనార్హం.

ప్రపంచ బ్యాంకు రుణం దారుణం



దాసరిభవన్‌లో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

గవర్నర్‌పేట, జనవరి 3 : విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం సహకరించాల్సి ఉండగా ప్రపంచబ్యాంకు రుణాన్ని మంజూరు చేయిస్తామని కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించడం దారుణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఇప్పటికే పీకల లోతు అప్పుల్లో ఉన్న రాష్ట్రంపై మరింత రుణభారాన్ని మోపడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. దాసరిభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాజధాని నిర్మాణం పేరుతో ఒకవిధంగా రాష్ట్రాన్ని ప్రపంచబ్యాంకుకు తాకట్టుపెట్టడమే అవుతుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు సహా టీడీపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే రాజధాని నిర్మాణ నిధులను కేంద్రమే భరించే విధంగా వత్తిడి పెంచాలని సూచించారు.

పార్టీ ఫిరాయింపులపై ఎందుకు ప్రశ్నించరు...

అసెంబ్లీ ఆమోదం తెలిపినా నాలా బిల్లును గవర్నర్ ఆమోదించకుండా జాప్యం చేయడంపై రాద్ధాంతం చేస్తున్న బీజేపీ పక్షనేత విష్ణుకుమార్‌రాజు పార్టీ ఫిరాయింపుదార్లపై చర్యలను ఎందుకు నిలదీయరని ప్రశ్నించారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రమే ఉపయోగపడే బిల్లుపై ఆగ్రహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

సీఎంను అడ్డుకోవడం దారుణం

▸ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

విజయవాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజల కోసం పరితపిస్తూ, అధికారులను ప్రజల వద్దకు తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించడానికి సీఎం చేస్తున్న కృషిని దేశ, విదేశాల్లో పొగుడు తుంటే కడపలో సీఎం జన్మభూమి సభను అవినాష్‌రెడ్డి అడ్డుకోవడం దారుణమని ఎమ్మెల్సీ బుద్దావెంకన్న ఖండించారు. దానిపై ఆయన సీఎంకు ప్రజలముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలో గొడవ చేసేందుకే వచ్చారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను గౌరవించాల్సిన సంస్కృతి వారికి లేదన్నారు. పులివెందులకు నీళ్లు ఇస్తుంటే జగన్ అడ్డుకోవాలని చూస్తున్నాడన్నారు. పోతిరెడ్డిపాడు, గండికోట కాల్వలు వెడల్పుచేసి రైతులకు నీళ్లు ఇచ్చిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో పులివెందులలో టీడీపీజెండా ఎగరడం ఖాయమన్నారు.

మార్గదర్శకుడు

- అంధుల జీవితాల్లో వెలుగు నింపిన లూయి బ్రెయిలీ
- అక్షరమాల, గణితం, సంగీతంలో గమకాల సృష్టికర్త
- నేడు జయంతి





ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్

లోకాన్ని చూడలేని అభాగ్యులు చదువుకోవడానికి, మనసులోని భావాలను తెలపడానికి లిపి సృష్టించిన లూయీ బ్రెయిలీ జయంతి గురువారం. ఆయన 1809 జనవరి నాలుగో తేదీన ఫ్రాన్స్ రాజధాని పారిస్ సమీపంలోని క్రూవె గ్రామంలో మోనిక్, సైమన్‌రెనె దంపతులకు జన్మించారు.. బాల్యంలో ప్రమాదవశాత్తూ రెండు కళ్లు కోల్పోయి అంధుడయ్యారు. పారిస్‌లోని అంధుల పాఠశాలలో చేరి లైన్‌టైపు పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాలకే అదే పాఠశాలలో ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. పగలు విద్యార్థులకు బోధిస్తూ రాత్రిళ్లు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీకి కృషి చేశారు అక్షరాలు నున్నగా కాకుండా చుక్కల రూపంలో ఉబ్బెత్తుగా ఉంటే అంధులు గుర్తించడానికి వీలుగా ఉంటుందని ఆరు చుక్కలతో బ్రెయిలీ లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగు నింపారు. బ్రెయిలీలో కుడి నుంచి ఎడమకు రాస్తారు. సంగీతాన్ని సైతం బ్రెయిలీ తన లిపిలో రాశారు. ఆయన శిష్యులు తమ గురువు రూపొందించిన లిపికి గుర్తింపు ఇవ్వాలని ఫ్రాన్స్ ప్రభుత్వంతో పోరాటం చేసి సాధించారు. నాటి నుంచి ప్రపంచంలోని అంధులు చదువుకోవడానికి పుస్తకాలు, పత్రికలు బ్రెయిలీ లిపిలోనే వస్తున్నాయి.

అంధులకు కొత్త జీవితం

అంధులు బ్రెయిలీ లిపితో కళ్లున్న వారిలా చదవగలరు. వర్ణమాల, సంఖ్యలను చుక్కలను తాకడం ద్వారా చదవగలరు. ఈ లిపిలోనే సంగీతం, గణితం చేసే విధానాలున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినా నేటికీ వారు ప్రాథమికంగా బ్రెయిలీ లిపిలోనే చదువుకోవాలి. ఈ విధంగా మొత్తం భాషలకు 250 గుర్తులు, ఆరు చుక్కలతో బ్రెయిలీ లిపి వాడుకలోకి వచ్చింది. అంధుల వికాసానికి కృషి చేస్తూనే లూయీ 1852లో క్షయ వ్యాధితో మృతి చెందారు. బ్రెయిలీ ద్విశత జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం రూ. రెండు నాణేలను , అమెరికా డాలర్ నాణేన్ని, ఇటలీ, ఫ్రాన్స్‌లు రెండు యూరోల నాణేన్ని విడుదల చేశాయి. బ్రెయిలీ జయంతి సందర్భంగా అంధుడైనా అంతులేని ఆత్మవిశ్వాసంతో పురోగమిస్తున్న ఓ బ్యాంకు అధికారి ప్రస్థానం తెలుసుకుందామా ...



బ్రెయిలీ పేరిట విడులైన నాణేలు

జాలి పడొద్దు



అంధులను చూసి జాలిపడవద్దు. ఆసరాగా నిలవండి, అంధుల జీవితానికి భరోసా ఇవ్వండి. అంధ విద్యార్థులకు రూ. మూడు వేలు విలువ చేసే ఆడియా పరికరాలు, కంప్యూటర్ జాస్ సాఫ్ట్‌వేర్ ఉచితంగా ఆదరణ వెల్ఫేర్ అసోసియేషన్‌అందజేస్తోంది. సబ్జెక్టులు వివరించే సీడీలు ఇస్తే ప్రయోజనం ఉంటుంది. అంధులు ఎవరైనా ఆదరణ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఫోన్‌నెం. 9642285555లో సంప్రదించవచ్చు.

- అక్కిశెట్టి శ్రీనివాసులు,
అధ్యక్షుడు, ఆదరణ వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్

అంధత్వాన్ని జయించి ..



ఆదరణ వెల్ఫేర్ అసోసియేషన్‌లో ఆశ్రయం పొందిన అంధులతో శ్రీనివాసులు

బ్రెయిలీ స్ఫూరితో అంధులు తాము ఎదుగుతూనే తోటివారికి తోడుగా నిలుస్తున్నారు. దృఢ సంకల్పం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం ఉండాలే కానీ కంటికి వెలుగు లేకపోయినా అధ్భుతాలు సృష్టించవచ్చని నిరూపించారు విజయవాడ గవర్నర్‌పేట యూకో బ్యాంకు సీనియర్ మేనేజరు అక్కిశెట్టి శ్రీనివాసులు. ఆరేళ్లుగా ఆదరణ వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్‌ను ఏర్పాటు చేశారు. అంధత్వంతో బాధపడే తనలాంటి వారికి సేవ చేయాలనే ఆలోచనతో శ్రీనివాసులు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఎం.ఎస్. ఆఫీస్, బేసిక్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. పదో తరగతి, ఇంటర్ అన్ని గ్రూపుల పాఠాలను ఆడియో సీడీల రూపంలో అంధులకు అందజేస్తున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్‌లో అంధుల సౌకర్యార్థం ఉన్న సౌకర్యాలపై ఇటీవల నగరంలోని గాయత్రి కన్వెన్షన్ సెంటర్‌లో ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. పుట్టుక తోనే అంధుడైన శ్రీనివాసులు నెల్లూరు జిల్లా వెంకటగిరలో అక్కిశెట్టి సుబ్రహ్మణ్యం, సరస్వతి దంపతులకు జన్మించారు. ఆయన వెంకటగిరి సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకూ బ్రెయిలీ లిపిలో చదివారు. తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయంలో ఇంటర్, డిగ్రీ, వైజాగ్ ఆంధ్రా యూనివర్శిటీలో ఎం.ఏ చదివారు. మార్కెటింగ్‌పై పట్టు సాధించాలనే తపనతో ఎంబీఏ దూరవిద్య విధానం ద్వారా పూర్తి చేశారు. ఎంబీఏ చదువుతూనే పోటీ పరీక్షల్లో సత్తా చాటి బ్యాంకు ఉద్యోగానికి ఎంపికయ్యారు.

సంక్షిప్తం

చైన్‌మన్ పోస్టులను లైసెన్స్‌డ్ సర్వేయర్లతో భర్తీ చేయాలి

విజయవాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : చైన్‌మన్ పోస్టులను లైసెన్స్‌డ్ సర్వేయర్లతోనే భర్తీ చేయాలని పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు రెవెన్యూ లైసెన్స్‌డ్ సర్వేయర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. బుధవారం పెనమలూరు మండలం పోరంకిలో జరిగిన 'మావూరు - జన్మభూమి' లో పాల్గొనడానికి వచ్చిన లోకేశ్‌ను అసోసియేషన్ ప్రతినిధులు నెమలకంటి శ్రీనివాస్, సీహెచ్‌ఆర్ జవహర్‌లాల్ శర్మ, చందు, మనోజ్ తదితరులు కలిశారు. పోలీసు ఉద్యోగాల్లో హోం గార్డులకు ఇస్తున్నట్లుగానే, డిప్యూటీ సర్వేయర్లు, వీఆర్‌ఓ పోస్టుల భర్తీలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రిజర్వేషన్, వయోపరిమితి సడలింపు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని మంత్రి లోకేశ్‌కు అందించారు.

స్వగ్రామంలో జస్టిస్ చలమేశ్వర్



పెదముత్తేవి గ్రామస్తులతో చలమేశ్వర్

పెదముత్తేవి (కూచిపూడి) , జనవరి 3 : సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ బుధవారం స్వగ్రామమైన పెదముత్తేవికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మిత్రులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాడిపంటలు, గ్రామ పరిస్థితులు, యోగ క్షేమాలపై కొద్దిసేపు ముచ్చటించారు.

కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేస్తా: సీఎం

ఎన్టీటీపీఎస్(ఇబ్రహీంపట్నం) జనవరి 3: కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే అంశాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రిని టీఎన్‌టీయూసీ నాయకులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కళా వెంకట్రావు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తనకు వివరించారని, దానికి సంబంధించి కమిటీని వేసినట్లు తెలిపారు. కమిటీ నివేదిక వచ్చిన వెంటనే కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు బుధవారం ఏ కాలనీ టీఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో అనేక మార్లు కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించింది టీడీపీ ప్రభుత్వమేనన్న సంగతి మరిచిమాట్లాడుతున్నారన్నారు.

రవాణాకు రూ. 313 కోట్ల ఆదాయం

- రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ మీరా ప్రసాద్ వెల్లడి



గుడివాడటౌన్, జనవరి 3 : వాహనాల పన్నులు, తనిఖీలు, ఫీజులకు సంబంధించి జిల్లా రవాణా శాఖకు రూ.313 కోట్ల రెవెన్యూ సమకూరిందని నూటికి నూరుశాతం ప్రభుత్వం నిర్ధేశించిన టార్గెట్ జనవరి 2017 డిసెంబర్ 31లోపు పూర్తి చేసినట్లు రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ మీరా ప్రసాద్ చెప్పారు. స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది వాహనాల పన్నులు, తనిఖీలు, ఫీజులు ఇతర టాక్స్‌లకు సంబంధించి జిల్లాకు రూ.312.40 కోట్లు టార్గెట్‌గా నిర్ణయించగా 2017 డిసెంబర్ 31 నాటికి 23.59 శాతం అభివృద్ధి సాధించి రూ.313 కోట్ల ఆదాయం సమకూరినట్లు చెప్పారు. అదనంగా రూ.60 లక్షలు రెవెన్యూ వచ్చిందన్నారు. పోలీస్, రవాణా శాఖ సంయుక్తంగా నిర్వహించిన డ్రైవ్‌లో జిల్లాలో ప్రమాదాలు, మరణాలు సంఖ్య 10 శాతం తగ్గించ గలిగామని మీరా ప్రసాద్ తెలిపారు. వారం కిందట ఆటో ప్రమాదంలో విద్యార్థులు దుర్మరణం చెందారన్నారు. దీని దృష్ట్యా ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

నిబంధనలు పాటించకుంటే పర్మిట్లు రద్దు

రవాణా శాఖ నిబంధనలు పాటించకుంటే లారీ, ఆటో, ద్విచక్రవాహనాల పర్మిట్లు, వారి లైసెన్సులు రద్దు చేస్తామని మీరా ప్రసాద్ హెచ్చరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారన్నారు. భద్రతా నిబంధనలు పాటించని లారీ, ఆటో, ద్విచక్ర వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీవో సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలలో విజేత పీబీ సిద్ధార్థ



పోటీల్లో తలబడుతున్న ఏజీ అండ్ ఎస్‌జీ, వీఆర్ సిద్ధార్థ జట్లు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 3 : సిద్ధార్థ అకాడమీ అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం పీబీ సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పురుషుల వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను సిద్ధార్థ అకాడమి కార్యదర్శి పాలడగు లక్ష్మణరావు ప్రారంభించారు. మొత్తం ఎనిమిది కళాశాలల జట్లు పాల్గొన్నాయి. నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ పోటీల్లో పీబీ సిద్ధార్థ కళాశాల జట్టు ప్రథమ స్థానాన్ని, ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ కళాశాల ఉయ్యూరు ద్వితీయ స్థానాన్ని సాధించారు. ప్రిన్సిపాల్ ఎస్.రమేష్, అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులుగా కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు డీన్ ఆచార్య రాజేష్, సి.జంపాల హాజరయ్యారు. పోటీల నిర్వహణను కళాశాల వ్యాయామ విద్యావిభాగాధిపతి ఎన్.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

అసైన్డ్‌లో ఆక్వాసాగు

● సాగుపత్రాల ద్వారా అవకాశం ● పెరుగుతున్న సాగు విస్తీర్ణం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ప్రభుత్వం కల్పించిన అవకాశంతో అసైన్డ్ భూముల్లో ఆక్వాసాగు జరుగుతోంది. నీటి వసతి లేక పంటలకు ఆస్కారం లేని అసైన్డ్ భూముల్లో ఆక్వాసాగుకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వం గత ఏడాది ఆదేశాలిచ్చింది. దీంతో గత ఏడాది సెప్టెంబరు నుంచి ఈతరహా సాగు జిల్లాలో మొదలైంది. ఇంతకుముందు ఈ భూముల్లో అక్కడక్కడా అక్రమంగా ఆక్వాసాగు జరిగినప్పటికీ ఇప్పుడు అధికారిక సాగుకు ఆస్కారం ఏర్పడింది. ఆక్వాసాగును క్రమబద్ధీకరించే చర్యల్లో భాగంగా ఈ సదుపాయాలు కల్పించారు. సీవోసీ ద్వారా అసైన్డ్ భూముల్లో ఆక్వాకు అనుమతులు లభించగా, పట్టా భూముల్లో ఆక్వాసాగుకు జిల్లాస్థాయి కమిటీ అనుమతులు ఇస్తోంది. తద్వారా అటు అసైన్డ్ భూములు, ఇటు వ్యవసాయ భూముల్లో ఆక్వాసాగు విస్తరిస్తోంది. గతంలో టైగర్ రొయ్య సాగు జరగ్గా, ఇప్పుడు వెనామి సాగుపట్ల రైతులు ఆసక్తి చూపుతున్నారు. మత్స్యశాఖ లెక్కల ప్రకారం, జిల్లాలో లక్షా 50 వేల ఎకరాలలో ఆక్వా సాగు జరుగుతోంది. అసైన్డ్ భూములకు అవకాశం కల్పించడంతో ఈ విస్తీర్ణం మరింత పెరగనుంది.

ఏడాదిపాటు సీవోసీ...

అసైన్డ్ భూముల్లో కొత్తగా ఆక్వాసాగు చేసే సాగుదారులకు ఏడాదిపాటు సీవోసీ జారీ చేస్తున్నారు. మత్స్యశాఖ ద్వారా ఈ సాగు పత్రాలు జారీ అవుతున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు వెయ్యి మందికి సీవోసీ జారీ చేసినట్టు తెలుస్తోంది.

మచిలీపట్నంతో పాటు నాగాయలంక, కోడూరు, తదితర తీర ప్రాంత మండలాల్లో ఈ తరహా సాగు జరుగుతోంది. ఫలితంగా అసైన్డ్ భూములు అందుబాటులోకి వస్తున్నాయి. సాగు నీటి వసతి లేకపోవడంతో గత కొన్నేళ్లుగా అసైన్డ్ భూములు బీడువారిపోయాయి. దీంతో అసైన్డ్‌దారులు సంబంధిత భూముల నుంచి ఎలాంటి ప్రయోజనం పొందలేకున్నారు. దీనిపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆయా భూముల్లో అసైన్డ్ సాగుకు ఆస్కారం ఏర్పడగా, కొన్నిచోట్ల అసైన్డ్‌దార్లే ఆక్వాసాగు చేస్తుండగా, మరికొన్ని చోట్ల లీజుదారులు సాగులో ఉన్నారు. అలాంటి వారికి ఏడాది పాటు మత్స్యశాఖ సీవోసీ ఇస్తుంది. ఈ సాగుపత్రం ఆధారంగా సంబంధిత అసైన్డ్ భూముల్లో ఏడాది పాటు ఆక్వాసాగు చేసుకునే అవకాశం ఉంది. ఈ తరహా సాగుపత్రాలు ఇప్పటి వరకు నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో 650 మందికి ఇవ్వగా మచిలీపట్నంలోని పెదపట్నం, తదితర ప్రాంతాల్లో వంద మందికి సీవోసీలు ఇచ్చారు. ఆయా భూముల్లో ఆక్వాసాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.



ఆక్వాసాగు కోసం అసైన్డ్ భూముల్లో తవ్వకాలు

పోర్టు భూముల్లో ...

అసైన్డ్ భూముల్లో ఆక్వాసాగుకు అనుమతులు ఇవ్వడంతో పోర్టు, కారిడార్‌కు కేటాయించిన భూములకు సైతం అవకాశం కల్పించాలంటూ సంబంధిత గ్రామాల రైతులు అధికారులను కోరుతున్నారు. కొంతమంది రైతులు లిఖితపూర్వకంగా అనుమతులు కోసం మత్స్యశాఖ అధికారులను కోరగా, కొన్నిచోట్ల తవ్వకాలుసైతం జరుగుతున్నట్టు తెలుస్తోంది. దీనిని పరిగణలోకి తీసుకుని మత్స్యశాఖ అధికారులు పోర్టు పరిధిలో గల అసైన్డ్ భూములకు సీవోసీ జారీ చేయవచ్చో లేదో అన్వేషిస్తున్నారు. ఇందుకోసం మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయూడీఏ) అధికారులను ఆశ్రయించినట్టు తెలుస్తోంది. పోర్టు, పరిశ్రమల కారిడార్ కోసం గుర్తించిన భూముల్లో ఇప్పటికే మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. వాటిని నిలువరించడమే అధికారులకు కనాకష్టంగా ఉండగా, అసైన్డ్ భూముల్లో ఆక్వా సాగుకు అనుమతులు కోరడం మరింత విషమంగా మారింది.

అక్రమాలకు ఆస్కారం...

తీరప్రాంతంలో సీవోసీ అనుమతులతో కొన్ని చోట్ల అసైన్డ్ భూముల్లో ఆక్వాసాగు జరుగుతుండగా, అనేక చోట్ల అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. తీరప్రాంతంలో నాగాయలంక మండలం నుంచి కృత్తివెన్ను మండలం వరకు విస్తరించి ఉన్న అసైన్డ్ భూముల్లో ఈ తరహా తవ్వకాలు జరుగుతున్నాయి. వీటిపై అధికారుల నిర్దిష్ట చర్యలు లేకపోవడంతో అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఒకపక్క అసైన్డ్ భూముల్లో సాగుచేసే సాగుదార్లకు మత్స్యశాఖ సీవోసీ జారీ చేస్తుండగా, మరోపక్క అక్రమంగా ఆ భూములు అనుభవిస్తున్న వారు అనుమతులతో సంబంధం లేకుండా తవ్వకాలు జరుపుతున్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. కొంత విస్తీర్ణానికి సీవోసీ తీసుకుని ఆ వంకతో చుట్టుపక్కల భూముల్లో తవ్వకాలు చేస్తున్నట్టు సమాచారం. తీరప్రాంత మండలాల్లో ఈ తరహా తవ్వకాలు జరగడానికి మామూళ్లే కారణమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఫలితంగా అసైన్డ్ భూములు అటు ప్రభుత్వానికి, ఇటు లబ్ధిదారులకు కాకుండా అన్యాక్రాంతమవుతోంది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా కనిపిస్తోంది. అలాగే జిల్లాస్థాయి కమిటీ అనుమతులు లేకుండానే పట్టాభూముల్లో ఆక్వాసాగు జరగడంతో వ్యవసాయ భూములు ఆక్వాసాగు భూములుగా మారిపోతు న్నాయి. ఫలితంగా ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతుందనే హెచ్చరికలు జారీ అవుతున్నా పట్టించుకునే నాథుడు కానరావడం లేదు.

సాగుపత్రం ద్వారానే ఆక్వాసాగు

రాఘవరెడ్డి, మత్స్యశాఖ ఏడీ

అసైన్డ్ భూముల్లో ఆక్వాసాగు చేసే వారందరికీ సాగుపత్రాలు తప్పనిసరిగా ఉండాలి. అలాంటి వారికి మాత్రమే సాగుకు అవకాశం కల్పించడం జరిగింది. గత ఏడాది సెప్టెంబరు నుంచి ఈ ప్రక్రియ అమల్లోకి రాగా, సీవోసీ జారీ చేయడం జరుగుతోంది. అసైన్డ్ భూముల్లో ఆక్వా సాగు చేసే వారికి మత్స్యశాఖ ద్వారా కల్టివేషన్ ఆఫ్ సర్టిఫికెట్ (సాగుపత్రం) జారీ చేస్తున్నాం. పట్టా భూముల్లో ఆక్వా సాగుకు డీఎల్‌సీ ద్వారా అనుమతులు తీసుకోవాల్సి ఉంది. మచిలీపట్నంలో ఇప్పటికి వంద మందికి సాగుపత్రాలు పంపిణీ చేయగా, మరో వంద మంది అర్జీలు పరిశీలనలో ఉన్నాయి. విచారణ అనంతరం వాటిని అందిస్తాం. సీవోసీ లేకుండా అసైన్డ్‌లో ఆక్వాసాగుకు ఆస్కారం లేదు.

నాటు సారాను నియంత్రిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడుతూ, ఈ దాడుల్లో 18 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటితో పాటు 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. ఆరు బెల్ట్ షాపులపై దాడులు చేసి, 12 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సారా తయారీ, విక్రయాలు జరుపుతున్న 14 మందిపై, బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న ఆరుగురిపై కేసులు నమోదు చేశామన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలు, తరలింపు, బెల్ట్‌షాపుల నిర్వహణ తదితర అంశాలపై ప్రజలు తమకు 9440902441 కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ అమరేశ్వరరావు, ఈఎస్‌టీఎఫ్ సీఐ మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులకు పట్టుబడ్డ బెల్లపు ఊట

ప్రజలకు జవాబుదారిగా జన్మభూమి: ఎంపీ

పోరంకి (పెనమలూరు), జనవరి 3: ప్రజా సమస్యలను ప్రజల సమక్షంలోనే పరిష్కరించి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నారని బందరు ఎంపీ కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు. పోరంకిలో సర్పంచ్ వి.స్వరూప రాణి అధ్యక్షతన బుధవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆరు నెలలకోసారి ప్రతి గ్రామానికి అధికారులను రప్పించి అక్కడికక్కడే ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో రాజీ లేకుండా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. చంద్రన్న బీమా, సీఎం సహాయ నిధి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీతో ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలిచినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ, ప్రజా సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపీ కొనకళ్ల

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కల సాకారం కావాలంటే ప్రజల సహకారం పూర్తిగా అవసరమన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు, ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనంద్‌ప్రసాద్, పంచుమర్తి అనురాధ, వెలగపూడి శంకరబాబు, గొట్టిపాటి రామ కృష్ణప్రసాద్, అనుమోలు ప్రభాకరరావు, తహసీల్దార్ వి.మురళీకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీవో రామచంద్రరావు, స్పెషల్ ఆఫీసర్ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?

సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు



చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3.बगुला

రంగులు వేయండి



కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్

పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలు పెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

\- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▸..............
2. NDGAIH ▸..............
3. AKTIL ▸..............
4. HAGKLOE ▸..............
5. AADZ ▸..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

ఒకటికి మూడు :
కొంగ


నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం

బొమ్మ గీయండి



మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం. ఉత్తముల సాహచర్యమూ అంతే!..



[redacted] వార్తలు

35 ట్రక్కుల ఇసుక సీజ్

గంపలగూడెం, జనవరి 3: మండల పరిధిలోని తోటమూలలో ఒక మామిడి తోటలో అక్రమంగా నిల్వ చేసిన 35 ట్రక్కుల ఇసుకను రెవెన్యూ అధికారులు బుధవారం సీజ్ చేశారు. మామిడి తోటలో అక్రమంగా ఇసుక నిల్వలు ఉన్నట్లు పక్కా సమచారం రావడంతో తహసీల్దార్ షకీర్ హున్నీషా బేగం స్థానిక ఎస్సై పి.శివరామకృష్ణతో కలిసి దాడి చేశారు. ఇసుక డంప్‌ను గుర్తించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 35 ట్రక్కుల ఇసుకను అక్రమంగా నిల్వ చేసి కొందరు వ్యక్తులు అమ్మకాలు చేస్తున్నారని ఆమె తెలిపారు. కట్లేరు నుంచి కొందరు వ్యక్తులు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. మామిడి తోటలో ఉంచిన ఇసుక ఎవరిదో విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. ఈదాడుల్లో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పూరిల్లును తగులబెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

గంపలగూడెం, జనవరి 3: తన పూరింటిని గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టారని ఒక వ్యక్తి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గంపలగూడెం ఎస్సీ, బీసీ కాలనీలలో నివాసం ఉంటున్న గట్టిగుండె ప్రకాశం అనే వ్యక్తి నందిగామకు చెందిన పెళ్ళూరి నాగేశ్వరరావు నుంచి 2001లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న సర్వేనెం. 168/2ఎలో 15 సెంట్లు భూమిని రూ.20 వేలకు కొనుగోలు చేశాడు.

అందుకు సం బంధించి నాగేశ్వరరావు తాను అమ్మి నట్లుగా అగ్రిమెంట్ రాశాడు కాని గట్టికొండ ప్రకాశంకు రిజిస్ట్రేషన్ చేయ లేదు. దీనిని అవకాశంగా తీసుకున్న నాగే శ్వరరావు తన కూతురు పెళ్ళూరి భార్గవికి అమ్మి నట్లుగా ఆమె పేరిట అదే భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. దీంతో ప్రకాశం తిరువూరు కోర్టులో కేసు వేయగా వివాదస్థల భూమి కోర్టు విచారణలో ఉంది. ఈనేప థ్యంలో ఈనెల 1 అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులు వివాదస్పద స్థలంలో చొరబడి అక్కడ ఉన్న పూరిల్లును తగులబెట్టి వెళ్ళిపోయారు. జరిగిన సంఘటనపై ప్రకాశం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

● ● ● ● ● ● ● ● ● ● ● ●

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఎ.కొండూరు, జనవరి 3: మండలంలోని రామచంద్రాపురం గ్రామ శివారు అడవి ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు మెరుపదాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. కోమటికుంట గట్లు సమీపంలో మంగళవారం అర్ధరాత్రి పేకాట నిర్వహిస్తుండగా పోలీసులు మారువేషాలలో అడవి ప్రాంతంలోకి వెళ్ళి మెరుపుదాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి రూ.17,340 స్వాధీనం చేసుకుని అందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు.

నల్లబెల్లం తరలిస్తోన్న నిందితుల అరెస్టు

● అమోనియా, స్ఫటిక స్వాధీనం



పట్టుబడ్డ నిందితులతో ఎస్సై తులసీధర్

విస్సన్నపేట, జనవరి 3: విస్సన్నపేట మండలంలో నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం తరలిస్తున్న నిందితులను, వాటిని విక్రయించిన వారిని విస్సన్నపేట ఎస్సై తులసిధర్ అరెస్టు చేశారు. మంగళవారం రాత్రి పొద్దుపోయిన తరువాత విస్సన్నపేట అంబేద్కర్ సెంటర్ నుంచి ఎ.కొండూరు రోడ్డులో నల్లబెల్లాన్ని తరలిస్తున్న ఆటోను పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో 666 కిలోల బెల్లం, 37 బాక్సుల్లో ఆటోలో తరలిస్తున్నారని ఎస్సై తెలిపారు. దాంతో పాటు కొంత అమోనియా, స్ఫటికను కూడా తరలిస్తున్నారన్నారు. సుమారు రూ.35 వేలు విలువచేసే నల్లబెల్లంను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే వేరే కేసులో బుధవారం రాత్రి పొద్దుపోయిన తరువాత విస్సన్నపేట నుంచి తిరువూరు వెళ్ళే రోడ్డులో వికాస్ కళాశాల సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలపై 50 కిలోల చొప్పున రెండు బళ్ళపై రూ.5 వేలు విలువ చేసే 100 కిలోల నల్లబెల్లాన్ని, కొంత అమోనియా, స్ఫటిక బెల్లాన్ని తీసుకువెళుతుండగా కాపుకాసి పట్టుకున్నామని ఎస్సై తెలిపారు.

ఈ దాడిలో నల్లబెల్లం తరలిస్తోన్న బూక్యా కృష్ణమూర్తి, దారావతు పండు, అలాగే ఎ.కొండూరుకు చెందిన ఇద్దర్ని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారికి విస్సన్నపేటలో నల్లబెల్లం విక్రయించిన సాదు ఆనందరావు అనే వ్యాపారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరిని తిరువూరు కోర్టులో హాజరుపర్చామని ఎస్సై తెలిపారు.

రొయ్యూరులో బుసక తవ్వకాలను
అడ్డుకున్న ఎస్సీ సొసైటీ సభ్యులు

రొయ్యూరు(తోట్లవల్లూరు), జనవరి 3 : మండలంలోని రొయ్యూరు లంకలో దిలీప్ కంపెనీ చేపట్టిన బుసక తవ్వకాలను బుధవారం ఎస్సీ ఫీల్డు లేబర్ సొసైటీ సభ్యులు అడ్డుకుని ఆందోళనకు దిగారు. మాజీ సర్పంచ్ దాసరి సుందర్‌కుమార్ తదితరులు ఆందోళనకు దిగారు. దిలీప్ కంపెనీకి ఆరు ఎకరాలలో బుసక తవ్వకానికి అధికారులు అనుమతి ఇవ్వటంతో తవ్వకాలు చేపట్టారు. అయితే ఎస్సీ సొసైటీ భూముల్లో బుసక తవ్వకాలు జరుపుతున్నారని సుందర్‌కుమార్ ఆరోపిస్తూ సొసైటీ సభ్యులతో కలిసి ఆందోళన చేపట్టారు. దీంతో బుసక తవ్వకాలు నిలిచిపోవటంతో ఉయ్యూరు సీఐ కె.వి.వి.సత్యనారాయణ, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో రామ్‌కుమార్ వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. బుసక తవ్వకానికి అనుమతి ఇచ్చిన ఆరు ఎకరాలు పట్టా భూములని రికార్డులు చూపించారు. అయినా సంతృప్తి చెందకపోవటంతో తహసీల్దార్‌ని కలిసి సమస్యను వివరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. లారీలను అడ్డుకోవద్దని సూచించారు. దాంతో ఆందోళన విరమించారు.



తీవ్ర గాయాలైన మాణిక్యమ్మ, పుల్లారెడ్డి

కొట్లాటలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విస్సన్నపేట, జనవరి 3: కలగరలో బుధవారం గేదెలకు సంబంధించి జరిగిన గొడవలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై తులసిధర్ తెలిపారు. కలగరకు చెందిన కాసర పుల్లారెడ్డి, అతని తల్లి కాసర మాణిక్యమ్మ ఈ గొడవలో తీవ్రగాయాలవ్వగా వారిని 108లో తిరువూరు ఏరియాఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అన్నారు.

మహిళ ఆత్మహత్య

గుడివాడటౌన్, జనవరి 3 : ఉరేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై వన్‌టౌన్ ఎస్సై గౌతమ్‌కుమార్ బుధవారం కేసు నమోదు చేశారు. స్థానిక శ్రీరామపురంలో నివసిస్తున్న చలసాని లక్ష్మి (47) ప్రతిరోజూ మద్యం సేవిస్తుందని పోలీసులు చెప్పారు. మద్యం సేవించిన సమయంలో విచిత్ర చేష్టలు చేస్తుందన్నారు. ఈక్రమంలో బుధవారం మద్యం సేవించి చీరతో ఇంటిలో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్సై గౌతమ్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు



గాయపడ్డ వెంకటేశ్వరమ్మ, ఫణి

కైకలూరు, జనవరి 3: పామరు - దిగమర్రు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం కలిదిండి మండలం కాళ్ళపాలెం గ్రామానికి చెందిన కోటి కృష్ణార్జునరావు, తన భార్య వెంకటేశ్వరమ్మతో కైకలూరులో పనులు ముగించుకుని బైక్‌పై వెళుతున్నారు. కైకలూరు మండలం ఆటపాక హోలీక్రాస్ స్కూల్ వద్ద అదే గ్రామానికి చెందిన ఉప్పాల ఫణి, చిల్లిముంత సత్యనారాయణ మద్యం సేవించి బైక్‌పై వేగంగా వచ్చి వెనుక నుంచి వీరిని ఢీకొట్టారు. దీంతో వెంకటేశ్వరమ్మకు ఫణి, సత్యనారాయణలకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో రహదారి వెంబడి వెళుతున్న కైకలూరు రూరల్ ఎస్సై సీహెచ్ సతీష్‌కుమార్ ప్రమాద సంఘటన చూసి గాయాలైన వారిని తన జీపులో ఎక్కించుకుని కైకలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కైకలూరు టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి



బస్‌షెల్టర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన రంగారావు

ముసునూరు, జనవరి 3: ముసునూరు మండలం గోపవరం గ్రామంలోని బస్‌షెల్టర్‌లో ఒకవ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన సంఘటనపై ఎస్సై కె. శివనారాయణ బుధవారం కేసు నమోదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం లింగపాలెం మండలం ధర్మాజిగూడెం గ్రామానికి చెందిన బండి రంగారావు (32) నూజివీడు మండలం జంగంగూడెంకు చెందిన శివపార్వతిని వివాహం చేసుకుని అక్కడే జీవనం సాగిస్తున్నాడు. చెడు వ్యసనాలకు బానిసై నిత్యం ఇబ్బందులకు గురిచేసేవాడు. ఈనేపథ్యంలో భార్యతో గొడవపడి గత 20 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్ళి గోపవరంలో అతని సమీప బంధువు ఇంటివద్ద ఉంటూ చికెన్‌సెంటర్లో పనిచేస్తున్నాడు. మంగళవారం గ్రామంలో జరిగిన పెదకర్మ కార్యక్రమానికి వెళ్ళిన రంగారావు బుధవారం ఉదయం బస్‌షెల్టర్‌లో రక్తపు గాయాలతో విగతజీవుడిలా పడిఉన్నాడు. గ్రామస్థులు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళగా రంగారావు మృతి చెంది వున్నాడు. మృతుడికి తలపై బలమైన గాయంతో పాటు బస్‌షెల్టర్‌లో రక్తపు మరకలున్నాయని ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య శివపార్వతికి సమాచారం ఇచ్చారు. మృతుడికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య శివపార్వతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హత్యాయత్నం కేసులో ఏడుగురికి జైలు

మచిలీపట్నం-లీగల్, జనవరి 3 : హత్యాయత్నం కేసులో వాడపాలెంకు చెందిన కంఢ్ర భాస్కరరావు, మరో ఆరుగురికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి బి.కృష్ణవేణి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం బందరు మండలం వాడపాలెం శివారు సత్యనారాయణపురానికి చెందిన కంఢ్ర భాస్కర రావుకు ఇంతేటి వెంకటేశ్వరరావు మధ్య పంచాయతీ ఎన్నికల్లో గొడవలు జరిగాయి. వాటిని పురస్కరించుకుని 2013 ఫిబ్రవరి 9న కొత్త వాడపాలెం గ్రామంలోని చేలల్లో ఇంతేటి వెంకటేశ్వరరావు ఉండగా కంఢ్ర భాస్కరరావు, కంఢ్ర శివగణేష్, బొడ్డు లక్ష్మణరావు, శంకర్, కంఢ్ర రాము, వెన్నా శ్రీనివాసరావు, కంఢ్ర వెంకటేశ్వరరావులు దాడి చేసి గాయపర్చారు. గాయపడిన ఇంతేటి వెంకటేశ్వరరావు బందరు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. ప్రాసిక్యూషన్ తరపున 12 మంది సాక్షులను విచారించగా, కంఢ్ర భాస్కరరావు, కంఢ్ర వెంకటేశ్వరరావు అలియాస్ బసవయ్యలకు నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, పది వేలు జరిమానా, 324 సెక్షన్ కింద ఏడుగురికి రెండు సంవత్సరాల జైలుశిక్ష, 341 సెక్షన్ కింద రూ.500 జరిమానా, పై శిక్షలన్నీ ఏకకాలంలో అమలయ్యే విధంగా న్యాయమూర్తి కృష్ణవేణి తీర్పు చెప్పారు.

ఇద్దిరిపై జీవ హింస కేసు

ఎ.కొండూరు, జనవరి 3: పాత కొండూరు గ్రామంలో కోడిపందేలు వేస్తున్న ఇద్దరు వ్యక్తులపై జీవహింస చట్టం 11(1) చట్టాన్ని పెట్టినట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు. పాత కొం డూరుకు చెందిన సగ్గుర్తి వెంకటే శ్వరరావు, వేంపాడు ప్రభాకర్‌లు కోడి పందేలు నిర్వహిస్తూ పట్టుబడగా వారిపై జీవహింస చట్టాన్ని అమలుపరిచి నిందితులను కోర్టుకు పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుథియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగాంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123

31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



32. లైబిరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారద నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్ళు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదు లేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6 ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభా వం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

సినిమాలు

		సిరికృష్ణ	: ఒక్కక్షణం
		సిరి వెంకట్	: ఎంసీఏ
నటరాజ్	: 10	వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
రేవతి	: మళ్ళీరావా	రామ్‌శాంతి	: సీతరామునికోసం
మినీ రేవతి	: జూలియట్ లవరాఫ్ ఇడియట్	బృందావన్	: తొలిపరిచయం
వినాయక్	: టు కంట్రీస్	రామరాజు	: హలో

సంక్షిప్తం



మాట్లాడుతున్న వేదపండితులు విష్ణుభొట్ల సూర్యనారాయణ శర్మ

రమణమహర్షి బోధనలు ఆచరణీయం

మచిలీపట్నం-టౌన్, జనవరి 3 : భగవాన్ రమణ మహర్షి బోధనలు ఆచరణీయమని ఘనాపాఠి విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ అన్నారు. రమణ మహర్షి 138వ జయంతి సందర్భంగా రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అరుణాచల నామస్మరణ జరిగింది. రమణ మహర్షి చిత్రపటానికి పలువురు భక్తులు పూలమాలలు వేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మికవేత్త సూర్యనారాయణ శర్మ మాట్లాడుతూ అరుణాచలాన్ని ఒక గొప్ప జ్ఞాన కేంద్రంగా గుర్తించారన్నారు. రమణ మహర్షి గురుబోధ, గురుతత్వాలను ఈసందర్భంగా సూర్యనారాయణశర్మ వివరించారు. మానవులు ఒక్కసారైనా అరుణాచలాన్ని సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కొల్లిపర నాగేశ్వరప్రసాద్, ఎ.వి.ఆర్.రాజు, పవన్‌కుమార్, పి.వి.ఫణికుమార్, ఆలయ మేనేజర్ టి.వి.వి .మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, తదితరులు

సంక్షేమం అందించేందుకే జన్మభూమి

మచిలీపట్నం- రూరల్, జనవరి 3 : ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 5 విడత జన్మభూమి నిర్వహిస్తుందని ఎంపీపీ కాగిత వెంక టేశ్వరరావు అన్నారు. మండల పరిధిలో వరుసగా రెండో రోజు నిర్వహించిన కెపిటిపాలెంలో ఆయన మాట్లాడారు. వాడపాలెం, తుమ్మల చెరువు, నెలకుర్రులో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో గత 4 విడత జన్మభూమి కార్యక్రమంలో అర్జీ చేసిన దారఖాస్తుదారులు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని తమ గోడు చెప్పుకోవడాని ప్రజాప్రతినిధులు కాన రావడం లేదని పెదవి విరిచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కుంచే నాని, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్కూళ్లకు కార్పొరేట్ లుక్

చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్, జనవరి 3 : పట్టణంలోని మునిసిపల్ స్కూళ్ళను డబ్బా స్కూళ్ళుగా పిలిచేవారని, ఈ పాఠశాలలకు కార్పొరేట్ లుక్ కల్పిస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు.

5వ వార్డులో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో చైర్మన్ పాల్గొని ప్రసంగించారు. పాఠశాలలకు బెల్ సహకారంతో రూ.50 లక్షల ఫర్నీచర్ అందించామన్నారు. ఈవారంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో వెయ్యి బెంచీలను సమకూర్చామన్నారు. పట్టణంలో గ్రీనరీని అభివృద్ధి చేశామన్నారు. పాండురంగస్వామి ఉత్సవాలను గత నాలుగేళ్ళుగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం 2200 ఎన్టీఆర్ ఇళ్ళు మంజూరు చేసిందన్నారు. తాజాగా 6400 జీ+3 ఇళ్ళు నిర్మించేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల ప్రకారం సీఎం చంద్రబాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి కాపులకు రుణాలు అందిస్తున్నారన్నారు. తన వార్డులో రెండు కోట్ల వ్యయంతో ఒక తాగునీటి రిజర్వాయరును నిర్మిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కొనకళ్ళ బుల్లయ్య, చిలంకుర్తి తాతయ్య, బచ్చుల అనీల్‌కుమార్, కొట్టె వెంకట్రావు, శ్రీధర్, డాక్టర్ పి.వి .రమేష్‌కుమార్, ఇలియాస్‌పాషా, షేక్ అమీర్, అబ్దుల్ అజీం, కమిషనర్ జస్వంతరావు, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండపల్లి పాండు రంగారావు, పాండురంగస్వామి ఆలయ అర్చకుడు టేకి గంగాధరం, రిటైర్డు వ్యాయామ ఉపాధ్యాయుడు నడికోట నాగేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. బాలింతలకు సామూ హిక సీమంతాలు నిర్వహించారు. 5, 6, 7, 8 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్, తదితరులు



చల్లరాస్తా సెంటర్‌లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

సావిత్రి బాయి పూలే సేవలు ఆదర్శనీయం

మచిలీపట్నం- రూరల్, జనవరి 3 : సావిత్రి బాయి పూలే సేవలు ఆదర్శనీయమని సామాజిక కార్యకర్త మైనంపూడిసాయిబాబా అన్నారు. స్థానిక చల్లరాస్తా సెంటర్‌లో బుధవారం సావిత్రి బాయి పూలే 186 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాయిబాబు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే చేసిన సేవలు గర్వకారణమని పలువురు వక్తలు ప్రసంగించారు. సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈకార్యక్రమంలో దోవారి ధనలక్ష్మీ, వీర్ల అంజనాదేవి, పద్మావతి, అయూబ్‌బేగ్, దూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, షేక్ మౌలాలి, నరహరిశెట్టి ప్రసాద్, ఆరిఫ్ పాషా, సూరిశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలు నెరవేర్చాలి

మచిలీపట్నం-టౌన్, జనవరి 3 : సావిత్రిబాయి పూలే ఆశయాశయాల మేరకు బాలికల విద్యకు టీచర్లు తగిన ప్రాధాన్యత కల్పించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చేబ్రోలు శరత్ చంద్ర అన్నారు. స్థానిక బస్టాండు సెంటర్‌లోని బీజేపీ కార్యాలయంలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మట్టా రాజేష్, బి.రవికుమార్, కొనకళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు శరత్ చంద్ర, రవికుమార్ తదితరులు

ఉచిత హోమియో వైద్య శిబిరం

మచిలీపట్నం- రూరల్, జనవరి 3 : స్థానిక 12 వార్డులో పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ దేవేంద్ర కుమార్ ఉషా హోమియో క్లినిక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, వార్డు ప్రజలు పరీక్షలు చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లోగిశెట్టి వెంకటస్వామి, జన్మభూమి కమిటీ సభ్యులు, మునిసిపల్ సభ్యులు పి.శ్రీనివాస్, దేవి, ప్రశాంతి, జయచంద్రకళాశాల ప్రిన్సిపల్ మాలతిరేఖ, అధ్యాపకులు క్రిష్ణ, హిమాలినిదేవి, మేరికృపాబాయి, ఎన్.ఎస్.ఎస్.కో- ఆర్డినేటర్ కె.రాజామాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

క్యాటరింగ్‌కు రుణాలు అందజేయండి

మచిలీపట్నం-టౌన్, జనవరి 3 : క్యాటరింగ్ సంస్థలకు రుణాలు ఇప్పించాలని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూరికి క్యాటరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డపాటి వెంకట కుటుంబరావు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పి.వి.ఫణికుమార్, గాదె శ్రీనివాసరావు, చోడవరపు ప్రసూన తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సంకు సురేంద్రరావు తదితరులు

పిల్లల అంధత్వ నివారణకు కృషి

• డాక్టర్ సురేంద్రరావు

మచిలీపట్నం-టౌన్, జనవరి 3 : పిల్లల్లో అంధత్వం పెరుగుతోందని దీనిని దృష్టిలో ఉంచుకుని వివిధ దేశాల్లో నేత్ర వైద్యశాలలు నిర్మిస్తున్నామని గ్లోబల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (జీపీవో) డైరెక్టర్, ప్రవాసాంధ్రుడు డాక్టర్ సంకు సురేంద్రరావు అన్నారు. స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాల రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన గౌతమి నేత్ర వైద్యశాలను బుధవారం డా. సురేంద్రరావు ప్రారంభించారు. ఈ వైద్యశాలకు శిష్టా రామమోహనరావు, నాగమణి దంపతులు దాదాపు కోటి రూపాయల ఇంటిని దానం చేశారు. ఈసందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ సంస్థ జీపీవో ఆధ్వర్యంలో ఇరాన్, ఇరాక్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, సౌత్ ఆఫ్రికాల్లో నేత్రవైద్యశాలలు స్థాపించామన్నారు. ఈ గౌతమి నేత్ర వైద్యశాలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. రాజమండ్రి గౌతమి నేత్రాలయ కార్యదర్శి వి.వి.కుమార్ మాట్లాడుతూ, బందరులో అతివిలువైన రిటేకం పరికరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ పరికరం ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రిలో మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, డా. జానకి, డాక్టర్ హనుమంతరావు, డా. శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ బి.శ్రీనివాసాచార్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం హిందూ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులకు అవగాహనా సదస్సు జరిగింది. కాగా, ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్య బృందంతో పాటు రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణసింగ్, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టిబాలాజీ, గద్దం రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	172
చికెన్ స్కిన్‌లెస్	182

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్ స్కిన్‌లెస్	178

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,05,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.85

సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి



శ్రీనివాస్‌ను సత్కరించి చిత్రపటం అందజేస్తున్న ప్రిన్సిపాల్ కార్తికేయ

లంకపల్లి (ఘంటసాల): సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్కిటిక్ వాకా శ్రీనివాసరావు (యూఎస్‌ఏ) పేర్కొన్నారు. లంకపల్లిలో ఉన్న శ్రీ సన్‌ఫ్లవర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం కంప్యూటర్ ఇంజనీర్లకు ఉద్యోగ అవకాశాలు - ఉజ్వల భవిష్యత్ అనే అంశంపై సాంకేతిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాకా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కంప్యూటర్ ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. కంప్యూటర్ విద్యనభ్యసించిన వారు దేశవిదేశాల్లో మంచి ఉన్నత స్థానంలో స్థిరపడ్డారన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కూడా పూర్తిస్థాయిలో టెక్నాలజీపై ఆధారపడి ఉండటంతో కంప్యూటర్ రంగానికి ఎనలేని ప్రాధాన్యత వచ్చిందన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి మంచి గ్రేడ్‌తో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పోడింగ్ ప్రాముఖ్యతను, వివిధ కంప్యూటర్ల లాంగ్వేజస్ గురించి వివరించారు. కంప్యూటర్ విద్యనభ్యసిస్తున్న చివరి సంవత్సరం విద్యార్థులు ప్రాజెక్టు వర్క్స్ ఎలా చేయాలనే విషయాలను కూడా ఆయన వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కార్తికేయ శ్రీనివాస్‌ను దుశ్శాలువాతో సత్కరించి వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పవన్ పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకున్న డీసీపీ


స్వామి చిత్రపటం, ప్రసాదాలు డీసీపీకి అందిస్తున్న ఈవో శారదాకుమారి

మోపిదేవి, జనవరి 3 : విజయవాడ పట్టణ పోలీసు డీసీపీ జె.బ్రహ్మానందరెడ్డి కుటుంబసమేతంగా బుధవారం సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ప్రధాన అర్చకులు బుద్ధ పవన్‌కుమార శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి ఆయనను సత్కరించారు. ఈవో ఎం.శారదాకుమారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

శ్రీకాకుళేశ్వరస్వామికి లక్ష తులసి పూజ నేడు

శ్రీకాకుళం (ఘంటసాల), జనవరి 3 : హేవళంబి నామసంవత్సరం పుష్యబహుళ తదియను పురస్కరించుకుని గురువారం శ్రీకాకుళేశ్వరస్వామి దేవాలయంలో స్వామికి లక్ష తులసీ పూజ, అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవాలయ పండితులు అగ్నిహోత్రం భాస్కరాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలతోపాటు పాలాభిషేకాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం దేవాలయంలో పుష్పయాగోత్సవం, తులసీ పూజ, కుంకుమార్చన, లక్ష్మీనరసింహ సుదర్శన పాండరీక యజ్ఞం, శాంతి కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు.


శ్రీకాకుళేశ్వరస్వామికి పాలాభిషేకం

బాస్కెట్‌బాల్ విజేతలు ఎస్‌ఆర్‌ఆర్, కుమార్ పాఠశాలలు


సెంట్రల్‌జోన్ జూనియర్స్ బాస్కెట్‌బాల్ విజేత ఎస్.ఆర్.ఆర్ బాలుర పాఠశాల జట్టుతో నిర్వాహకులు

నూజివీడు టౌన్, జనవరి 3: సెంట్రల్‌జోన్ బాస్కెట్‌బాల్ క్రీడాపోటీల విజేతగా నూజివీడు ఎస్.ఆర్.ఆర్ బాలుర పాఠశాల, కుమార్ పాఠశాలలు నిలిచాయి. బుధవారం నూజివీడు విక్టోరియా టౌన్‌హాల్ బాస్కెట్‌బాల్ క్రీడాప్రాంగణంలో 81వ గ్రిగ్‌మెమోరియల్ సెంట్రల్‌జోన్ జూనియర్, సీనియర్ విభాగాల్లో బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వహించగా సీనియర్స్ విభాగంలో ఏడు జట్లు, జూనియర్ విభాగంలో ఆరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. చివరికి సీనియర్స్, జూనియర్స్ విభాగాలు రెండింటిలోనూ కుమార్, ఎస్.ఆర్.ఆర్ జిల్లా పరిషత్‌పాఠశాలలు ఫైనల్స్‌కు చేరుకోగా, సీనియర్స్ విభాగంలో ఎస్.ఆర్.ఆర్, కుమార్ పాఠశాలల జట్లు నువ్వా నేనా అనేలా హోరాహోరీగా తలపడ్డాయి. ఈ సందర్భంగా ఎస్.ఆర్.ఆర్ పాఠశాలపై కుమార్ 30-31 స్కోరుతో విజయం సాధించగా, జూనియర్స్ విభాగంలో ఏకపక్షంగా సాగిన పోటీలో కుమార్ పాఠశాలపై ఎస్.ఆర్.ఆర్ 8-35 స్కోరుతో విజయం సాధించింది.

కరాటేలో రవీంద్రభారతి విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న ఏఎస్పీ సాయికృష్ణ, ప్రిన్సిపల్

మచిలీపట్నం - రూరల్ , జనవరి 3: స్థానిక సుకర్లబాద్‌లోని నెల్లూరు రవీంద్రభారతి విద్యార్థులు నిడదవోలు నిర్వహించిన 9వ అంతర్జాతీయ గోజుర్యో కరాటే చాంపియన్ షిప్-2017లో అద్భుత ప్రతిభ కనబరిచారు. బంగారు పతకాలు సాంధించిన శ్రీరామ్, యుగంధర్,ఈశ్వర్, వెండి పతకాలు సాధించిన యశస్వి, చైతన్య, కటా విభాగంలో కాంస్య పతకాలు సాధించిన ఈశ్వర్, దుర్గా ఆదిత్య, యశస్విలను పాఠశాలలో బుధవారం జరిగిన అభినందన సభలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎస్.సాయికృష్ణ అభినందించారు. క్రమశిక్షణతో నేర్చుకుని మరింతగా రాణించాలని విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందజేసి సూచనలు చేశారు. ప్రిన్సిపల్ తులసీ మహాలక్ష్మి, శివారెడ్డి, మహేశ్, శ్రీకాంత్, సుబ్బలక్ష్మి సత్య చిత్ర, తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఏపీఎం సస్పెన్షన్

విధులకు గైర్హాజరు పట్ల చర్యలు

మచిలీపట్నం - రూరల్, జనవరి 3: విధులకు గైర్హాజరైన పట్టణ వెలుగు ఏపీఎంను రాజేష్ సస్పెండ్ అయ్యారు. ఇటీవల మండలంలో డ్వాక్రా మహిళలను ఎంపిక చేసే కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేయకపోవడంతో పాటు డిసెంబరు 30న విధులకు గైర్హాజరు అయినందుకు డ్వామా పీడీ చంద్రశేఖర్‌రాజు, కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్పసెండ్ చేశారు. చల్లపల్లి ఏరియా కో-ఆర్డినేటర్ పి.కనకరావును మచిలీపట్నం వెలుగు ఏపీఎం స్థానాన్ని చార్జి తీసుకోవాలని ఆదేశించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావ లోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సాంకేతిక పరిజ్ఞానంతోనే రాణింపు

▸▸ సిస్టా 2 కె 18 జాతీయ స్థాయి సదస్సును ప్రారంభించిన ప్రొఫెసర్ గుప్తా





పవర్‌పాయింట్ ప్రజంటేషన్స్ ఇస్తున్న విద్యార్థి, పోస్టర్ ప్రజంటేషన్స్ ఇస్తున్న విద్యార్థినులు

మచిలీపట్నం-టౌన్, జనవరి 3 : కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటే చక్కగా రాణించగలుగుతారని నందమూరు వాసవీ ఇంజనీరింగ్ కళాశాల సీఈసీ విభాగ అధిపతి ప్రొఫెసర్ గుప్తా అన్నారు. స్థానిక ఎస్‌విహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో సిస్టా 2 కె 18 జాతీయ స్థాయి సదస్సును బుధవారం ప్రొఫెసర్ గుప్తా ప్రారంభించి ప్రసంగించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రస్తుత ఫోటో ప్రపంచంలో తమ రంగంలో నైపుణ్యాలను సాధించాలని, నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, సీఈసీ విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు రూపొందిస్తున్న అప్లికేషన్స్ (యాప్స్) ప్రభుత్వం వినియోగిస్తోందన్నారు. సీఎస్ఈ విభాగ అధిపతి ఎల్.చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ, గత ఏడాది జరిగిన సదస్సు కన్నా ఈ ఏడాది సదస్సుకు ఎక్కువ స్పందన వచ్చిందన్నారు. వివిధ కళాశాలల నుంచి 50 పరిశోధనా పత్రాలు, 30 పోస్టర్లను ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో సీఈసీ విభాగానికి చెందిన మైత్రేయ తదితరులు పాల్గొన్నారు.

ఈ సదస్సులో ప్రదర్శించిన నందమూరు ఎస్‌విఐఇటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పి.మౌనిక, ఎన్.హేమలత, డి.మణికంఠ, సిహెచ్.సౌజన్య, కె.సత్య, శ్రీవల్లి చందన, భార్గవి, మహిత, భవిష్య, డి.మణికంఠ, భానుప్రకాష్‌లు బహుమతులు గెల్చుకున్నారు. గుడివాడ ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బి.నాగసాయి గణేష్, జి.రాధాకృష్ణ, రాకేష్, బి.దుర్గాప్రసాద్, టి.ఈశ్వర సుమంత, కళాధరలు బహుమతులు సాధించారు. గుడ్లవల్లేరు కళాశాల విద్యార్థి జయప్రియ, బందరు ఎస్‌విహెచ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జీవన సత్యసాయి, టి.గాయిత్రి, శ్రీవల్లి చందన, భార్గవి, సరస్వతి సుప్రియలు బహుమతులందుకున్నారు.

పడవల పోటీలకు విస్తృత ప్రచారం

నాగాయలంక, జనవరి 3 : ఈ నెల 13, 14 తేదీల్లో నాగాయలంకలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి దివిసీమ సంప్రదాయ పడవల పోటీలకు నిర్వాహకులు ప్రచార కార్యక్రమాన్ని విస్తృతం చేశారు. ఇప్పటికే పర్యాటకశాఖ తీర ప్రాంత జిల్లాలోని గ్రామాల్లో గోడపత్రికలను అంటించి ప్రచారాన్ని నిర్వహించింది. తాజాగా నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు సెంటర్లలో భారీ బెలూన్లను పర్యాటకశాఖ ఏర్పాటు చేయటంతో పడవల పోటీల పట్ల ప్రేక్షకుల్లో ఉత్కంఠ పెరుగుతోంది.



నాగాయలంక సెంటర్‌లో భారీ బెలూన్

జగ్గయ్యపేట ప్రాంతం పర్యాటక హబ్‌గా రూపుదిద్దుకోనుంది. దశాబ్దాల కాలంగా పర్యాటక కేంద్రంగా గుర్తించాలని ప్రతిపాదనలు చేసినా అవి కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.12 కోట్ల నిధులు మంజూరు చేయగా పనులు ప్రారంభమయ్యాయి.



రెస్టారెంట్ ఏర్పాటుకు తీసిన పునాదులు

పర్యాటక హబ్‌గా ముక్త్యాల

▸▸ రూ.1.12 కోట్ల నిధులతో పనులు ప్రారంభం

జగ్గయ్యపేటరూరల్, జనవరి 3: రాష్ట్ర విభజన నేపథ్యంలో అధికారం చేపట్టిన టీడీపీ ప్రభుత్వం జల రవాణాపై దృష్టి సారించడంతో జగ్గయ్యపేట ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందేలాగా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకున్నారు. ముక్త్యాల కేంద్రంగా పర్యాటక హబ్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినా స్థలా భావంతో కొంత కాలయాపన జరిగింది. ఈ నేపథ్యంలో ముక్త్యాల రాజా కుటుంబీకులు సమస్యను గుర్తించి పవిత్ర కృష్ణానది ఉత్తర వాహిని క్షేత్రానికి అభిముఖంగా ఉన్న లక్షలాది రూపాయల విలువైన భూమిని పర్యాటక కేంద్రం కోసం ప్రభుత్వానికి ఉచితంగా అందజేశారు. రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రూ.1.12 కోట్ల నిధులతో పనులు ప్రారంభమయ్యాయి. ఫెన్సింగ్, రిసార్ట్స్, రెస్టారెంట్ పనులు ప్రారంభమయ్యాయి. ఈఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ, నేలను చదును చేయడంతో పాటు సుందరీకణ పనులు త్వరలో చేపడతామని తెలిపారు. ప్రస్తుతానికి రెండు చిన్న బోట్లు నదిలో విహారానికి ఏర్పాటు చేస్తామని చెప్పారు. రిసార్ట్స్ పూర్తయిన అనంతరం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గుర్తించిన ప్రాంతాలలో మిగిలిన ఏర్పాట్లు కూడా చేస్తామని చెప్పారు. చూడదగ్గ ప్రదేశాలుగా కృష్ణానది ఉత్తర వాహిని, కోటి లింగ హరిహర మహా క్షేత్రం, జగ్గయ్యపేట పట్టణంలో ధనంబోడు, ఊర చెరువులో బుద్ధుడి విగ్రహం, వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, తిరుమలగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం, పెనుగంచిప్రోలు లక్ష్మీతిరుపతమ్మ ఆలయం, పులిచింతల ప్రాజెక్ట్ పర్యాటకంగా అందుబాటులో ఉన్నాయి.



పర్యాటక కేంద్రానికి ఫెన్సింగ్ ఏర్పాటు

వేదాద్రిలో సిద్ధమవుతున్న పీఆర్ అతిథి గృహం

మండలంలోని వేదాద్రి గ్రామంలో రూ.1.25 కోట్లతో నిర్మిస్తున్న అతిథి గృహ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. కృష్ణాపుష్కరాల సందర్భంగా ఈ ప్రాంతంలో అతిథి గృహం నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే నిధులు మంజూరు చేశారు. త్వరలోనే భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది.



తగ్గిన మినుము సాగు

▸▸ ధర తగ్గడం, తెగుళ్ల నేపథ్యం

▸▸ దాళ్వాలో వరి, మొక్కజొన్న వైపు రైతుల చూపు

పమిడిముక్కల, జనవరి 1: మినుము పైరు సాగుపై రైతుల అనాసక్తి చూపుతున్నారు. ధర లేకపోవటంతో రబీలో మినుము సాగు విస్తీర్ణం తగ్గగా, చెరకు, మొక్కజొన్న, దాళ్వా వరి పైర్లపై రైతులు మొగ్గుచూపుతున్నారు. మండలంలో ఈ ఏడాది 18 వేల 500 ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగు చేసారు. సాధారణంగా ఆరుతడి పైరుగా రైతులు మినుమును సాగు చేస్తారు. ఎకరాకు 5 నుంచి 8 బస్తాల వరకు దిగుబడి వస్తుంది. గత ఏడాది మినుము పైరు తెగుళ్లకు గురై అతి తక్కువ దిగుబడి వచ్చింది. పండిన ఒకటి రెండు బస్తాలకు కూడా తగిన మద్దతు ధర లేదు. బస్తా నాలుగు వేలకు మించి కొనుగోలు చేయకపోవటంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారు. గత రెండేళ్ల నాటి మినుములు కూడా మండలంలోని పలువురు రైతుల వద్ద నిల్వ ఉన్నాయి. రెండు సంవత్సరాల నాడు మినుము పంట మంచి దిగుబడి వచ్చింది. ధర కూడా భారీగా పెరిగింది. బస్తా రూ. 12వేలకు పైగా ధర పలకటంతో కొందరు రైతులు తమ దగ్గర ఉన్న మినుము పంటను అమ్ముకొన్నారు. అయితే ఇంకా ధర పెరుగుతుందని కొందరు రైతులు మినుములు అమ్మకుండా నిల్వ ఉంచారు. ఆ తర్వాత ఒక్కసారిగా ధరపడిపోయింది. బస్తా 5వేల నుంచి నాలుగు వేలకు దిగిపోవటంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూసారు. గత సంవత్సరం మినుము దిగుబడి తక్కువగా ఉన్నా ధర మాత్రం పెరగలేదు.



కొనుగోలు దారులు మినుములు కొనకపోవటంతో చిన్నా, సన్నకారు రైతులు అయిన కాడికి అమ్ముకుని పంటకోసం చేసిన అప్పులు పూర్తిగా తీర్చలేని నిస్సహాయ పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మినుము పైరుపై రైతులకు నమ్మకం పోయింది.

ప్రస్తుతం బస్తా రూ. 3,500 రేటు మాత్రమే పలుకుతోంది. అంతకు మించి వ్యాపారులు కొనుగోలు చేయటం లేదు. ఈ నేపథ్యంలో పలువురు రైతులు చెరకు, మొక్కజొన్న, దాళ్వా వరి సాగుపై దృష్టి సారించారు. చోరగుడి, కృష్ణాపురం, పమిడిముక్కల, హనుమంతపురం, కపిలేశ్వరపురం, మంటాడ తదితర గ్రామాల్లో చెరకు, దాళ్వా వరి సాగుకు ఉపక్రమిస్తున్నారు.

శ్రీరంగపురం, లంకపల్లి, కూడేరు, ఐనపూరు, చోరగుడి, గుర్రాలంక తదితర గ్రామాల్లో కొందరు రైతులు మొక్కజొన్న వేస్తున్నారు. అయితే ఈ సంవత్సరం మినుము పైరు ఇప్పటి వరకు తెగుళ్ల లేకుండా ఎదుగుతోంది. గత ఏడాది పరిస్థితి ఏర్పడకుంటే మంచి దిగుబడిని సాధించవచ్చని రైతులు భావిస్తున్నారు.

హాస్య చిత్రాలకు అధిక ఆదరణ

›› సినీ హాస్య నటుడు కిషోర్‌దాస్



పుట్టగుంట సతీష్‌కుమార్ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతున్న హాస్యనటుడు కిషోర్‌దాస్

హనుమాన్‌జంక్షన్, జనవరి 3: తెలుగుచిత్ర పరిశ్రమకు హాస్యనటులే పట్టుకొమ్మలని సినీ హాస్యనటుడు కిషోర్‌దాస్ అన్నారు. బుధవారం ఉదయం హనుమాన్ జంక్షన్‌లోని పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ కార్యాలయానికి వచ్చిన కిషోర్‌దాస్ విలేకర్లతో మాట్లాడారు. నేటితరం చిత్రాల్లో హాస్యరస ప్రధానమైన చిత్రాలకే ప్రజల నుంచి ఎక్కువ ఆదరణ లభిస్తోందన్నారు. ప్రజల జీవనవిధానం గణనీయంగా మారిపోయిందని, సినిమాకి వెళితే కాస్త ఆనందం పొందేలా ఉండే సినిమాలనే ప్రజలు చూస్తున్నారన్నారు. ఏడ్పులు, బాధలు, కష్టాలు కలిగిన కథలతో వచ్చిన సినిమాలకు గతంలో ఆదరణ ఉండేదని, కాని ఇప్పుడు హాస్యమేప్రధానంగా ఉండే చిత్రాలనే ప్రజలు చూస్తున్నారన్నారు. తెలుగుచిత్ర రంగంలో హాస్యనటులకు కొదువ లేదని, ఎవరికి వారే ఒకరికి మించి ఒకరు తమ నటనా కౌసల్యంతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారన్నారు.

విజయలక్ష్మికి సావిత్రి బాయి పూలే అవార్డు

మచిలీపట్నం- రూరల్ , జనవరి 3: విశాఖపట్నంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో బుధవారం విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా మచిలీపట్నం మండలానికి చెందిన హెచ్‌ఎం బొప్పన విజయలక్ష్మికి సావిత్రి బాయి పూలే అవార్డు ప్రదానం చేశారు. విజయలక్ష్మి మండలంలోని సుల్తానగరం ఎంపీయూపీఎస్ పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాలలో మౌలిక, భౌతిక వసతులు, నాణ్యమైన విద్యతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు.ఈ అవార్డుతోపాటు పదివేలు నగదు, గోల్డ్ మెడల్, ట్యాబ్‌ను అందించారని ఆమె పేర్కొన్నారు. గతంలో మదర్‌థెరిస్సా, ఇందిర ప్రియదర్శిని తదితర అవార్డులను అందుకున్నట్లు తెలిపారు.



విశాఖపట్నంలో మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి సావిత్రి బాయి పూలే అవార్డు అందుకుంటున్న బి.విజయలక్ష్మి

బాల్‌బ్యాడ్మింటన్‌లో హిందూ కళాశాల క్రీడాకారుల ప్రతిభ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ ఉషారాణి

మచిలీపట్నం-టౌన్ , జనవరి 3 : కృష్ణా విశ్వవిద్యాలయం బాల్ బ్యాడ్మింటన్ అంతర్ కళాశాలల పోటీల్లో బందరు హిందూ కళాశాల క్రీడాకారులు ప్రథమ బహుమతి గెల్చుకున్నారు. జగ్గయ్యపేటలో జరిగిన ఈ పోటీల్లో బందరు హిందూ కళాశాల విద్యార్థులు ముగ్గురు తమ ప్రతిభను ప్రదర్శించి కడపలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ముగ్గురు క్రీడాకారులు ఫరీద్‌బాబా, సయ్యద్ అస్వర్, డి.సాయిని ప్రిన్సిపాల్ డాక్టర్ వెలగపూడి ఉషారాణి ప్రశంసించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఐసాక్, కె.వెంకటేశ్వరరావు, ఎల్.దుర్గారావులను అభినందించారు.

పరిసరాల పరిశుభ్రతతో గ్రామాలు ఆరోగ్యకరం

మచిలీపట్నం- రూరల్, జనవరి 3: పరిసరాల పరిశుభ్రతతో గ్రామాలు ఆరోగ్యకరంగా వుంటాయని భోగిరెడ్డిపల్లి సర్పంచి తమ్మన వెంకటప్రభావతి అన్నారు. మండల పరిధిలోని భోగిరెడ్డిపల్లిలో బుధవారం మూడో రోజు జరిగిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామంలోని శివాలయ వీధులు, రోడ్ల ఇరువైపుల చెత్త, చెతాదారాలను గ్రామస్థులు పరిశుభ్రం చేశారు.



శిథిల భవనాలు

● యజమానులకు నోటీసులు



రాజుపేటలో శిథిలావస్థలో డాబా



మచిలీపట్నం-టౌన్ , జనవరి 3 : పట్టణంలో పాతకాలం నాటి భవనాలు శిథిలమై ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నాయి. కాలం చెల్లిన ఈభవనాల్లో అద్దె కుంటున్న పేదలు బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారు. శతాబ్దం కిందట నిర్మించిన పెంకుటిళ్ళు ఉన్నాయి. కలప చెదలు పట్టిపోయి ఏ క్షణాన కూలుతాయో తెలియని దుస్థితిలో ఉన్న భవనాలు ఉన్నాయి. పట్టణంలో దాదాపు 80 పాతకాలంనాటి భవనాలు ఉన్నాయి. వీటి యజమానులకు టౌన్‌ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇలాంటి ఇళ్ళకు తాళాలు వేయకపోతే సివిల్ చర్యలు తీసుకుంటామని అధికారులు నోటీసులు జారీ చేశారు.

చెమ్మనగిరిపేట ఐదు రోడ్ల సెంటర్ నుంచి బీఎస్ఎన్ఎల్ కార్యాలయానికి వెళ్ళే దారిలో పెంకుటిల్లు దుస్థితి

రైతుబజార్ ధరలు



టమాటో 10.00, వంగ 19.00 బెండ 24.00, పచ్చిమిర్చి 20.00, కాకర 21.00, బీర 26.00, క్యాబేజి 12.00, క్యారెట్ 40.00, దొండ 15.00, బంగాళాదుంప 13.00, ఉల్లి పాయలు 39.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 20.00, సొర 10, పొట్ల 13, అరటి 6, చిక్కుడుకాయలు 26, చామ 30.00, మునగ 10, ఆకుకూరలు కట్ట 2.00, కంద 26.00, బీట్‌రూట్ 36.00, కీరదోస 14.00, బీన్స్ 40.00, కాప్సికం 44.00, అల చంద 34.00, విడిగోంగూర కేజి 40.00, చిలకడదుంప 24.00, నిమ్మకాయలు 12.00, బొప్పాయి 20.00, కొత్తిమీర 6, పొదీనా 9, మామిడి 10, కొబ్బరికాయలు 20, అల్లం కేజి 34.00, వెల్లుల్లి కేజి 48.00, ముల్లంగి 7.00

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 3 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 3 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 3 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 3 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

విద్యార్థుల రక్తదానం

బంటుమిల్లి, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. మచిలీపట్నం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ మెడికల్ ఆఫీసర్ రమణ, విష్ణుమూర్తి, ప్రిన్సిపాల్ శ్రీలత, విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూనపరెడ్డి సాయిబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చెరకు వంగడాలను పరిశీలిస్తున్న కేసీపీ డీజీఎం రామ్మోహనరావు

అధిక దిగుబడులే లక్ష్యం

మోపిదేవి, జనవరి 3: నూతన వంగడాలతో అత్యుత్తమమైన దిగుబడులు సాధించటమే లక్ష్యంగా కేసీపీ సంస్థ కృషి చేస్తున్నట్లు కేసీపీ డీజీఎం ఎం.రామ్మోహనరావు చెప్పారు. బుధవారం స్థానిక కేసీపీ వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ 2016-17లో లక్ష్మీపురం కేసీపీలో లక్షా 41వేల టన్నుల చెరకు గానుగ ఆడగా, 8.12 శాతం రికవరీ సాధించినట్లు చెప్పారు. 2017-18లో లక్షా 75 వేల టన్నులు క్రషింగ్ చేస్తున్నామని, 9 శాతం రికవరీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో ఎకరాకు 50 టన్నులకుపైగా దిగుబడులు సాధించే దిశగా రైతులకు పలు సూచనలు చేస్తున్నట్లు చెప్పారు. పదిశాతం చెరకు రికవరీ సాధించేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. దుక్కిలో ట్రైకోడెర్మా విరిడి వంటి ఎరువులు వేయటంతోపాటు కలుపు నివారణపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.



డీసీసీ కార్యాలయంలో ఉద్యమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, మతీన్ తదితరులు

పోలవరం కోసం సామూహిక ధర్నా10న

మచిలీపట్నం - టౌన్, జనవరి 3 : పోలవరం ప్రాజెక్టును 2019 నాటికి పూర్తిచేయాలంటూ ఈ నెల 10న పోలవరం ప్రాజెక్టు వద్ద సామూహిక ధర్నా నిర్వహించనున్నట్టు బందరు నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు రామిశెట్టి ప్రసాద్ అన్నారు. డీసీసీ కార్యాలయం వద్ద బుధవారం ఉద్యమ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. తూర్పు గోదావరి ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు 7వ తేదీ నుంచి పాదయాత్ర నిర్వహిస్తారన్నారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ మతీన్, అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధే ధ్యేయం

అవనిగడ్డ: గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధ వారం ఆయన తన కార్యాలయంలో గిరిజన హక్కుల సంక్షేమ సమితి -2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంత రం మండలి మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగపర్చుకోవాలన్నారు. గిరిజను లకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గిరిజన హక్కుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కందుల పవన్, కార్యదర్శి కుంబా లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు దేవరకొండ వసంత్, మండవ బాలవర్ధిరావు, చల్లపల్లి సర్పంచ్ కట్టా పద్మావతి, కందుల రాధాకృష్ణ, ఆదిశేషు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి కమిటీని కొనసాగించండి

చల్లపల్లి, జనవరి 3 : పురిటిగడ్డ గ్రామ జన్మభూమి కమిటీని కొనసాగించాలని కోరుతూ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. జన్మభూమి కమిటీల మార్పుల నేపథ్యంలో సర్పంచ్ పరుచూరి సురేష్ అధ్యక్షతన బుధవారం పంచాయతీ సమావేశం నిర్వహించారు. జన్మభూమి కమిటీలో ఏవిధమైన వివాదాలు లేనందున గత కమిటీనే యథాతథంగా కొనసాగించాలని కోరుతూ తీర్మానించారు. అనంతరం తీర్మానం నకళ్లను, వినతిపత్రాన్ని మండల ప్రత్యేకాధికారి పి.సురేష్, ఎండీవో పి.వెంకటేశ్వరరావులకు అందజేశారు. పలువురు వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



దేవునితోటలో హెల్పింగ్ స్పాట్ ఆర్గనైజేషన్ 3వ వార్షికోత్సవంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని

పేదలకు సేవ చేయడం మహాభాగ్యం

● మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని

మచిలీపట్నం- రూరల్, జనవరి 3 : పేదలకు సేవ చేయడం మహా భాగ్యమని మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని అన్నారు. స్థానిక దేవుని తోటలో పేద పిల్లల మధ్య హెల్పింగ్ స్పాట్ ఆర్గనైజేషన్ 3వ వార్షికోత్సవంలో బుధవారం పేర్ని నాని పాల్గొన్నారు. ఈసందర్భంగా పేదలకు సేవ చేస్తున్న సంస్థ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్త్‌లో మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పిల్లలకు భోజనాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆరగనైజేషన్ అడ్మినిస్ట్రేటర్ బత్తిన గాయత్రి, ప్రెసిడెంట్ సుకన్య, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గమనిక

స్థానిక టౌన్‌హాలులో డిసెంబరు 30న సునీల్ ఈవెంట్స్, బందరు బంధువులు సంయుక్తంగా నిర్వహించిన 'సాయం రాగా సంగీత విభావరి'లో పోలియో బాధితురాలు గంపల జయశ్రీ పేరుకి బదులుగా గాయని, యాంకర్ సుచరిత పేరు పొరపాటున ప్రచురించడం జరిగింది. ఈ మార్పును పాఠకులు గమనించ మనవి.

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్ల ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్ల అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీ జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్ సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికీ సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

బంటుమిల్లి, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. మచిలీపట్నం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ మెడికల్ ఆఫీసర్ రమణ, విష్ణుమూర్తి, ప్రిన్సిపాల్ శ్రీలత, విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూనపరెడ్డి సాయిబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను సంతృప్తి పరిచేలా చంద్రబాబు పాలన

పెడన రూరల్, జనవరి 3: ప్రజలను సంతృప్తి పరిచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని నందమూరు, మడక, పుల్లపాడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీలో సరైన సౌకర్యాలు లేవని ఎంపీటీసీ సభ్యుడు పరసా నరసింహారావుతో పాటు ప్రజలు ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, ప్రత్యేకాధికారి ఎస్.రఘునందన్, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎన్.హరనాథ్‌బాబు, తహసీల్దార్ సత్యనారాయణ, టీడీపీ నాయకుడు కొనకళ్ల బుల్లయ్య, ఏఎంసీ చైర్మన్ గుడిసేవ రామయ్య, శలపాటి ప్రసాద్, సీడీపీవో దీప్తి పాల్గొన్నారు.



నందమూరు జన్మభూమిలో ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు



పెడనలో మాట్లాడుతున్న ఆర్డీవో ఉదయభాస్కర్

మూడు వార్డుల్లో జన్మభూమి

పెడన: స్థానిక 3, 4, 5 వార్డుల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ బండారు ఆనందప్రసాద్, వైస్‌చైర్మన్ అబ్దుల్ ఖయూం, ఆర్డీవో ఉదయభాస్కర్, కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కృష్ణా డెల్టా జీవనాడి పట్టిసీమ: వేదవ్యాస్

గూడూరు: పట్టిసీమ ప్రాజెక్టు కృష్ణాడెల్టా జీవనాడి అని మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లవోలు, ఆకుమర్రు, రామరాజుపాలెం గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీవో పద్మ, సర్పంచ్ అరుణశ్రీ పాల్గొన్నారు.

పెదతుమ్మిడిలో ప్రజల ఆగ్రహం

బంటుమిల్లి: మండల పరిధిలోని పెదతుమ్మిడి, కొర్లపాడు, మణిమేశ్వరం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. పెదతుమ్మిడిలో జరిగిన జన్మభూమిలో ప్రజలు అధికారులను నిలదీశారు. జన్మభూమి మా కర్మభూమిగా ఉందని, ఎన్నో సార్లు, ఎంతో ఆశతో అర్జీలు పెట్టుకున్నప్పటకీ జరిగింది శూన్యమన్నారు. గత జన్మభూమిలో పెట్టిన అర్జీలను ఏ మేరకు పరిష్కరించారో తెలపమని అధికారులను నిలదీశారు. గ్రామానికి చెందిన 72 ఏళ్ల మురాల కృష్ణ మరుగుదొడ్డిలో నివసిస్తున్నాడని, నివాస గృహం, మరుగుదొడ్డి ఏర్పాటు చేయాలని ఎన్నిమార్లు కోరినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెదతుమ్మిడి నుంచి బండ్లగూడెం వెళ్లే రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ మార్జిన్లు లేక పోవడంతో పలువురు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, ఎంపీపీ పాలడుగు వనవలమ్మ, తహసీల్దార్ శేఖరరావు, ప్రత్యేకాధికారి నాగమణి, ఎంఈవో ప్రసాద్, ఎస్సై దుర్గామహేశ్వరరావు, కరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కృత్తివెన్ను: మండలంలోని నిడమర్రు పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు తులసీరావు పాల్గొన్నారు.



మల్లవోలులో చంద్రన్న కిట్లు పంపిణీ చేస్తున్న వేదవ్యాస్



పెదతుమ్మిడి జన్మభూమిలో..



కృత్తివెన్నులో విద్యార్థుల నృత్య ప్రదర్శన

వార్తలు

వెంకటస్వామికి నివాళి



వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జోగి, రాంప్రసాద్

కృత్తివెన్ను, జనవరి 3: ఇటీవల మృతి చెందిన కూనసాని వెంకటస్వామికి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు జోగి రమేష్ బుధవారం నివాళులర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ కూనసాని గరుడప్రసాద్ సోదరుడైన వెంకటస్వామి గుండెపోటుతో అకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం స్వగ్రామం కొమాళ్లపూడిలో నిర్వహించిన సంతాపసభకు జోగి రమేష్‌తో పాటు, పార్టీ నాయకుడు ఉప్పాల రాంప్రసాద్ హాజరై వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. గరుడప్రసాద్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైసీపీ ర్యాలీ



ర్యాలీ చేస్తున్న వైసీపీ నాయకులు

కృత్తివెన్ను, జనవరి 3: వైసీపీ అధ్యక్షుడు జగన్ పాదయాత్ర ప్రారంభించి 50 రోజులు పూర్తయిన సందర్భంగా బుధవారం మండలంలోని చినగొల్లపాలెంలో వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. తమ అధినేత విజయవంతంగా 50 రోజుల పాటు చేసిన పాదయాత్రపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యువ నాయకుడు ఉప్పాల రాము, మాజీ సర్పంచ్ కొప్పినీడి హనుమంతరావు, సాధనాల బాబ్జీ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

పెడన రూరల్, జనవరి 3: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా బుధవారం చెన్నూరులో ఆరోగ్య సమాచారంపై వీడియో ప్రదర్శన చేశారు. విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. కమలాపురం, చేవేంద్ర, నడుపూరు, కొంకేపూడి, అచ్చయ్యవారి పాలెం, జింజేరు తదితర గ్రామాల్లో విద్యార్థులతో ఆటలు ఆడించారు. రింగు, తాడు, కోకో, కబడ్డీ తదితర ఆటలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరిగాయి. కార్యక్రమంలో గుడిసేవ రమేష్, సుభాషిణి, వీఆర్వో ప్రసాద్, గీత, పార్వతి, భాస్కరరావు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విజయ సాధన కోసం కృషి చేయాలి



మోటివేషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు చక్రవర్తి

పెడన, జనవరి 3: విజయ సాధన కోసం విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు విడియాల చక్రవర్తి సూచించారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో బుధవారం నిర్వహించిన బళ్ల రోహిత్‌సాయి సూర్యకాంత్ స్మారక మోటివేషన్ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందజేశారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని అకుంఠిత దీక్షతో ముందుకు సాగిన వారందరూ అద్భుతమైన విజయాలు సాధించారన్నారు. ఎలా చదవాలి, చదివిన విషయాన్ని దీర్ఘకాలంగా ఎలా గుర్తుంచుకోవాలి, పరీక్షల సమయంలో పునస్మరణ ఎలా చేయాలో విశదీకరించారు. భయం, బిడియం వంటివి విడనాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో ట్రైనర్ ఉమ్మిటి విద్యాధర్, మట్టా రాధాకృష్ణమూర్తి, బళ్ల ప్రసాద్, హెచ్ఎం జ్యోతి, ఉమామహేశ్వరరావు, కాగిత శంకర సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాలపై అవగాహన ఉండాలి

గూడూరు, జనవరి 3: విద్యార్థి దశ నుంచే సామాజిక కార్యక్రమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉంటే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సీఎం వినయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పోలవరం, ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో బుధవారం మచిలీపట్నం లేడీయాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థినులు ప్రత్యేక సేవాశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పోలవరం, ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. పోలవరం బస్టాండ్ సెంటర్‌లో రోడ్లపై ఉన్న చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యక్కటి రవికుమార్, కారుపర్తి రత్నం, చలమలశెట్టి చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ చలమలశెట్టి నరసింహారావు, ప్రిన్సిపాల్ తలసిల దామోదర్, ప్రోగ్రాం ఆఫీసర్లు లంకిశెట్టి హరనాథ్‌బాబు, సాజితా సుల్తానా పాల్గొన్నారు.



సేవా శిబిరంలో మాట్లాడుతున్న కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వినయ్‌కుమార్



పోలవరం బస్టాండ్ సెంటర్‌లో చెత్త తొలగిస్తున్న లేడీ యాంప్తిల్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

గుడివాడ నియోజకవర్గం

గుడివాడ - గుడివాడ రూరల్ - నందివాడ - గుడ్లవల్లేరు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

గుడివాడటౌన్, జనవరి 3: స్థానిక శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బుధవారం అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఇంటి స్వామిదాసు వితరణతో ఆయన సతీమణి ఇంటి జ్ఞానసుందరమ్మ 10వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం వాసవీ వనితా విదర్భపురి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కటకం మహాలక్ష్మి, చిన్ని సుజాత, దర్శి లక్ష్మీ, గిరిజాదేవి, సామిజ్యోతి, సామి జానకి, ఝాన్సీరాణి పాల్గొన్నారు.



సంక్షిప్తం

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుడివాడ(రాజేంద్రనగర్), జనవరి 3: గుడివాడ పరిసర ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేస్తున్న బ్రాహ్మణ విద్యార్థులకు తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ ట్రస్ట్ విజయవాడ వారు ఉపకార వేతనాలు మంజూరు చేస్తున్నారని ట్రస్ట్ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి బాబు బుధవారం తెలిపారు. ఆసక్తిగలవారు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ విద్యార్థులు ఈ ఉపకార వేతనాలు పొందడానికి అర్హులన్నారు. దరఖాస్తుల కోసం 7వ వార్డులోని విజ్ఞాన్ ట్యూటోరియల్స్‌లో సంప్రదించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు జనవరి 31లోగా అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 93909 62308 నెంబరుకు సంప్రదించాలన్నారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

గుడివాడ(రాజేంద్రనగర్), జనవరి 3: ప్రతి పాఠశాలలో విద్యార్థులు ఎనలేని ఆనందాన్ని పొందేలా పాఠశాల వాతావరణం ఉండాలని ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లా 302 చైర్మన్ శ్రీదేవి అన్నారు. హ్యాపీస్కూల్ కార్యక్రమంలో భాగంగా ఎఎఫ్‌సి పాఠశాల, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, ఏజీకే స్కూలులో ఆర్వోప్లాంట్, వాటర్‌ట్యాంక్, విద్యార్థులకు ఆట వస్తువులు, గ్రంథాలయానికి పుస్తకాలు, ఇన్నర్ వీల్ క్లబ్ సమకూర్చింది. ఈ సందర్భంగా బుధవారం చైర్మన్ శ్రీదేవి పర్యటన సందర్భంగా ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించారు. సభలో ఆమె మాట్లాడుతూ తాము ఎంచుకొన్న పాఠశాలల్లో విద్యార్థుల ప్రదర్శనలకు అసెంబ్లీకు మంచి స్టేజ్‌ను నిర్మించడం, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవడానికి వాటర్ ట్యాప్స్, పాఠశాలకు రంగులు వేయడం తదితర కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. వీటికోసం చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, కమిషనర్ గోపాలరావుల అనుమతి పొందామన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు కామినేని విజయ, కార్యదర్శి వల్లూరిపల్లి శారద, వార్డన్ ప్రెసిడెంట్ జి.రాధ, సభ్యులు గీతాప్రియదర్శిని, కె.ఉషారాణి, కస్తూరి, పద్మజ, పుష్పలక్ష్మి, శోభ, రజని తదితరులు పాల్గొన్నారు.



ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ నేతలు

ప్రజాసంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

» ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, చైర్మన్ యలవర్తి, పిన్నమనేని బాబ్జీ తదితరులు



పత్రాలను పంపిణీ చేస్తున్న గుత్తా తదితరులు

గుడివాడ టౌన్, జనవరి 3: దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏకైక లక్ష్యమని నియోజకవర్గ జన్మభూమి ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బుధవారం 3,4,21,22 వార్డుల్లో జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, గృహ నిర్మాణ రుణ మంజూరు పత్రాలు, పెన్షన్లు అందించారు. 21వ వార్డు మందపాడులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుద్దా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ పేదల పక్షపాతి చంద్రబాబు నాయుడు అన్నారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, 60 ఏళ్ళ కల బంటుమిల్లిరోడ్ విస్తరణ కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. మహిళలు వేసిన రంగవల్లులు పరిశీలించారు. నాలుగో వార్డులో మొక్కలు నాటారు. వృద్ధాప్య, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), ఆర్డీవో చక్రపాణి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పసలాది ఏసుబాబు, అడుసుమిల్లి శ్రీనివాసరావు, హైమావతి, మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

● **గుడివాడరూరల్‌లో...:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి మాఊరు కార్యక్రమాలు మానస పుత్రికలని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. బొమ్ములూరులో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దేశవిదేశాల్లో మంచిపేరు ప్రఖ్యాతులు సంపాదించారని, ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతిని, రాష్ట్రపతిని నియమించేటప్పుడు కొన్ని సందర్భాల్లో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో కృష్ణా, గుంటూరు ఉభయగోదావరి జిల్లాలు దళిత జిల్లాలని మిగిలిన 9జిల్లాలు కరువు జిల్లాలన్నారు. జడ్పీవైస్ చైర్మన్ శాయిన పుష్పావతి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని సీఎం చంద్రబాబు పేద ప్రజలకు అందజేసి వారి మన్ననలు పొందుతున్నారన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారిణి పి.ఉషాకుమారి మాట్లాడుతూ ప్రజలు రైతులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్ధిపొందాలన్నారు.

బొమ్ములూరు సర్పంచ్ వాసే లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), ఎంపీపీ బోయిన కనకదుర్గ, మైనార్టీశాఖ డైరెక్టర్ కృపా వరం, ఎమ్డీవో కె.జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రహ మాన్ మస్తాన్, డీఎల్‌పీవో విక్టర్, గ్రామ ప్రత్యేకా ధికారి, సీడీపీవో ఎం.సముద్రవేణి, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళీ, జిల్లా పార్టీ కార్య నిర్వాహణాధికారిణి లింగం శ్రీనాగలక్ష్మి, బొమ్ములూరు సహకార సంఘ అధ్యక్షుడు లింగం నాగ భూషణం(బాబ్జీ), గ్రామ కార్యదర్శి రామ్మోహనరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం నూజెళ్ల, చిరిచింతల గ్రామాల్లో 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో గుత్తా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కృపారావు, సర్పంచ్ పెద్దింట్లమ్మ, చిరిచింతల సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు తోట వెంకాయమ్మ, ఎమ్డీవో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ ఉద్యోగులు సంఘ నేతలు



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎస్టీయూ

గుడివాడ(రాజేంద్రనగర్), జనవరి 3: మహిళల్ని చైతన్యవంతుల్ని చేసిన ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ఓల్డ్‌టౌన్ ప్రాథమిక పాఠశాల(నెంబర్-2)లో సావిత్రిబాయి 187వ జయంతి వేడుకలు బుధవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం జి.సుశీలను సత్కరించారు. కార్యక్రమంలో గాంధీమున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం వై.ప్రసాదరావు, ఎస్టీయూ నేతలు లక్ష్మీ, పూజేశ్వరరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీను,. పివిఎన్‌డి ప్రసాద్, పివివి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

● **గుడివాడటౌన్‌లో...:** భారత సమాజంలో మహిళల స్థితిగతులను గుర్తించి వారికి విద్య ఆవశ్యకతను తెలిపి పాఠశాల ఏర్పాటు చేసిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే అని పలువురు బీసీ సంఘ నేతలు అన్నారు. బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గులిపల్లి ప్రభాకరరావు, మల్లంపల్లి వెంకట్రావ్, చింతలూరి సత్యనారాయణ, ఆర్.మురళీధరరావు, లక్ష్మీ, చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

● **గుడివాడరూరల్‌లో...:** మండలంలోని బిళ్లపాడులో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. కోఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో రామకృష్ణ, వీరాచారి, నవీన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

పవన్‌కళ్యాణ్‌పై కత్తి వ్యాఖ్యలకు కఠారి ఖండన

గుడివాడటౌన్, జనవరి 3: ఇటీవల చాలా రోజులుగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై సినిమా క్రిటిక్ రైటర్ కత్తి మహేష్ చేస్తున్న దిగజారుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ చెప్పారు. స్థానిక భయ్యావారి వీధి లోని కఠారి నివాసంలో బుధ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత, బడుగు బలహీన వర్గాల సమస్యలపై ఎలుగెత్తి పోరాటం చేస్తున్న పవన్‌ను పొలిటికల్ జోకర్, రాజకీయ బ్రోకర్ అంటూ మహేష్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఇప్పటికైనా మహేష్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానాలని హెచ్చరించారు. సమావేశంలో వాడరేవు గణేష్, గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సినిమాలు

శ్రీలక్ష్మి	: జ్యూమంజి
శ్రీబ్రహ్మ	: 2 కంట్రీస్
శ్రీరామ్	: కుటుంబ కథాచిత్రం
భాస్కర్ 35 ఎం.ఎం	: ఎంసీఏ
భాస్కర్ 70 ఎం.ఎం	: ఒక్క క్షణం
సింధూర	: ఎంసీఏ
బొమ్మరిలు	: హలో
బొమ్మరిల్లు మినీ	: సప్తగిరి ఎల్ఎల్‌బి
బాలాజి	: ఉన్నది ఒక్కటే జిందగీ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-18, బెండ-20, మిర్చి-20, కాకర-20, బీర-26, క్యాబేజి-12, క్యారెట్-40, దొండ-14, బంగాళదుంప-12, ఉల్లి-39, గోరుచిక్కుడు-20, దోస-18, చిక్కుడు-40, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-22, కీరదోస-12, బీన్స్-26, క్యాప్సికం-40, అలసంద-20.



ముఖ్యమంత్రికి నేతల శుభాకాంక్షలు

గుడివాడటౌన్, జనవరి 3 : సీఎం చంద్రబాబుకు స్థానిక నేతలు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విభజనతో అల్లాడుతున్న ప్రజలకు అండగా నిలిచి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రిని అమరావతి సచివాలయంలో టీడీపీ నేతలు మాజీ జడ్పీటీసీ పెద్దు వీరభద్రరావు, జిల్లా బీసీ నేత దేవరపల్లి కోటిలు బుధవారం కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

'సంక్షేమం' సక్రమంగా చేరాలి

» రావి వెంకటేశ్వరరావు

నందివాడ, జనవరి 3 : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రావివెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తుమ్మలపల్లి, వెన్ననపూడి, రామాపురం, వెంకటరాఘవాపురం గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. తుమ్మలపల్లిలో జరిగిన కార్యక్రమంలో రావి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. లోటులో ఉన్న రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబునాయుడు నాలుగేళ్లలో అభివృద్ధి పథంలో నిలిపారన్నారు. పింఛన్లు డ్వాక్రా మహిళలకు, రైతులకు రుణమాఫీ వంటి ఎన్నో ప్రజా ప్రయోజకర పనులు చేశారన్నారు. గుడివాడ అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా డెల్టా రైతాంగానికి మేలుచేసిన చంద్రబాబు అపరభగీరధుడన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా అధికారులనే నేరుగా ప్రజల వద్దకు పంపి వారి సమస్యలను పరిష్కరించడానికి సీఎం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులతో పాటు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు రావి, పిన్నమనేనిలు పంపిణీచేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, మండల డీసీ ఉపాధ్యక్షుడు సతీష్, సర్పంచ్ ఎరికిపాటి రత్నప్రసాద్, ఎంపీటీసీ దాసరి మేరి విజయకుమారి, మండల తెలుగుయువత అధ్యక్షుడు సుంకర శ్రీనివాసరావు, గ్రామపార్టీ అధ్యక్షుడు సాదం సాంబయ్య, మండలమాజీ వైస్ ఎంపీపీ పాలడుగు ధర్మపాల్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



తుమ్మలపల్లి జన్మభూమిలో వృద్ధుడి సమస్య తెలుసుకుంటున్న రావి

గ్రామ సభను బహిష్కరించిన ప్రముఖులు

రోడ్ల నిర్మాణాలకు గ్రామ రైతుల ద్వారా సేకరించిన రూ.7లక్షలు పంచాయతీకి అప్పగించినా ఇంతవరకు పనులు చేపట్టకపోవడాన్ని నిరసిస్తూ గ్రామ ప్రముఖులు, ఎంఎల్ఎంబి మాజీ అధ్యక్షుడు గూడపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పరిమి అమృతబాబులు గ్రామసభను బహిష్కరించి నిరసన తెలిపారు.

వెన్ననపూడి, రామాపురం, వెంకటరాఘవాపురంలో..

గ్రామాల్లో జన్మభూమి-మాఊరు సదస్సు బుధవారం జరిగాయి. గుడివాడ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఆరెకపూడి రామశాస్త్రీ, కుదరవల్లి నీటి సంఘ అధ్యక్షుడు కాకరాల సురేష్, ప్రముఖ అడిటర్ బొప్పిడి సుబ్రహ్మణ్యంలు లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. సర్పంచ్ ఉదయ్‌కుమార్, గ్రామపార్టీ అధ్యక్షుడులింగం సురేంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు. రామాపురం, వెంకట రాఘవాపురం గ్రామాల్లో ఎమ్డీవో నాగిరెడ్డి ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. సర్పంచ్‌లు మొండ్రు వెంకటేశ్వరరావు, మెరుగు మాల సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మినుము కొనుగోళ్లు చేయండి

గుడ్లవల్లేరు : మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు గ్రామసభలో అధికారులకు విన్నవించారు. బుధవారం పోలిమెట్ల గ్రామంలో జన్మభూమిలో మినుము కేంద్రాలను ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరారు. దానికి స్పందించిన మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి నోడల్ అధికారితో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. కుచికాయలపూడి, పోలిమెట్ల, శేరీకల్వపూడి, గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రగతిని అధికారులు వివరించారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ శాయిన పుష్పావతి, ఎంపీపీ కొసరాజు విజయభారతి, ఎంపీటీసీ అన్నపూర్ణమ్మ, సర్పంచ్‌లు కొడాలి రామరాజు, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో జన్మభూమి కార్యక్రమం



చెరువును పరిశీలిస్తున్న ఎఫ్‌డీవో, విఆర్వో

చెరువుల్లో జంతువ్యర్థాలు వేస్తే చర్యలు

నందివాడ, జనవరి 3 : చేపల మేతగా జంతు వ్యర్థాలను వేస్తే చెరవుల అనుమతులు రద్దుచేస్తామని మండల మత్స్యశాఖ అధికారి కె.రవి హెచ్చరించారు. మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో చేపల చెరువులపై విఆర్వో శ్రీనివాసరావుతో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు. పశ్చిమగోదావరి వీరమ్మకుంటకు చెందిన సత్యం అనే లీజుదారుడు జంతు వ్యర్థాలు వేస్తున్నట్టు గుర్తించి సదరు లీజుదారుడితో పాటు మరికొందరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థాలను ఉడికించడానికి ఏర్పాటు చేసిన పాత్రలను తొలగించాలని హెచ్చరించారు. ఇప్పటి చెరువులు కలిగిన రైతులకు నోటీసులు ఇచ్చామన్నారు. సదరు ఆదేశాలను బేఖాతారు చేస్తే చెరువుల అనుమతులు రద్దుచేయడానికి డీఎల్‌సీకి సిఫార్సు చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం సదరు చేపల చెరువుల్లో వ్యర్థాలు వేసేవారితో పాటు సూపర్‌వైజర్‌ను అధికారులు పోలీసులకు అప్పగించారు. ఏఎస్‌ఐ బసవరావు సూపర్‌వైజర్‌ద్వారా చెరువుల లీజుదారుడికి ఫోన్‌చేసి వ్యర్థాలు వేస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ సమక్షంలో వ్యర్థాలు వేసేచెరువుల అనుమతుల రద్దుకు నివేదికలు పంపుతున్నట్టు ఎఫ్‌డివో తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యువ మహోత్సవ్‌లో కేటీఆర్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ(రాజేంద్రనగర్) : స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని గుడివాడ డివిజన్ పరిధిలో యువజన సంక్షేమశాఖ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన యువ మహోత్సవ్‌లో కేటీఆర్‌మహిళా కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చారని కళాశాల ప్రిన్సిపాల్ కేబీ సుజాత బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా నాగస్వప్న, పార్వతి, శ్రావణి, భవాని, అంజలిలు కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, చెస్, రంగోలి, షటిల్, టగ్‌ఆఫ్‌మార్‌లో తమ సత్తా చాటారన్నారు. విజేతలను పీడీ కళ్యాణి, సిబ్బంది అభినందించారు.



బహుమతులు అందుకుంటున్నవిద్యార్థినులు

జన్మభూమిలో మేముసైతం..

సమగ్రవ్యక్తి వికాసం, కుటుంబ సమాజ సంక్షేమమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో కేటీఆర్ మహిళా కళాశాల విద్యార్థినులు రెండురోజులుగా వివిధ వార్డుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్కాలర్‌షిప్, విద్య తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారని కళాశాల ప్రిన్సిపాల్ కేబీ సుజాత తెలిపారు. ఆంధ్రనలందా పాఠశాల, పార్కుస్కూలులో జరిగిన కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, నీలాంబరం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆరోగ్య ఆనందం కార్యక్రమం పేరుతో పార్కు స్కూలులో మరుగుదొడ్ల నిర్వహణ, వాడకంపై జరిపిన సర్వే వివరాలు స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా తెలుపుతూ పరిశుభ్రత ప్రాధాన్యత వివరించారు.

సంక్షిప్తం



రామ్‌శివను అభినందిస్తున్న రవీంద్రబాబు

గుడ్లవల్లేరు విద్యార్థి ప్రతిభ

గుడ్లవల్లేరు: అంతర్జాతీయ కబడ్డీ పోటీలలో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి పి.రామ్‌శివ బంగారు పతకాన్ని సాధించాడని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్ర బాబు తెలిపారు. ఏషియన్ స్టూడెంట్స్ ఒలింపిక్స్ పోటీలు మలేషియాలో డిసెంబర్ 22 నుంచి 25వరకు జరిగిన పోటీల్లో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ 4వ సంవత్సర విద్యార్థి పి.రామ్‌శివ విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించారన్నారు. శివను కళాశాల యాజమాన్యం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్, యాజమాన్య సలహాదారు డాక్టర్ ఎస్ఆర్‌కె రెడ్డి తదితరులు అభినందించారు.



కప్పగంతులు ఆటలో

జన్మభూమిలో ఆటలపోటీలు

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు సందేశాన్ని లైవ్ ద్వారా టీవీలో విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో సర్పంచ్ వివి సుబ్బారావుచౌదరి, కార్యదర్శి జీటీవీ రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

'లయన్స్' అన్నదానం

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం 110మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. స్థానిక ఎస్ఈఆర్ఎం విద్యాసంస్థల డైరెక్టర్ స్వర్గీయ వల్లభనేని అచ్యుతరామయ్య జ్ఞాపకార్థం ఆయన తనయుడు సుబ్బారావు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వైస్‌గవర్నర్ వైపీసీ ప్రసాద్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?**

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. **హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?**

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. **తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?**

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. **భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?**

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. **'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.**

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. **హిమాలయ నదుల గూర్చి తెలపండి?**

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన V ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. **అవపాతం అంటే ఏమిటి?**

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. **హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. **పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.**

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. **పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?**



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. **మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?**

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది

2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.

3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు

4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.

6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.

7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.

8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?**

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. **భారతదేశ అక్షరాస్యత ఎంత?**

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. **జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?**

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. **2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?**

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. **భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. **భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. **ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. **ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. **జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?**

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. **లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. **మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?**

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల

2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల

3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. **దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.**

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...

1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.

2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.

3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. **భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?**

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. **కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.**

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది

2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.

3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది

4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది

5) సమాజంలో నేర స్వభా వం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. **భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?**

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. **కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

పోషకాహారంతోనే రక్తహీనత నివారణ

కైకలూరు, జనవరి 3: విద్యార్థి దశలో పోషకాహారాన్ని ఎక్కువగా తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణకుమారి తెలిపారు. వైవీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్స్ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో కిశోర వికాస కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయప్రకాష్‌రావు, అధ్యాపకులు కిరణ్మయి, సిహెచ్. ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

కైకలూరు

విజయలక్ష్మి : ఎంసీఏ
మాగంటి : హలో

ముదినేపల్లి

పూర్ణిమ : 2 కంట్రీస్

సంక్షిప్తం

సావిత్రిబాయికి ఘన నివాళి



బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

కైకలూరు, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కైకలూరు తాలూకా సెంటర్‌లో నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు గంగునేని వరప్రసాద్, బలే వెంకటేశ్వరరావు, మోదుగుమూడి లక్ష్మయ్య, కోశాధికారి వడ్లమన్నాటి పాండురంగారావు, సైదు తిరుమల నాగేశ్వరరావు, ఆరేపల్లి నారాయణదాసు, రాగాల ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యూటీఎఫ్ కైకలూరు మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కైకలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జి. ఏసురత్నం, మారెళ్ళ రవిశంకర్, లోయ రంగారావు, బి.జే. ప్రభాకర్, స్కూల్ హెచ్.ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆటోలకు డిజిటల్ స్టిక్కర్లు



ఆటోడ్రైవర్లకు డిజిటల్ స్టిక్కర్లు అందజేస్తున్న ఎస్సై రాజేంద్రప్రసాద్

ముదినేపల్లి: పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలకు డిజిటల్ స్టిక్కర్లు ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా బుధవారం ఎస్సై రాజేంద్రప్రసాద్ ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు, డిజిటల్ స్టిక్కర్లు అందజేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 400 ఆటోలు ఉండగా ముందుగా 100 ఆటోలకు డిజిటల్ స్టిక్కర్లు, నెంబర్లు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆటోలో ప్రయాణించే వారు డ్రైవర్ వివరాలను తెలుసుకునే విధంగా లోపలవైపు డిజిటల్ స్టిక్కర్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'



మండవల్లి మండలం చింతపాడులో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్



గురజ జన్మభూమిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి కామినేని, కమ్మిలి తదితరులు

చింతపాడు గ్రామసభలో మంత్రి కామినేని శ్రీనివాస్

మండవల్లి(చింతపాడు): సమస్యల పరిష్కారానికి జన్మభూమి సభలు వేదిక కావాలని, ప్రజలు సూచనలు, సలహాలు ఇవ్వాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కోరారు. మండవల్లి మండలం చింతపాడులో బుధవారం జరిగిన జన్మభూమి సభలో ఆయన ప్రసంగించారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంలో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. కొల్లేరు లంక గ్రామాల ప్రజల జీవన విధానాన్ని మెరుగుపర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు, పర్యావరణ శాఖల జోక్యం కొల్లేరుపై ఉన్నందువల్ల కొద్దిమేరకు జాప్యం జరుగుతుందని, త్వరలోనే కొల్లేరు ప్రజల కోరికలు తీర్చే సమయం అసన్నమైందన్నారు. ఈసభలో మాజీఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మండవల్లి ఎంపీపీ సాకే జెసింత,రాష్ట్ర చేపలరైతుల అసోసియేషన్ అధ్యక్షుడు ముదునూరి సీతారామరాజు, మండవల్లి మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ నాగలింగాచారి, కైకలూరు నియోజక వర్గ కమ్మసంక్షేమ సంఘాధ్యక్షుడు చాపరాలు దుర్గాప్రసాద్, మండవల్లిమాజీ జడ్పీటీసీ సభ్యుడు పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, మండవల్లి తహసిల్దార్ మదుసుధనరావు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, ఎంఈవో రామారావు, వీవోపీఆర్‌డీ నగేష్; చింతపాడు గ్రామప్రముఖుడు బలే నాగరాజు,గ్రామపెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో...

ముదినేపల్లి: రాష్ట్రాభివృద్ధికి, రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టును నిర్మించాలన్న సీఎం చంద్రబాబు లక్ష్యాలను సాధించేందుకు ప్రజలందరూ అండగా ఉండాలని మంత్రి కామినేని శ్రీనివాస్ కోరారు. మండలంలోని సంకర్షణపురం, పెనుమల్లి, గురజ, వడాలి గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు సంకుల హైమావతి, పంతగాని నాగేశ్వరరావు, కామినేని వెంకటేశ్వరరావు, మరీదు దుర్గాశ్రీ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాలను ఎమ్డీవో మణికుమార్, ప్రత్యేకాధికారి యాకూబ్, తహసీల్దార్ సూర్యారావు తదితరులు నిర్వహించారు. ఈ సందర్భంగా వడాలిలో జరిగిన జన్మభూమిలో మంత్రి మాట్లాడుతూ వడాలి జగన్నాథస్వామి దేవస్థానం ఈనాం భూముల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గురజ జన్మభూమిలో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, ఎంపీపీ పోసిన కుమారి, మాజీ ఎంపీపీ వీరమల్లు నరసింహారావు, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి కళ్యాణి, కైకలూరు ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, టీడీపీ నేతలు చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి, కొత్తూరు విఠల్, చలసాని జగన్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో ప్రోటోకాల్ ఏది?

జన్మభూమి- మాఊరు కార్యక్రమాల నిర్వహణకు అధ్యక్షస్థానంలో ఉండాల్సిన సర్పంచ్‌లు వేదికలపై ఏదో మూలన కూర్చోవాల్సి వస్తున్నది. కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తూ పలు చోట్ల ప్రోటోకాల్‌నే మరచిపోతున్నారు. సాక్షాత్తు మంత్రి కామినేని శ్రీనివాస్ బుధవారం మండలంలోని వడాలి జన్మభూమి సభలోనే ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రతిజ్ఞ సమయంలో వేదిక ఎదురుగా కుర్చీలో కూర్చున్న సర్పంచ్ దుర్గాశ్రీని ప్రతిజ్ఞ చేసేందుకు పిలవలేదు. ఇదిగమనించిన ఎంపీపీ పోసిన కుమారి భర్త పాండురంగారావు సర్పంచ్‌ని వేదికపైకి పంపగా చివరన ఖాళీగా ఉన్న ఓ కుర్చీలో కూర్చోవాల్సి వచ్చింది.

ఎండలో గర్భిణుల నిరీక్షణ

ముదినేపల్లి మండలంలోని వడాలిలో బుధవారం సీమంతం కోసం గర్భిణులు ఎండలో నిరీక్షించవలసి వచ్చింది. గర్భిణులు. కామినేని వచ్చి వెళ్లాక, సీఎం చంద్రబాబు టివి సందేశం పూర్తయి సభ ముగిసే వరకు సుమారు గంటన్నరకు పైగా నిరీక్షిస్తూనే ఉన్నారు. అవసరమైన షెల్టర్లను అధికారులు ఏర్పాటు చేయలేకపోయారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రభుత్వ లక్ష్యం

నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జయమంగళ వెంకటరమణ

కలిదిండి: అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందాలనేదే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. బుధవారం మూల్లంకలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. డ్వాక్రాగ్రూప్ మహిళలకు రూ.64 లక్షల 35 వేల రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి కానుకలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రచ్చబండలో స్వీకరించిన అర్జీలను చెత్తబుట్టలో పడేసేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదిక అన్నారు.

కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి, ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, వైస్ ఎంపీపీ శ్రావణి, జిల్లా టీడీపీ కార్యదర్శి చిత్తూరి రవీంద్ర, డీసీ చైర్మన్ సారిక వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ బండి తులసీరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు బోళ్ల ఏడుకొండలు, సర్పంచ్ చింతపల్లి చంద్రరావు, మండల ప్రత్యేకాధికారి అశోక్‌కుమార్, తహసీల్దార్ వెన్నల శ్రీను, ఎమ్డీవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



చటాకాయలో రంగవల్లులను తిలకిస్తున్న మంత్రి కామినేని

సంప్రదాయాలకు పుట్టినిల్లు గ్రామీణ లోగిళ్లు

కైకలూరు, జనవరి 3: సంస్కృతి, సంప్రదాయాలకు గ్రామీణ ప్రాంతాలు పుట్టినిల్లని వాటిని భావితరాల ప్రజలకు అందించేందుకు అందరూ కృషి చేయాలని వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం కైకలూరు మండలం చటాకాయలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ముగ్గులను ఆయన తిలకించారు. ఈ పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయన్నారు. పండుగలు, సాంప్రదాయాలు గ్రామీణ ప్రజలు వారి పిల్లలకు చిన్నతనం నుంచి తెలియచేయాలని, లేకుంటే రానున్న రోజుల్లో అవి మరుగున పడతాయన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు.

అధికారులపై జడ్పీటీసీ సభ్యురాలి ఆగ్రహం

పెదపారుపూడి: పెదపారుపూడి-దోసపాడు ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులను అధికారులు నాసిరకంగా చేశారని జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమి కార్యక్రమంలో బుధవారం మహేశ్వరపురం వెళ్లిన ఆమె మరమ్మతులు చేయకుండా మొనతేలిన రాళ్లపై అధికారులు తాత్కాలికంగా డస్ట్ వేయటంపై తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే రోడ్డు తారు వేసి మరమ్మతులు చేయాలన్నారు. ఆటోల్లో కొద్ది మొత్తం డస్ట్ తెచ్చి పర్చటం శోచనీయం.

సంక్షిప్తం



కూచిపూడిలో సావిత్రిబాయ్ పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సావిత్రి పూలే సేవలు నిరుపమానం

కూచిపూడి, జనవరి 3: సావిత్రిభాయ్ పూలే చేసిన సేవలు మరువలేనివని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆమె జయంతి కార్యక్రమాన్ని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయురాలిని సత్కరించారు. హెచ్ఎం జగదీశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

55వ రోజుకి స్వచ్ఛ తోట్లవల్లూరు



తోట్లవల్లూరు దళితవాడ వద్ద చెత్తను కాల్చివేస్తున్న స్వచ్ఛ సైనికుల

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు దళితవాడ వద్ద బుధవారం స్వచ్ఛ సైనికులు శ్రమదానం చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో పలువురు స్వచ్ఛ సైనికులు చెత్తాచెదారాన్ని తగుల బెట్టారు. గతంలో ఇక్కడ శ్రమదానం చేసి శుభ్రం చేసి ఇసుక తోలినప్పటికీ ప్రజలు మళ్లీ చెత్తాచెదారం వేయడంతో అపరిశుభ్రత ఏర్పడింది. అంతేకాక మలవిసర్జన చేయటంతో దుర్గంధం వస్తోంది. స్వచ్ఛ తోట్లవల్లూరు కార్యక్రమం బుధవారానికి 55వ రోజుకి చేరిందని గురుమూర్తి చెప్పారు.

40 మందికి ఆహార పొట్లాల పంపిణీ

పామర్రు,జనవరి 3: నిరుపేదల ఆకలి తీర్చేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పామర్రు విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక ప్రముఖుడు ఆరుమళ్ల రామకృష్ణారెడ్డి, శిరీష దంపతులు వారి తండ్రి సీతారెడ్డి జ్ఞాపకార్థం 40మందికి అన్నం పొట్లాలను అందించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి జనార్దనరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కల్పన



కోసూరు సభలో ప్రసంగిస్తున్న ఎంపీపీ మంగమ్మ



పామర్రు మండలంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యం

ప్రజా సంక్షేమమే పరమావధి

పెనమకూరు జన్మభూమి సభలో ఎమ్మెల్యే కల్పన

పెనమకూరు(తోట్లవల్లూరు): ప్రజలందరి సంక్షేమం కోసమే సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన తెలిపారు. మండలంలోని పెనమకూరు పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభకు కల్పన హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ ఎన్టిఆర్ గృహాలను మంజూరైన 45 రోజుల్లో పనులు చేపట్టకుంటే వేరే లబ్ధిదారులకు కేటాయిస్తామని ఎమ్మెలే కల్పన స్పష్టం చేశారు. గతంలో 500 అడుగులు మించి నిర్మించిన గృహాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసేది కాదని, అయితే గ్రామాలలోని పరిస్థితులను తాము సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళితే మానవత్వంతో 750 అడుగుల వరకు గృహం నిర్మించుకునే వెసులుబాటును కల్పించారని వివరించారు. నియోజకవర్గానికి 1800 పింఛన్‌లు వచ్చాయని, వాటిల్లో తోట్లవల్లూరు మండలానికి 300 పింఛన్‌లు కేటాయిస్తున్నామని, జన్మభూమి కమిటీలు లబ్ధిదారులను గుర్తించాకా అందిస్తామని కల్పన అన్నారు. ఆత్మహత్యలు, పలు రోగాలతో మృతిచెందిన వారికి చంద్రన్న బీమా అందించటం లేదని ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి సభ దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కుమ్మమూరు, కనకవల్లిలో:

కుమ్మమూరులో సర్పంచ్ చింతగుంట బేబీసరోజిని, కనకవల్లిలో సర్పంచ్ మరీదు సీతమ్మ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. కుమ్మమూరులో పింఛన్‌ల కోసం, ఉపాధి హామీ కూలి కోసం ప్రజలు అధికారులను నిలదీశారు. కనకవల్లిలో శ్మశాన వాటికను ఆక్రమించారని ప్రజలు ఆందోళన చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, ప్రత్యేకాధికారి జి. నాగేశ్వరరావు, ఎంపీడీవో ఎస్‌ఈ పద్మసుధ, తహసీల్దార్ జి. భద్రు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, ఎంపీటీసీ సభ్యులు కోటిరెడ్డి, రాధ, ఐసీడీఎస్ అడిషనల్ సీడీపీవో బేబీసరోజిని, జన్మభూమి కమిటీ సభ్యులు వీరపనేని శివరామప్రసాద్, సిహెచ్. కాశీ వెంకట రామయ్య, నీటి సంఘం అధ్యక్షుడు కళ్ళం శివారెడ్డి, మొవ్వ శేషగిరిరావుపాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు 1.46 కోట్ల రుణాలు పంపిణీ

కోసూరు (కూచిపూడి), జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన బుధవారం కోసూరు గ్రామంలో డ్వాక్రా మహిళలకు కోటి 46 లక్షల 50 వేల బ్యాంక్ లింకేజీ రుణాలను అధికారులు అందజేశారు. 27 గ్రూపు సభ్యులకు ఈ రుణాలు అందించగా, 132 మంది విద్యార్థులకు రూ.1.58 లక్షలు ఉపకార వేతనాలు అందించారు. స్త్రీనిధి పథకంలో భాగంగా 51 గ్రూపులకు రూ.47.90 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోసూరు గ్రామంలో 11, వేములమడ గ్రామంలో నలుగురికి నూతన రేషన్‌కార్డులు అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

ప్రజాసమస్యల పరిష్కారాలకు ఒక చక్కటి వేదిక జన్మభూమి గ్రామసభలని ఎంపీపీ కిలారపు మంగమ్మ పేర్కొన్నారు. గత జన్మభూమిలో వచ్చిన అర్జీలపై పరిష్కారాలు చూపడంతోపాటు నూతనంగా వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పలువురు రోగులకు చికిత్సలు అందజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆలపించిన గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పెన్షన్లు అందిస్తారన్న ప్రచారం జరగటంతో ఆశగా ఎదురుచూసిన వారికి అవి అందించకపోవటంతో నిరుత్సాహానికి గురయ్యారు. ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, సర్పంచ్ చిందా నాగేశ్వరరాజు, ఎండీవో ఆనందరావు, తహసీల్దార్ రామానాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మండల ప్రత్యేకాధికారి కె.సుబ్రహ్మణ్యం

పామర్రు,జవనరి 3: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మండల ప్రత్యేకాధికారి కె.సుబ్రహ్మణ్యం అన్నారు. కనుమూరు, ఉరుటూరు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ మేరికమల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దగ్గుపాటి ఉష మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, పెన్షన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జానకిదేవి, తహసీల్దార్ మట్టాపద్మకుమారి, సాంఘిక సంక్షేమశాఖ అధికారులు శోభ, రజనీ, వివిధ శాఖల అధికారులు, ఎస్సై పి.రాంబాబు, దుర్గగుడి పాలకమండలి సభ్యులు పామర్తి విజయశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాలు నియంత్రించండి

గ్రామంలో మద్యం ప్రియులు మద్యం సేవించి పలు గొడవలకు కారకులు అవుతున్నారని, కనుమూరులో జరిగిన గ్రామసభలో సర్పంచ్ మేరికమల, గ్రామప్రజలు సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో దొంగచాటుగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నా యన్నారు. వీటిని నియంత్రించాలని కోరారు.

గురజాడ జన్మభూమిలో అర్జీల వెల్లువ

పమిడిముక్కల, జనవరి 3: గురజాడలో సర్పంచ్ రాజులపాటి వెంకట రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అర్జీలు సమర్పించారు. చక్కెర కర్మాగారం నుంచి వదులుతున్న వ్యర్థ జలాలు తమ గ్రామంలోని సాగునీటి కాలువల్లో కలుస్తున్నాయని, వాటికోసం ప్రత్యేక కాలువను ఏర్పాటు చేయాలని కొందరు రైతులు అధికారుల దృష్టికి తెచ్చారు. బుధవారం మండలంలోని గురజాడ, తాడంకి, హనుమంతపురం, వేల్పూరు గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగాయి. గురజాడలో సర్పంచ్ రాజులపాటి వెంకట రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అర్జీలు సమర్పించారు. రేషన్‌కార్డుల కోసం 43, ఇళ్ల స్థలాల కోసం 38, పక్కాగృహాల కోసం 19, మరుగుదొడ్ల కోసం 35, పెన్షన్లు కావాలంటూ 35, విద్యుత్ సర్వీస్ కోసం ఏడు, గ్యాసు కోసం ఒకటి, ఇతర అవసరాల కోసం అయిదు అర్జీలు వచ్చాయి. చక్కెర కర్మాగారం నుంచి వచ్చే వ్యర్థజలాలు తమ పంట కాలువలో కలవకుండా చూడాలని, ఇందుకు ప్రత్యేక కాలువను ఏర్పాటు చేయాలని కొందరు రైతులు అధికారుల దృష్టికి తెచ్చారు. తాడంకిలో సర్పంచ్ పులివర్తి రవీంద్రబాబు అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ రెండు గ్రామసభల్లో ఎంపీపీ మెరసమెట్ల దుర్గమ్మ, ఎంపీడీవో విద్యాధరి, పీఆర్ఏఇ సురేష్‌బాబు, గురజాడ, తాడంకి గ్రామ కార్యదర్శులు రాజశేఖర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వేల్పూరులో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆంజనేయులు అనే రైతు తమకు మూడవ విడత రైతురుణమాఫీ కాలేదన్నారు. అందరికీ త్వరలో వస్తాయని ఏఈవో కనుమూరి లక్ష్మణరావు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు లింగమనేని రామారావు, సర్పంచ్‌లు తిరుమలశెట్టి బోసుబాబు, విజయరాణి, తహసీల్దార్ రాజకుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సదరన్ సర్టిఫికెట్‌ను ఇస్తున్న సర్పంచ్ వెంకటరమణ

క్లీన్ అండ్ గ్రీన్

పెదపారుపూడి: స్వచ్ఛ భారత్‌లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వానపాముల సర్పంచ్ ఎలిసి డేవిడ్‌రాజు అన్నారు. మండలంలోని వానపాముల గ్రామంలో ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా గ్రామంలో బుధవారం క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ల పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించారు. కార్యదర్శి ఎలీషారావు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన యథాతథం

పమిడిముక్కల, జనవరి 3: బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. గత కొన్ని రోజులుగా ఆత్మగౌరవదీక్ష పేరుతో ప్రతిరోజూ ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయినా గ్రామాల్లో ఎటువంటి మార్పు రాలేదు. ఇప్పటి వరకు ఏ గ్రామంలో కూడా రోడ్ల మార్జిన్లు బహిరంగ మలవిసర్జన లేకుండా ఆగిన సంఘటనలు లేవు. గతంలో ఎలా ఉందో అదే పరిస్థితి కొనసాగుతోంది. బహిరంగ మలవిసర్జన చేసే వారిలో మార్పు రావటం లేదు.

రంగవల్లుల పోటీలు

నాగాయలంక, జనవరి 3: మర్రిపాలెం, భావదేవరపల్లి గ్రామాల్లో 16వ రోజైన బుధవారం ఆత్మగౌరవ దీక్షలు కొనసాగాయి. మర్రిపాలెంలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. సర్పంచ్ చంద్రశేఖర్, బోసు, గ్రామస్వార్డ్ అధికారి విజయలక్ష్మి, వి.మహేష్, హెచ్ఎం ఎల్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. భావదేవరపల్లిలో ప్రజా ప్రతినిధులు, కార్యదర్శి కె.స్వామి ముగ్గుల పోటీలను నిర్వహించారు.

టిప్పర్లతో తిప్పలు....

కృష్ణాపురం (పమిడిముక్కల) జనవరి 3: కృష్ణాపురం సెంటర్ అపరిశుభ్రంగా మారింది. సెంటర్‌లోని రహదారి రాళ్ల లేచి పైకి తేలటంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి గాయాలవుతున్నారు. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో పలు టిప్పర్లు తోట్లవల్లూరు పరిధిలోని నదీపాయలో ఇసుకను రవాణా చేస్తున్నాయి. దాంతో భారీ లోడుతో వస్తున్న ఈ లారీలతో ఐఎన్‌కె రహదారి కయ్యగా మారింది. దుమ్ములేచి దుకాణాలు, సమీపంలో పాపుల వాళ్ల ఇబ్బందులకు గురవుతున్నారు. నడకకు కూడా ఇబ్బందిగా మారింది. రహదారిని బాగు చేయాలని సర్పంచ్ మంటాడ వీరరాఘవులు కాంట్రాక్టరును కోరుతున్నారు. గురువారం తమ గ్రామంలో జన్మభూమి గ్రామ సభ జరుగనున్న నేపథ్యంలో వెంటనే రహదారిని బాగుచేయాలని లేకుంటే ఈ మార్గంలో వెళ్లే లారీలను అడ్డుకుంటామని సర్పంచ్ లారీ



కృష్ణాపురం పంచాయతీ కార్యాలయం వద్ద టిప్పరును ఆపిన సర్పంచ్ మంటాడ వీరరాఘవులు

ఆపరేటర్లను హెచ్చరించారు. బుధవారం గంటలు పూడ్చి సక్రమంగా వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని లేకుంటే కాంట్రాక్టరుకు చెందిన అన్ని లారీల రాకపోకలు సాగించకుండా నిరోధిస్తామని ఆయన హెచ్చరించారు.

లారీల వల్ల రోడ్డు పాడైంది



ఇసుకలోడుతో రోజూ వందల సంఖ్యలో లారీలు నడుస్తున్నాయని దీని వలన ఇటీవలే వేసిన ఐఎన్‌కె రహదారి పూర్తిగా పాడయ్యిందని, దీనిని వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ బాగుచేయాలని కొక్కిలగడ్డ పాల్ కోరారు.

కొక్కిలగడ్డ పాల్, కృష్ణాపురం

రాళ్లు లేవటంతో పడిపోతున్నారు



ఇసుక లారీల వలన సెంటర్‌లో రోడ్డు ఛిలికిపోయి, కంకర పైకి లేచింది. దాంతో రోడ్డుపై సైకిల్‌పై వెళ్లే వారు, బైక్ల వాళ్లు అదుపు తప్పి పడిపోవటంతో గాయాల పాలవుతున్నారు.

కొండవీటి గిజ్యోన్, కృష్ణాపురం

సంక్షిప్తం

కోడిపందేల నిరోధానికి మండల కమిటీ



కుమ్మమూరులో కోడిపందాలు నిర్వహించే ఏరియాని సందర్శించిన తహసీల్దార్ భద్రు, ఎస్సై ప్రసాద్

తోట్లవల్లూరు: కోర్టు ఆదేశాల మేరకు కోడి పందేల నిరోధానికి మండల కమిటీ ఏర్పాటు చేశామని తహసీల్దార్ జి. భద్రు తెలిపారు. మండలంలోని కుమ్మమూరులో కోడిపందేలు వేసే ప్రాంతాన్ని బుధవారం కమిటీ సందర్శించింది. భద్రు మాట్లాడుతూ తహసీల్దార్, ఎస్సై ప్రసాద్, ఇద్దరు కానిస్టేబుళ్ళు, ఒక ఎన్‌జీవో, ఒక ఫొటో గ్రాఫర్‌తో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీ మండలంలో పర్యటిస్తూ కోడి పందేలు జరుగకుండా చర్యలు తీసుకుంటుందన్నారు. మండలంలో ఎక్కడైనా కోడి పందేల బరి ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రసాద్ హెచ్చరించారు.

రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



ప్రసంగిస్తున్న మీరాప్రసాద్

పామర్రు,జనవరి 3: రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా కృష్ణాజిల్లాను తీర్చిదిద్దేందుకు వాహనచోదకులు కృషి చేయాలని రవాణాశాఖ ప్రాంతీయాధికారి మీరా ప్రసాద్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా నియమావళిపై స్థానిక అసెస్సీ పాఠశాలల్లో బుధవారం ఆటోరిక్షా డ్రైవర్లకు అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో గుడివాడ,ఉయ్యూరు ఆర్టీవోలు సురేష్, సుబ్బారావు, ఎంవిఐలు నారాయణ స్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ సూనీచాకో, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

జడ్పీ రోడ్డులో పెంటపోగుల తొలగింపు

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు జడ్పీ రోడ్డులో పెంటపోగులను బుధవారం గ్రామ పంచాయితీ తొలగించింది. జేసీబీతో పెంటపోగులను ట్రాక్టర్లలో నింపి చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించారు. పంచాయితీ సిబ్బంది పర్యవేక్షించారు.



రోడ్డు ప్రక్కనున్న మట్టి, వ్యర్థాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

కృష్ణాపురంలో రహదారి మార్జిన్లు శుభ్రత

కృష్ణాపురం (పమిడిముక్కల) జనవరి 3: కృష్ణాపురం గ్రామ పరిధిలోని ప్రధాన రహదారి వెంట ఉన్న మట్టిదిబ్బలు, చెత్త చెదారం పెంటపోగులను తొలగించే పనిని పంచాయతీ చేపట్టింది. బుధవారం గ్రామ సర్పంచి మంటాడ వీరరాఘవులు, పంచాయతీ కార్యదర్శి పి సత్యనారాయణరాజు పర్యవేక్షణలో గ్రామంలోని శ్మశాన వాటిక వద్ద ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఐఎన్‌కె రహదారిలో ఉన్న చెత్తచెదారం తొలగించి రోడ్డు వెంట మార్జిన్లు శుభ్రం చేయించారు.

లారీ, స్కూల్ బస్సు ఢీ

పామర్రు,జనవరి 3: వేగంగా వస్తున్న లారీ స్కూల్ బస్సును ఢీకొన్న సంఘటనలో విద్యార్థినితో పాటు బస్సు డ్రైవర్ గాయాల పాలైన సంఘటన కనుమూరు వద్ద బుధవారం జరిగింది. ఉయ్యూరుకు చెందిన స్కూల్ బస్సు విద్యార్థులను తీసుకెళ్లేందుకు కనుమూరు వైపు వస్తోంది. పామర్రు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న లారీ టిప్పర్‌ను తప్పించబోయి స్కూల్ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 29మంది విద్యార్థులు సురక్షితంగా బయట పడ్డారు. 9వ తరగతి విద్యార్థిని సంజన స్వల్ప గాయాలపాలైంది. బస్సుడ్రైవర్ మాగంటి వెంకటేశ్వరరావు కాలికి తీవ్ర గాయాలు కావడంతో ఇరువురిని ఉయ్యూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ పి.రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



స్కూల్ వ్యానును ఢీకొన్న లారీ

పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



ఆత్మగౌరవ దీక్షలో మాట్లాడుతున్న సర్పంచ్ రోహిణి

పామర్రు, జనవరి 3: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం పని చేస్తోందని పామర్రు సర్పంచ్ దేవరకొండ రోహిణి అన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా స్థానిక పంచాయతీ వద్ద బుధవారం వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు ఆర్.జ్యోత్స్న, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

జన్మభూమిలో సంక్రాంతి శోభ

పెదపారుపూడి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు హరీషలు పేర్కొన్నారు. మండలంలోని పాములపాడు, మహేశ్వరపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం సూచనలతో సంక్రాంతి శోభను ఉట్టిపడేలా ముందుగానే గ్రామాల్లోసంక్రాంతి పండుగ వచ్చినట్లు రంగవల్లులు, గంగిరెద్దులతో విన్యాసాలు చేశారు.



హరిదాసులతో జడ్పీటీసీ హరీష

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?**

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. **హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?**

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. **తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?**

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. **భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?**

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. **'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.**

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. **హిమాలయ నదుల గూర్చి తెలపండి?**

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. **అవపాతం అంటే ఏమిటి?**

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. **హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలే గావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. **పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.**

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. **పటాన్ని పరిశీలించి కింద ప్రశ్నలకు జవాబులు రాయండి?**



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదు లేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. **మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?**

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?**

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. **భారతదేశ అక్షరాస్యత ఎంత?**

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. **జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?**

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. **2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?**

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. **భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. **భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. **ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. **ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. **జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?**

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. **లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీ జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. **మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?**

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్ సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. **దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.**

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. **భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?**

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. **కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.**

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. **భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?**

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. **కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

గుడివాడ
నియోజకవర్గం

గుడివాడ - గుడివాడ రూరల్ - నందివాడ - గుడ్లవల్లేరు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

గుడివాడటౌన్, జనవరి 3: స్థానిక శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బుధవారం అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఇంటి స్వామిదాసు వితరణతో ఆయన సతీమణి ఇంటి జ్ఞానసుందరమ్మ 10వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం వాసవీ వనితా విద్యపురి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కటకం మహాలక్ష్మి, చిన్ని సుజాత, దర్శి లక్ష్మీ, గిరిజాదేవి, సామిజ్యోతి, సామి జానకి, ఝాన్సీరాణి పాల్గొన్నారు.



సంక్షిప్తం

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుడివాడ(రాజేంద్రనగర్), జనవరి 3: గుడివాడ పరిసర ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేస్తున్న బ్రాహ్మణ విద్యార్థులకు తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ ట్రస్ట్ విజయవాడ వారు ఉపకార వేతనాలు మంజూరు చేస్తున్నారని ట్రస్ట్ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి బాబు బుధవారం తెలిపారు. ఆసక్తిగలవారు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ విద్యార్థులు ఈ ఉపకార వేతనాలు పొందడానికి అర్హులన్నారు. దరఖాస్తుల కోసం 7వ వార్డులోని విజ్ఞాన్ ట్యూటోరియల్స్‌లో సంప్రదించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు జనవరి 31లోగా అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 93909 62308 నెంబరుకు సంప్రదించాలన్నారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

గుడివాడ(రాజేంద్రనగర్), జనవరి 3: ప్రతి పాఠశాలలో విద్యార్థులు ఎనలేని ఆనందాన్ని పొందేలా పాఠశాల వాతావరణం ఉండాలని ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లా 302 ఛైర్మన్ శ్రీదేవి అన్నారు. హ్యాపీస్కూల్ కార్యక్రమంలో భాగంగా ఎఎఫ్‌సి పాఠశాల, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, ఏజేకే స్కూలులో ఆర్వోప్లాంట్, వాటర్‌ట్యాంక్, విద్యార్థులకు ఆట వస్తువులు, గ్రంథాలయానికి పుస్తకాలు, ఇన్నర్ వీల్ క్లబ్ సమకూర్చింది. ఈ సందర్భంగా బుధవారం ఛైర్మన్ శ్రీదేవి పర్యటన సందర్భంగా ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించారు. సభలో ఆమె మాట్లాడుతూ తాము ఎంచుకొన్న పాఠశాలల్లో విద్యార్థుల ప్రదర్శనలకు అసెంబ్లీకు మంచి స్టేజిను నిర్మించడం, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవడానికి వాటర్ ట్యాప్స్, పాఠశాలకు రంగులు వేయడం తదితర కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. వీటికోసం ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, కమిషనర్ గోపాలరావుల అనుమతి పొందామన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు కామినేని విజయ, కార్యదర్శి వల్లూరిపల్లి శారద, వార్డన్ ప్రెసిడెంట్ జి.రాధ, సభ్యులు గీతాప్రియదర్శిని, కె.ఉషారాణి, కస్తూరి, పద్మజ, పుష్పలక్ష్మి, శోభ, రజని తదితరులు పాల్గొన్నారు.



ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ నేతలు

ప్రజాసంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

» ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఛైర్మన్ యలవర్తి, పిన్నమనేని బాబ్జీ తదితరులు



పత్రాలను పంపిణీ చేస్తున్న గుత్తా తదితరులు

గుడివాడ టౌన్, జనవరి 3: దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏకైక లక్ష్యమని నియోజకవర్గ జన్మభూమి ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బుధవారం 3,4,21,22 వార్డుల్లో జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, గృహ నిర్మాణ రుణ మంజూరు పత్రాలు, పెన్షన్లు అందించారు. 21వ వార్డు మందపాడులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుద్దా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ పేదల పక్షపాతి చంద్రబాబు నాయుడు అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, 60 ఏళ్ళ కల బంటుమిల్లిరోడ్ విస్తరణ కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. మహిళలు వేసిన రంగవల్లులు పరిశీలించారు. నాలుగో వార్డులో మొక్కలు నాటారు. వృద్ధాప్య, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), ఆర్డీవో చక్రపాణి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పసలాది ఏసుబాబు, అడుసుమిల్లి శ్రీనివాసరావు, హైమావతి, మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

● **గుడివాడరూరల్‌లో...:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి మాఊరు కార్యక్రమాలు మానస పుత్రికలని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. బొమ్ములూరులో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దేశవిదేశాల్లో మంచిపేరు ప్రఖ్యాతులు సంపాదించారని, ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతిని, రాష్ట్రపతిని నియమించేటప్పుడు కొన్ని సందర్భాల్లో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో కృష్ణా, గుంటూరు ఉభయగోదావరి జిల్లాలు దళిత జిల్లాలని మిగిలిన 9జిల్లాలు కరువు జిల్లాలన్నారు. జడ్పీవైస్ ఛైర్మన్ శాయిన పుష్పావతి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని సీఎం చంద్రబాబు పేద ప్రజలకు అందజేసి వారి మన్ననలు పొందుతున్నారన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారిణి పి.ఉషాకుమారి మాట్లాడుతూ ప్రజలు రైతులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్ధిపొందాలన్నారు.

బొమ్ములూరు సర్పంచ్ వాసే లక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ, గుడివాడ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), ఎంపీపీ బొయిన కనకదుర్గ, మైనార్టీశాఖ డైరెక్టర్ కృపా వరం, ఎమ్మీవో కె.జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రహమాన్ మస్తాన్, డీఎల్‌పీవో విక్టర్, గ్రామ ప్రత్యేకాధికారి, సీడీపీవో ఎం.సముద్రవేణి, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళీ, జిల్లా పార్టీ కార్య నిర్వాహణాధికారిణి లింగం శ్రీనాగలక్ష్మి, బొమ్ములూరు సహకార సంఘ అధ్యక్షుడు లింగం నాగ భూషణం(బాబ్జీ), గ్రామ కార్యదర్శి రామ్మోహనరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం సూజేళ్ళ, చిరిచింతల గ్రామాల్లో 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో గుత్తా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కృపారావు, సర్పంచ్ పెద్దింట్లమ్మ, చిరిచింతల సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు తోట వెంకాయమ్మ, ఎమ్మీవో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ ఉద్యోగులు సంఘ నేతలు



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎస్టీయూ

గుడివాడ(రాజేంద్రనగర్), జనవరి 3: మహిళల్ని చైతన్యవంతుల్ని చేసిన ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ఓల్డ్‌టౌన్ ప్రాథమిక పాఠశాల(నెంబర్-2)లో సావిత్రిబాయి 187వ జయంతి వేడుకలు బుధవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం జి.సుశీలను సత్కరించారు. కార్యక్రమంలో గాంధీమున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం వై.ప్రసాదరావు, ఎస్టీయూ నేతలు లక్ష్మీ, పూజేశ్వరరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీను, పివిఎన్‌డి ప్రసాద్, పివివి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

● **గుడివాడటౌన్‌లో...:** భారత సమాజంలో మహిళల స్థితిగతులను గుర్తించి వారికి విద్య ఆవశ్యకతను తెలిపి పాఠశాల ఏర్పాటు చేసిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే అని పలువురు బీసీ సంఘ నేతలు అన్నారు. బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళిపల్లి ప్రభాకరరావు, మల్లంపల్లి వెంకట్రావ్, చింతలూరి సత్యనారాయణ, ఆర్.మురళీధరరావు, లక్ష్మీ, చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

● **గుడివాడరూరల్‌లో...:** మండలంలోని బిళ్లపాడులో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. కోఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో రామకృష్ణ, వీరాచారి, నవీన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

పవన్‌కళ్యాణ్‌పై కత్తి వ్యాఖ్యలకు కరాటి ఖండన

గుడివాడటౌన్, జనవరి 3: ఇటీవల చాలా రోజులుగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై సినిమా క్రిటిక్ రైటర్ కత్తి మహేష్ చేస్తున్న దిగజారుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి కరాటి ఈశ్వర్‌కుమార్ చెప్పారు. స్థానిక భయ్యావారి వీధి లోని కరాటి నివాసంలో బుధ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత, బడుగు బలహీన వర్గాల సమస్యలపై ఎలుగెత్తి పోరాటం చేస్తున్న పవన్‌ను పొలిటికల్ జోకర్, రాజకీయ బ్రోకర్ అంటూ మహేష్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఇప్పటికైనా మహేష్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానాలని హెచ్చరించారు. సమావేశంలో వాడరేవు గణేష్, గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సినిమాలు

శ్రీలక్ష్మి	: జ్యామంజి
శ్రీబ్రహ్మ	: 2 కంట్రీస్
శ్రీరామ్	: కుటుంబ కథాచిత్రం
భాస్కర్ 35 ఎం.ఎం :	ఎంసీఏ
భాస్కర్ 70 ఎం.ఎం :	ఒక్క క్షణం
సింధూర	: ఎంసీఏ
బొమ్మరిలు	: హలో
బొమ్మరిల్లు మినీ :	సప్తగిరి ఎల్ఎల్‌బి
బాలాజి	: ఉన్నది ఒక్కటే జిందగీ

గ్యాస్ ✿ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-18, బెండ-20, మిర్చి-20, కాకర-20, బీర-26, క్యాబేజి-12, క్యారెట్-40, దొండ-14, బంగాళదుంప-12, ఉల్లి-39, గోరుచిక్కుడు-20, దోస-18, చిక్కుడు-40, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-22, కీరదోస-12, బీన్స్-26, క్యాప్సికం-40, అలసంద-20.

సినిమాలు

కమల:	హలో
నటరాజ్ ఏ/సీ:	ఎంసీఏ
సాయికృప :	టు కంట్రీస్

బులియన్

బంగారం :
రూ. 30,500(24 క్యారెట్లు-10గ్రా)
రూ. 28,060(22 క్యారెట్లు-10గ్రా)
వెండి: రూ.40,000(కేజీ)

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ సరఫరా తేదీ-ఫోన్ నెం.-ఆన్‌లైన్ నెం.
జయసంతోషి 23.12.17వరకు
222359, 223492; 9848824365
అన్నపూర్ణ 25.12.17వరకు
225500, 225400; 9666023456
శ్రీరామసత్య 29.12.17వరకు 225666;9848824365

సంక్షిప్తం

తాతయ్యకు ఘన సత్కారం



తాతయ్యను సత్కరిస్తున్న మహిళా సంఘం సభ్యులు

జగ్గయ్యపేట, జనవరి 3 : జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణా జలాలను అందించే పథకానికి శంకుస్థాపనచేసి, పనులు శరవేగంగా జరిగేలా వారం వారం సమీక్షిస్తున్న ఎమ్మెల్యే తాతయ్యను నాలుగో వార్డు జన్మభూమి సభలో జయం మహిళా సంఘం ఘనంగా సత్కరించింది. మహిళల చిరకాల వాంఛను నేరవేరుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళాసంఘం సభ్యులు కల్పన, ఝూన్సి, ఆర్పి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చార్ట్‌పేపర్‌పై సావిత్రిబాయి పూలే చిత్రం



జగ్గయ్యపేట, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రముఖ చిత్రకారుడు, ఫోటోగ్రాఫర్ అల్లి చంద్రశేఖర్ చార్టు పేపర్ పొడిరంగులతో ఆమె చిత్రాన్ని గీచి మహిళలకు అంకితం ఇచ్చారు.

ముగిసిన అయ్యప్ప బిక్ష

జగ్గయ్యపేట, జనవరి 3: అయ్యప్ప దేవాలయంలో 51 రోజుల పాటు అయ్యప్ప ధీక్షాస్వాములకు నిర్వహించిన బిక్ష కార్యక్రమం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే తాతయ్య, మాజీ ఎమ్మెల్యే ఉదయభాను, చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ తదితరులు హాజరయ్యారు. అయ్యప్ప దేవస్థాన కమిటి సభ్యులు, భక్తబృందం పాల్గొన్నారు.

ఆరోగ్య ంపై అవగాహన

జగ్గయ్యపేట, జనవరి3: జన్మభూమి రెండో రోజు కార్యక్రమంలో భాగంగా పలు వార్డులలో ఆరోగ్య కార్యక్రమాలపై ప్రభుత్వ శాఖలు ప్రచారం నిర్వహించారు. 11వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ చారుగుండ్ల కొండా పాల్గొని ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.



ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్, అధికారులు

నిషేధిత భూముల జాబితాలో

సర్వే నెంబర్ 322కు మినహాయింపు



జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, చైర్మన్ ఇంటూరి, ఫ్లోర్ లీడర్ రాఘవ తదితరులు

జగ్గయ్యపేట, జనవరి 3 : ప్రభుత్వ నిషేధిత భూముల జాబితాలో ఉన్న వైవై కాలనీ సర్వే నెంబర్ 322ను తొలగింపచేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చెప్పారు. పట్టణంలో బుధవారం ఆరో వార్డు జన్మభూమి సభలో చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ సర్వే నెంబర్ 322 నిషేధించటం వల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి, అక్కడ స్థలాలు, ఇళ్లు ఉన్న వాళ్లు ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తావించారు. అనంతరం మాట్లాడిన తాతయ్య అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించానని, రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 87మందికి మంజూరైయ్యాయని, పెన్షన్ల కింద నెలకు వార్డులో రూ.3.80లక్షలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఐదో వార్డులో జరిగిన వార్డుసభలో మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజ గోపాల్, టీడీపీ ఫ్లోర్‌లీడర్లు గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్న ప్రాశన, అక్షరాభ్యాసం నిర్వహించారు. రుణ మాఫీ చెక్కులను అందజేశారు. సభల్లో కమిషనర్ పి.రమేష్, ఏఎంసీ వైస్‌చైర్మన్ గఫూర్, వార్డు కౌన్సిలర్లు, హ్యాబిటేషన్, అంగన్‌వాడీ అధికారులు పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ తెలిపారు. బండిపాలెం, వేదాద్రి గ్రామాలలో బుధవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తీసుకొని ప్రభుత్వం నుంచి మంజూరైన రేషన్ కార్డులు, ఉపకార వేతనాలను అందజేశారు. ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞలు నిర్వహించారు. సర్పంచ్‌లు పెంట్యాల లక్ష్మి, జగజ్జీవన్‌రావ్, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకటనరసింహారావు, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి జగ్గయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

● జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జయంతిపురం గ్రామ వీఆర్‌వో ఆర్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో కుటుంబ సంక్షేమం, వైద్య ఆరోగ్యంపై చర్చా కార్యక్రమం నిర్వహించడంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లిఖార్జునరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఇస్లావత్ సుశీల, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

● **వత్సవాయిలో...:** రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జన్మభూమి కార్యక్రమం బుధవారం కంభంపాడు, వేములనర్వ గ్రామాల్లో జరిగింది. వేములనర్వ గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యకు జవాబుదారుగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కంభంపాడులో జరిగిన గ్రామసభలో పలు సమస్యలపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. మంచినీటి సమస్య పరిష్కరించాలని, డ్వాక్రా గ్రూపుల రివాల్వింగ్ ఫండ్, రుణాల మంజూరులో జరిగిన అవకతవకలపై అధికారులు వెంటనే సమాధానం చెప్పాలని టీడీపీ నాయకుడు గుంటి దాసు పలు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. ఎండీవో జయచంద్ర ప్రశ్నలకు ఆయా శాఖల అధికారులతో సమాధానం చెప్పించారు. అనంతరం గ్రామాల్లో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వేములనర్వలో జరిగిన కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎండీవో జయచంద్ర, తహసీల్దార్ బోజరాజు, ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, జడ్పీటీసీ సభ్యురాలు ఎల్.కమల, ఎంఈవో నాగరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు శాంతిబాబు, సుభాష్, సర్పంచ్‌లు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, పొదిలి పద్మ, జిల్లా మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు చావా అనసూయ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలులో...:** జన్మభూమి గ్రామసభల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా జరిగిందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని తోటచర్ల గ్రామంలో బుధవారం సర్పంచ్ రామానాథం, అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అర్జీలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎం ఈశ్వరరావు, ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, ఉపసర్పంచ్ వేముల సైదేశ్వరరావు, వైద్యాధికారి అనిల్ కుమార్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

● మండలంలోని వెంకటాపురం గ్రామంలో జన్మభూమి గ్రామసభలో గ్రామ వైసీపీ నాయకుడు మార్కపూడి గాంధీ పింఛన్‌ల మంజూరులో అధికారులు ఏకపక్షంగా చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సర్పంచ్ మార్కపూడి సుగుణమ్మ అధ్యక్షతన గ్రామసభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మార్కపూడి గాంధీ మాట్లాడుతూ అర్హతగల వారు వితంతు పింఛన్‌లకు దరఖాస్తు చేసి సంవత్సరాలు గడుస్తున్నా వారికి మంజూరు చేయకుండా అధికార పార్టీకి చెందిన వారికే పింఛన్లు మంజూరు చేస్తున్నారని, గాంధీతోపాటు ఆ పార్టీ నాయకులు మాదల ఉగ్రనరసింహారావు, తదితరులు అధికారులపై విరుచుకుపడ్డారు. దీనిపై స్పందించిన ప్రత్యేక అధికారి ఈశ్వరరావు మాట్లాడుతూ అర్హతగలవారి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పింఛన్లు మంజూరు అయ్యేలా తాము చర్యలు తీసుకుంటామని సర్ది చెప్పి వారిని శాంతింప చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కుంటముక్కల భద్రమ్మ, ఎంపీడీవో వై శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

» **జన్మభూమి సభలో తాతయ్య వెల్లడి**



కంభంపాడులో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



బండిపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



తోటచర్లలో డ్వాక్రా మహిళలకు రుణాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

జగ్గయ్యపేట, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. కమలాసెంటర్‌లో పూలే, సావిత్రిబాయి పూలేల విగ్రహానికి రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యానదయ్య, కార్యదర్శి డి. శ్రీనివాసరావు, ఎం.రాంబాబుగౌడ్, మల్లేశ్వరరావు, టి.కృష్ణ, ఏ. శివకుమారి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్థానిక సెంట్రల్ స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపారు. స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను హెచ్‌ఎం కుమార్ సత్కరించారు. విద్యార్థినులు సావిత్రిబాయి పూలే వేషధారణలో స్ఫూర్తిని కలిగించారు. మహిళా బీసీ సంఘం ఆధ్వర్యంలో పోలంపల్లి రాధ, పద్మ తదితరులు సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



సెంట్రల్‌స్కూల్‌లో మహిళా టీచర్లకు సన్మానిస్తున్న హెచ్‌ఎం

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో చిల్లకల్లులో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పూలేకు నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

దేశంలో మొట్ట మొదట బాలికల కొరకు స్కూలు ఏర్పాటు చేసి బలహీన వర్గాల మహిళలకు చదువు నేర్పిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆరేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆమోద స్పింటెక్స్‌ను సందర్శించిన ఎస్జీఎస్ విద్యార్థులు

జగ్గయ్యపేట ఎస్జీఎస్ కళాశాల ఎంకాం, బీకాం విద్యార్థులు ఆటోనగర్‌లో ఆమోద స్పింటెక్స్ కంపెనీని బుధవారం సందర్శించారు. కంపెని జీఎం వైఎస్ చౌదరి విద్యార్థులకు కంపెనీలో తయారయ్యే దారాల రకాలను దగ్గరుండి చూపించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రవి, రవికుమార్, జ్యోత్స్న, ధనేశ్వరరావు పాల్గొన్నారు. - **జగ్గయ్యపేట**



రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 10 వంగ 18, వంగ (గుండ్రం) 15, బెండ 22, పచ్చి మిర్చి 20, బజ్జిమిర్చి 32, కాకర 20, బీర 26 కాలీఫ్లవర్ 10/8, క్యాబేజి 14, క్యారెట్ 43, దొండ 14, బంగాళాదుంప 13, ఉల్లిపాయలు 40, గోరుచిక్కుళ్లు, 22, దోస 18, సొర 7/6, పొట్ల 12, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 28/40 చామదుంప 34 మునగ 7/6, ఆకుకూరలు 2,50 కంద 24, బీట్‌రూట్ 22, కీరదోస 12, ఫ్రెంచ్ బీన్స్ 26, కాప్సికం 40, చింత కాయలు --, అలచంద --, బరాణి కాయలు 48, ఆకాకర 45, కూర గుమ్మడి --, బూడిద గుమ్మడి --, ఉసిరి --, చిలకడదుంప 22, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి)12/10, బొప్పాయి --, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది)7/4, పొదీన (పెద్దది/చిన్నది) 6/3, స్వీట్‌కార్న్ ---, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) --; కోడిగుడ్డు -1 రూ.4.00

సంక్రాంతికి ఇంటెక్‌వెల్ నిర్మాణ పనులు

- పైపులైన్ పనుల్లో పురోగతి :తాతయ్య
- కృష్ణా వాటర్ స్కీం సమీక్షలో అధికారులు

జగ్గయ్యపేట, జనవరి 3: జన్మభూమి ముగిశాక కృష్ణా జలాల పథకంలో ముక్త్యాల కృష్ణానదిలో ఇంటెక్ వెల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు అధికారులు వివరించారు. తన స్వగృహంలో బుధవారం కృష్ణా పథకంపై అధికారులతో సమీక్షించారు. అధికారులు నదిలో నిర్మించే ఇంటెక్‌వెల్/పంప్‌హౌస్, వాటర్ వర్క్స్‌లో నిర్మించే ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు సంబంధించి తాము పంపిన డిజైన్లకు అప్రూవల్ లభించిందని అధికారులు తెలిపారు. పైపులైన్ల పనులలో క్వాలిటీ టెస్టింగ్ పూర్తయి వచ్చిన 800 మీటర్ల పైపులైన్ పనులు పూర్తి చేశామని, మరో 2 కిమీ.ల నిడివి గల పైపులు టెస్టింగ్ పూర్తయి వాటర్ వర్క్స్‌కు చేరుకున్నాయని తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రజారోగ్యశాఖ ఈఈ ఫణిభూషణ్‌రావు, డీఈఈ శశిధర్, ఏఈ డి.హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా వాటర్ పథకంపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

మరుగుదొడ్లకు శంకుస్థాపన

పెనుగంచిప్రోలు, జనవరి 3 : పెనుగంచిప్రోలు కేవీఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టాటా ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు ఎన్ఎస్‌పీ డీసీ చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణమూర్తి బుధవారం శంకు స్థాపన చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆళ్ల రాంబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, టాటా ట్రస్టు మండల కోఆర్డినేటర్ పిడిమర్తి విఠల్ పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు



పడమర బజారు కోదండ రామాలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

పెనుగంచిప్రోలు, జనవరి 3: పెనుగంచిప్రోలు తూర్పు బజారున ఉన్న కోదండ రామాలయం ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా బుధవారం లక్షతులసి పూజ, హోమాలను ఆలయ అర్చకుడు పరాంకుశం సీతారామాచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు చలపాటి పూర్ణచంద్రరావు, కుటుంబ సభ్యుల సౌజన్యంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



తూర్పు బజార్ కోదండ రామాలయంలో లక్ష తులసి పూజ నిర్వహిస్తున్న అర్చకులు

శోభనాచలుని హుండీ ఆదాయం రూ.1.28లక్షలు

ఆగిరిపల్లి, జనవరి 3: ఆగిరిపల్లి శ్రీశోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,28,725 వచ్చిందని ఆవో ఆచంట శ్రీనివాస్ తెలిపారు. గత ఏడాది జూన్ 23 నుంచి ఇప్పటి వరకు ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించి కానుకలను బుధవారం లెక్కించినట్లు ఆయన తెలిపారు.

రంగుల మహోత్సవానికి

ఎడ్లబండ్లు కట్టే రైతుల ఎంపిక



రంగులోత్సవానికి లాటరీ తీస్తున్న తహసీల్దార్ నాగేశ్వరరావు, చైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఎస్‌ఐ అవినాష్ తదితరులు

పెనుగంచిప్రోలు, జనవరి 3: తిరుపతమ్మ రంగుల మహోత్సవానికి సంబంధించి ఎడ్ల బండ్లు కట్టే రైతులను లాటరీ ద్వారా బుధవారం ఎంపిక చేశారు. తిరుపమ్మ రంగుల మహోత్సవం ఈ నెల 8న జరుగనున్నది. అమ్మవారితోపాటు మిగతా సహదేవతల విగ్రహాలను 11 ఎడ్లబండ్లపై జగ్గయ్యపేటకు తీసుకువెళతారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో తహసీల్దార్ కె నాగేశ్వరరావు పర్యవేక్షణలో లాటరీ తీశారు. తిరుపతమ్మ అమ్మవారిని గొల్లపూడి బాలాధ్యిత, గోపయ్య స్వామిని కొత్తపల్లి సతీష్, ఉన్నఊరు అంకమ్మ అమ్మవారిని కూరి రామగోపాలచౌదరి, వినుకొండ అంకమ్మ అమ్మవారిను పూరిమెట్ల శంకర్, తిరుపతమ్మ అమ్మవారి ఉత్సవమూర్తిని కర్లగోపి సాయి, గోపయ్య స్వామివారి ఉత్సవమూర్తిని శీలం కృష్ణ, చంద్రమ్మ అమ్మవారిని పెనుగొండ వెంకటేశ్వరరావు, మల్లయ్యస్వామివారిని బుద్దారపు అప్పారావు, పెద్దమ్మ అమ్మవారిని కాకాని ప్రదీఫ్, మద్దిరావమ్మ అమ్మవారిని అలవాల రాము, గుర్రం వాహనాన్ని బొల్లేపల్లి పుల్లారావులు తీసుకెళ్లేందుకు లాటరీలో ఎంపికయ్యారు. సుమారు ఆరు వందల మందికి పైగా రైతుల ఈ లాటరీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అమ్మవారి దేవస్థాన చైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఏఈవో మేడా గోపాలరావు, ధర్మకర్త బొల్లం లింగయ్య, ఎస్సై అవినాష్, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో చిన్నంపేట విద్యార్థుల ప్రతిభ

చాట్రాయి, జనవరి 3: అవనిగడ్డలో ఇటీవల జరిగిన గ్రిగ్‌మెమోరియల్ బాలికల ఆటల పోటీల్లో చిన్నంపేట సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు సీనియర్స్ విభాగం ఖోఖోలో విన్నర్స్‌గా, టెన్నికాయిట్‌లో రన్నర్స్‌గా, 400మీటర్ల పరుగులో మూడో స్థానంలో నిలిచారు. విజేతలను ప్రిన్సిపాల్ పలగాని శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పెనుగంచిప్రోలు, జనవరి 3: చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దమనస్సుతో నిధులను మంజూరు చేస్తున్నారని ఎమెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు సత్రం సెంటర్‌కు చెందిన కూర్మాల వాసు కుమారుడు సాత్విక్ (5) కాళ్లు, చెవులతోపాటు పలు అవయవాలు సక్రమంగా పనిచేయడంలేదు. హైదరాబాద్‌లో ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో చూపించగా సుమారు 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. స్థానిక టీడీపీ నేతల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే, ముఖ్యమంత్రిని చంద్రబాబు నాయుడిని కల్సి రూ.5.20 లక్షలు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయించారు. చెక్కును బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాదపడే చిన్నారులను రాజకీయాలకు అతీతంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మురళి, తిరుపతమ్మ దేవస్థాన చైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

నాయి బ్రాహ్మణ సభను జయప్రదం చేయాలి

జగ్గయ్యపేట, జనవరి 3: విజయవాడలో ఈ నెల 30న జరిగే నాయి బ్రాహ్మణుల సమస్యలపై జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యానాదయ్య, కార్యదర్శి దేవర కొండ శ్రీనివాసరావులు చెప్పారు. బుధవారం వారు వాల్ పోస్టర్లను సంఘ నేతలతో కలిసి విడుదల చేశారు. క్షౌరశాలలో 250 యూనిట్ల విద్యుత్ వాడకం వరకు గృహవినియోగ చార్జీలు వసూలు చేయాలని, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు ఇచ్చి ఆదుకోవాలని, రాజకీయంగా బీసీ వర్గీకరణ ప్రకారం అసెంబ్లీ సీట్లు ఇవ్వాలనే తదితర డిమాండ్లతో ఈ సభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సభకు సంఘీయులు హాజరై ప్రభుత్వానికి ఐక్యతను తెలియజెప్పి డిమాండ్ల సాధనకు ఒత్తిడి తేవాల్సి ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నేతలు పరిటాల ప్రదీప్, పునుగుపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పెండింగ్ సర్టిఫికెట్ల అప్‌లోడ్‌కు గడువు 15

జగ్గయ్యపేట, జనవరి 3: ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ అమలు చేస్తున్న భారతి పథకంలో స్కాలర్‌షిప్‌ల కోసం గతంలో ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ సర్టిఫికెట్లను 15లోపు అప్‌లోడ్ చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ఎం.వాణిశ్రీ తెలిపారు. వృద్ధాప్య పించన్లకు లైవ్ సర్టిఫికెట్లను 7వ తేదిలోపు సమర్పించాల్సి ఉందని ఆమె వివరించారు.

చేపల మార్కెట్ పరిశీలన



మార్కెట్‌లో చేపలు శుభ్రాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ ఇంటూరి

జగ్గయ్యపేట, జనవరి 3: పట్టణంలో చేపల మార్కెట్ వల్ల కలుగుతున్న దుర్గంధంపై వచ్చిన ఫిర్యాదులపై మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ పరిశీలించారు. చేపల మార్కెట్‌కు, రంగుబజార్‌కు మధ్యలో చేపల వ్యాపారులు శుభ్రం చేయటంతో ఆ మురికి కాల్వల్లో చేరి దుర్గంధం, దోమల బెడద వల్ల అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి పారిశుధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. వ్యాపారులు పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.

ఎన్ఎస్‌పీ మేజర్ కాలువ అభివృద్ధి పనులు వేగవంతం

పెనుగంచిప్రోలు, జనవరి 3: పెనుగంచిప్రోలు ఎన్ఎస్‌పీ మేజర్ కాలువ అభివృద్ధి పనులను నీటి సంఘ అధ్యక్షుడు, చైర్మన్ నూతలపాటి కృష్ణ ఆధ్వర్యంలో వేగంగా నిర్వహిస్తున్నారు. ఈ కాలవపై గోపినేనిపాలెం వద్ద నుంచి సుమారు ఐదు కిలోమీటర్ల మేర కాలువలో పూడిక తీయడంతోపాటు కంపచెట్లు, కట్టపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు.



ఎన్ఎస్‌పి మేజర్ కాలవకు జేసిబితో చేస్తున్న మరమ్మతులు

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారద నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన V ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ది' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్ల ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్ల అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదు లేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీ జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

● నందిగామలో సినిమాలు
విజయ : టూ కంట్రీస్
మయూరి : ఎంసీఏ
● కంచికచర్ల..
పీవీఆర్‌సినీప్లెక్స్ స్క్రీన్ 1: ఒక క్షణం
స్క్రీన్ 2 : టు కంట్రీస్
శ్రీనివాస ఏసీ : ఎంసీఏ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	2 వరకు	273234	96660 23456
ఇండేన్ గ్యాస్ (నందిగామ)	2 వరకు	275238	98488 24365

కంచికచర్లలో కోతుల బెడద

- వసంత కాలనీలో కోతుల దాడిలో పది మందికి గాయాలు
- గుంపులుగా దాడులు
- తలుపులు తెరిస్తే ఇళ్లల్లోకి చొరబాటు
- కోతి కరిస్తే వైద్యం కోసం రూ.వేలల్లో వ్యయం
- ఆందోళనలో ప్రజలు
- పాలకులు స్పందించాలని వినతి


తోట కృష


మోగులూరి రామకృష్ణ


హసిని

కంచికచర్లరూరల్, జనవరి 3: కంచికచర్ల పట్టణంలో కోతుల బెడద ఎక్కువైంది. ఇళ్లల్లోకి జొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. తరుచుగా దాడులు చేస్తూ కరుస్తుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. బుధవారం వసంత కాలనీలో కోతుల దాడిలో పది మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన కొందరు చికిత్స కోసం విజయవాడ తరలివెళ్లారు. కొద్ది సంవత్సరాల నుంచి కంచికచర్లలో కోతుల బెడద అంతా ఇంతా కాదు. కోతులు గుంపులుగా సంచరిస్తున్నాయి. కోతులకు భయపడి పగలు కూడా తలుపులు వేసుకోవాల్సి వస్తున్నది. తలుపులు తీసుంటే చాలు వంట గదిలోకి చొరబడుతున్న కోతులు, వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. కర్రలతో అదిలించినా కోతులు బెదరటం లేదు. పైగా ఎదురు తిరుగుతున్నాయి. జనాల మీదుకు దూకుతున్నాయి. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో జనాలు కోతుల దాడికి గురవుతున్నారు. కోతి కరిస్తే వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు అవుతున్నట్టు బాధితులు వాపోతున్నారు.


భార్గవిపై దాడి చేస్తున్న కోతి

బుధవారం స్థానిక వసంత కాలనీలో కోతులు మూకుమ్మడిగా దాడి చేశాయి. కనిపించిన ప్రతి ఒక్కరిని గాయపర్చాయి. మొత్తం పది మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో చిమ్మిరాల భార్గవి, మోగులూరి రామకృష్ణ, తోట కృష్ణ, పారేపల్లి వెంకటేశ్వరరావు, బైరోజు సాయి, మాదవరపు హసిని ఉన్నారు జనాలు భయాందోళనతో కేకలు వేసుకుంటూ తలుపులు వేసుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారు మెరుగైన చికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి వెళ్లారు. కోతుల బెడద నుంచి పంచాయతీ పాలకులు కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం: కార్యదర్శి బ్రహ్మం

కోతుల బెడద గురించి పంచాయతీ కార్యదర్శి వి. బ్రహ్మంను ప్రశ్నించగా, కోతులు పట్టిస్తామన్నారు. కోతులు పట్టే వారికి సమాచారం ఇచ్చామని, వెంటనే వస్తున్నారని చెప్పారు.

మరో జిమ్ ప్రారంభం నేడు

నందిగామ, జనవరి 3: నందిగామ మినీ స్టేడియంలో అధునాతన వసతులతో నిర్మించిన జిమ్‌ను గురువారం నందిగామ డీఎస్పీ రాధేష్ మురళి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు శాప్ డైరెక్టర్ బండారు హనుమంతురావు తెలిపారు. పట్టణ ప్రజల కోసం ఇప్పటికే రెండు జిమ్‌లు ఏర్పాటు చేశామని, జిమ్ పట్ల ఆసక్తి పెరగడంతో అధునాతన వసతులతో మరో జిమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడా కారులు, క్రీడా అభిమానులు, ప్రజలు పెద్దయెత్తున ఈకార్యక్రమానికి హాజరు కావలని ఆయన కోరారు.

చందర్లపాడులో నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

చందర్లపాడు, జనవరి 3: చిరుమామిళ్ల అరవింద్ చారిటబుల్ ట్రస్టు, కేసీపీ సంస్థలు సంయుక్తంగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావులు బుధవారం తెలిపారు. గురువారం చందర్లపాడు గ్రామంలోని అలివేలమ్మ ఆలయ మండపంలో ఉయ్యూరు కంటి వైద్యులతో పరిక్షలు నిర్వహిస్తామని, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వాటర్ ప్లాంట్ల తనిఖీ

నందిగామ, జనవరి 3: నందిగామ పట్టణంలోని వాటర్ ప్లాంట్‌లపై మునిసిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణంలోని పలు వాటర్ ప్లాంటులను తనిఖీ చేశారు. నీటిని, వాటర్ క్యానులను పరిశీలించిన ఆయన పరిశుభ్రత పాటించపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నీటిని విక్రయించాలని సూచించారు.



చంద్రన్న బీమా సొమ్ము అందజేత

కంచికచర్ల,జనవరి 3: గండేపల్లి గ్రామంలో బుధవారం చంద్రన్నబీమా సొమ్ము అందచేశారు. గ్రామానికి చెందిన కటారపు సురేష్ బాబు (25) రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. జడ్‌పీటీసీసభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ చంద్రన్న బీమా సొమ్ము ఐదు వేల రూపాయలు మృతుని తల్లిదండ్రులు యలమంద, వెంకట్రావమ్మలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణ వెంకట శివపార్వతి, సొసైటీ అధ్యక్షుడు మందడపు రామకృష్ణ పాల్గొన్నారు.



నాలుగో రోజు సుందరాకాండ కథా గానం

నందిగామ, జనవరి 3: స్థానిక రథం బజార్ ముక్కోటి మహామండపంలో 118వ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా నాలుగో రోజు బుధవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. నోరి నారాయణ మూర్తిచే సుందరాకాండ కథాగానం, వేద పారాయణం, కాకినాడ పెండ్యం ధర్మారావు భాగవతార్‌చే శ్రీనివాస కళ్యాణం, హరికథా కార్యక్రమాలు జరిగాయి. కళాకారులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

రెండో రోజు ఎంఆర్పీఎస్ దీక్షలు

చందర్లపాడు, జనవరి 3: ఎస్సీ వర్గీకరణపై ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ మండలంలోని తోటరావులపాడు గ్రామంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షల చేపట్టారు. దీక్షా శిబిరాన్ని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు కొండ్రు రాజారావు ప్రారంభించారు.

రైతురథం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వీరులపాడు, జనవరి 3: సన్న చిన్న కారు రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వం రైతురథం పథకం ద్వారా రాయితీపై ట్రాక్టర్‌లు అందిస్తుందని నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం వీరులపాడు మండలం దొడ్డదేవరపాడు గ్రామంలో చౌటపల్లికి చెందిన రైతు కోట వెంకట్రావుకు ట్రాక్టర్‌ను అందచేశారు. రైతాంగానికి వ్యవసాయంపై మక్కువ పెంచేందుకే సబ్సిడీపై యంత్రాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న బీమా కింద మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కులను రెంటింటిని అల్లూరుకు చెందిన నల్లపు శేషయ్య, ఉప్పుతోళ్ల గంగరాజు కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల జయపాల్ మండల పార్టీ అధ్యక్షుడు నాగవరపు రాజు, సర్పంచ్ బోజడ్ల డూండి సంగమేశ్వరరావు పాల్గొన్నారు.


రైతు వెంకట్రావుకు ట్రాక్టర్ తాళాలను అందచేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

కాంగ్రెస్ పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నందిగామ, డిసెంబర్ 3: పోలవరం త్వరిత గతిన పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పీసీసీ అధికార ప్రతినిధి వేల్పుల పరమేశ్వరరావు అన్నారు. ఈనెల 7 నుంచి నిర్వహిస్తున్న దవళేశ్వరం నుంచి పోలవరం వరకూ జరిగే పాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా వేల్పుల మాట్లాడుతూ, పోలవరం విషయంలో కేంద్రం మీనమేషాలు లెక్కిస్తుందని, కేంద్రంపై పోరాడే స్థితిలో ముఖ్యమంత్రి చంద్రబాబు లేరన్నారు. భాగస్వామ్య రాజకీయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. పోలవరం సాధన కోసం పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పాలేటి సతీష్, తలమాల డేవిడ్‌రాజు, గింజుపల్లి అనిల్, వేల్పుల శేషగిరి పాల్గొన్నారు.



సావిత్రిభాయ్‌ఫూలే జీవితం స్ఫూర్తిదాయకం

నందిగామ, జనవరి 3: స్త్రీ విద్యను ప్రోత్సహించి మహిళల అభ్యున్నతికి సావిత్రిభాయ్ పూలే ఎంతో కృషి చేశారని ఉపాధ్యాయురాలు బి.వి. స్వర్ణలత అన్నారు. బుధవారం నెహ్రూనగర్ మండల పరిషత్ పాఠశాలలో సావిత్రిభాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో మహిళల విద్య నిషేధం ఉన్న సమయంలో ఆమె ఎంతో ధైర్యంగా ముందుకు సాగి ఉన్నత విద్యనభ్యసించారన్నారు. ఆమె స్ఫూర్తితోనే నేడు సమాజంలో మహిళలు విద్యారంగంలో ముందుకు సాగుతున్నారన్నారు. ఈసందర్భంగా పాటశాలకు చెందిన కరిస్మా అనే చిన్నారి సావిత్రిభాయ్ పూలే వేషధారణతో అలరించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం అజయ్‌కుమార్ నాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సావిత్రిభాయ్‌పూలే జయంతిని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పల్లగిరి గ్రామంలో

నందిగామరూరల్, జనవరి 3: పల్లగిరి గ్రామంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిభాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం విద్యార్థిని తిరుమల సావిత్రి భాయ్ పూలేపై వేసిన నృత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు సి.హెచ్ విజయలక్ష్మిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం మద్ది పుల్లారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు

వీరులపాడులో

వీరులపాడు అంబేద్కర్ భవన్‌లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి శేషం స్వామి, జిల్లా కన్వీనర్ బంకా మహేష్, నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి కృష్ణలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశంలో విద్యకోసం ఆమె ఎంతగానో పోరాడారన్నారు.



చందర్లపాడులో

సావిత్రిబాయిపూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని చందర్లపాడు మండల పరిషత్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. లక్ష్మీనారాయణ, రాజ్‌కుమార్, ఎ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నందిగామ
నియోజకవర్గం

నందిగామ - కంచికచర్ల - చందర్లపాడు - వీరులపాడు

● నందిగామలో సినిమాలు
విజయ : టూ కంట్రీస్
మయూరి : ఎంసీఏ
● కంచికచర్ల..
పీవీఆర్‌సినీప్లెక్స్ స్ర్కీన్ 1: ఒక క్షణం
స్ర్కీన్ 2 : టు కంట్రీస్
శ్రీనివాస ఏసీ : ఎంసీఏ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	2 వరకు	273234	96660 23456
ఇండేన్ గ్యాస్ (నందిగామ)	2 వరకు	275238	98488 24365

కంచికచర్లలో కోతుల బెడద

- వసంత కాలనీలో కోతుల దాడిలో పది మందికి గాయాలు
- గుంపులుగా దాడులు
- తలుపులు తెరిస్తే ఇళ్లల్లోకి చొరబాటు
- కోతి కరిస్తే వైద్యం కోసం రూ.వేలల్లో వ్యయం
- ఆందోళనలో ప్రజలు
- పాలకులు స్పందించాలని వినతి


తోట కృష


మోగులూరి రామకృష్ణ


హాసిని

కంచికచర్లరూరల్, జనవరి 3: కంచికచర్ల పట్టణంలో కోతుల బెడద ఎక్కువైంది. ఇళ్లల్లోకి జొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. తరుచుగా దాడులు చేస్తూ కరుస్తుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. బుధవారం వసంత కాలనీలో కోతుల దాడిలో పది మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన కొందరు చికిత్స కోసం విజయవాడ తరలివెళ్లారు. కొద్ది సంవత్సరాల నుంచి కంచికచర్లలో కోతుల బెడద అంతా ఇంతా కాదు. కోతులు గుంపులుగా సంచరిస్తున్నాయి. కోతులకు భయపడి పగలు కూడా తలుపులు వేసుకోవాల్సి వస్తున్నది. తలుపులు తీసుంటే చాలు వంట గదిలోకి చొరబడుతున్న కోతులు, వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. కర్రలతో అదిలించినా కోతులు బెదరటం లేదు. పైగా ఎదురు తిరుగుతున్నాయి. జనాల మీదుకు దూకుతున్నాయి. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో జనాలు కోతుల దాడికి గురవుతున్నారు. కోతి కరిస్తే వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు అవుతున్నట్టు బాధితులు వాపోతున్నారు.

బుధవారం స్థానిక వసంత కాలనీలో కోతులు మూకుమ్మడిగా దాడి చేశాయి. కనిపించిన ప్రతి ఒక్కరిని గాయపర్చాయి. మొత్తం పది మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో చిమ్మిరాల భార్గవి, మోగులూరి రామకృష్ణ, తోట కృష్ణ, పారేపల్లి వెంకటేశ్వరరావు, బైరోజు సాయి, మాదవరపు హాసిని ఉన్నారు జనాలు భయాందోళనతో కేకలు వేసుకుంటూ తలుపులు వేసుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారు మెరుగైన చికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి వెళ్లారు. కోతుల బెడద నుంచి పంచాయతీ పాలకులు కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


భార్గవిపై దాడి చేస్తున్న కోతి

చర్యలు తీసుకుంటున్నాం: కార్యదర్శి బ్రహ్మం

కోతుల బెడద గురించి పంచాయతీ కార్యదర్శి వి. బ్రహ్మంను ప్రశ్నించగా, కోతులు పట్టిస్తామన్నారు. కోతులు పట్టే వారికి సమాచారం ఇచ్చామని, వెంటనే వస్తున్నారని చెప్పారు.

మరో జిమ్ ప్రారంభం నేడు

నందిగామ, జనవరి 3: నందిగామ మినీ స్టేడియంలో అధునాతన వసతులతో నిర్మించిన జిమ్‌ను గురువారం నందిగామ డీఎస్పీ రాధేష్ మురళి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు శాప్ డైరెక్టర్ బండారు హనుమంతురావు తెలిపారు. పట్టణ ప్రజల కోసం ఇప్పటికే రెండు జిమ్‌లు ఏర్పాటు చేశామని, జిమ్ పట్ల ఆసక్తి పెరగడంతో అధునాతన వసతులతో మరో జిమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడా కారులు, క్రీడా అభిమానులు, ప్రజలు పెద్దయెత్తున ఈకార్యక్రమానికి హాజరు కావలని ఆయన కోరారు.

చందర్లపాడులో నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

చందర్లపాడు, జనవరి 3: చిరుమామిళ్ల అరవింద్ చారిటబుల్ ట్రస్టు, కేసీపీ సంస్థలు సంయుక్తంగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావులు బుధవారం తెలిపారు. గురువారం చందర్లపాడు గ్రామంలోని అలివేలమ్మ ఆలయ మండపంలో ఉయ్యూరు కంటి వైద్యులతో పరిక్షలు నిర్వహిస్తామని, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వాటర్ ప్లాంట్ల తనిఖీ

నందిగామ, జనవరి 3: నందిగామ పట్టణంలోని వాటర్ ప్లాంట్‌లపై మునిసిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణంలోని పలు వాటర్ ప్లాంటులను తనిఖీ చేశారు. నీటిని, వాటర్ క్యానులను పరిశీలించిన ఆయన పరిశుభ్రత పాటించపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నీటిని విక్రయించాలని సూచించారు.



చంద్రన్న బీమా సొమ్ము అందజేత

కంచికచర్ల,జనవరి 3: గండేపల్లి గ్రామంలో బుధవారం చంద్రన్నబీమా సొమ్ము అందచేశారు. గ్రామానికి చెందిన కటారపు సురేష్ బాబు (25) రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. జడ్‌పీటీసీసభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ చంద్రన్న బీమా సొమ్ము ఐదు వేల రూపాయలు మృతుని తల్లిదండ్రులు యలమంద, వెంకట్రావమ్మలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణ వెంకట శివపార్వతి, సొసైటీ అధ్యక్షుడు మండడపు రామకృష్ణ పాల్గొన్నారు.



నాలుగో రోజు సుందరాకాండ కథా గానం

నందిగామ, జనవరి 3: స్థానిక రథం బజార్ ముక్కోటి మహామండపంలో 118వ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా నాలుగో రోజు బుధవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. నోరి నారాయణ మూర్తిచే సుందరాకాండ కథాగానం, వేద పారాయణం, కాకినాడ పెండ్యం ధర్మారావు భాగవతార్‌చే శ్రీనివాస కళ్యాణం, హరికథా కార్యక్రమాలు జరిగాయి. కళాకారులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

రెండో రోజు ఎంఆర్పీఎస్ దీక్షలు

చందర్లపాడు, జనవరి 3: ఎస్సీ వర్గీకరణపై ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ మండలంలోని తోటరావులపాడు గ్రామంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షల చేపట్టారు. దీక్షా శిబిరాన్ని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు కొండ్రు రాజారావు ప్రారంభించారు.

రైతురథం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వీరులపాడు, జనవరి 3: సన్న చిన్న కారు రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వం రైతురథం పథకం ద్వారా రాయితీపై ట్రాక్టర్లు అందిస్తుందని నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం వీరులపాడు మండలం దొడ్డదేవరపాడు గ్రామంలో చౌటపల్లికి చెందిన రైతు కోట వెంకట్రావుకు ట్రాక్టర్‌ను అందచేశారు. రైతాంగానికి వ్యవసాయంపై మక్కువ పెంచేందుకే సబ్సిడీపై యంత్రాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న బీమా కింద మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కులను రెంటింటిని అల్లూరుకు చెందిన నల్లపు శేషయ్య, ఉప్పుతోళ్ల గంగరాజు కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల జయపాల్ మండల పార్టీ అధ్యక్షుడు నాగవరపు రాజు, సర్పంచ్ బోజడ్ల డూండి సంగమేశ్వరరావు పాల్గొన్నారు.


రైతు వెంకట్రావుకు టాక్టర్ తాళాలను అందచేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

కాంగ్రెస్ పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నందిగామ, డిసెంబర్ 3: పోలవరం త్వరిత గతిన పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పీసీసీ అధికార ప్రతినిధి వేల్పుల పరమేశ్వరరావు అన్నారు. ఈనెల 7 నుంచి నిర్వహిస్తున్న దవళేశ్వరం నుంచి పోలవరం వరకూ జరిగే పాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా వేల్పుల మాట్లాడుతూ, పోలవరం విషయంలో కేంద్రం మీనమేషాలు లెక్కిస్తుందని, కేంద్రంపై పోరాడే స్థితిలో ముఖ్యమంత్రి చంద్రబాబు లేరన్నారు. భాగస్వామ్య రాజకీయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. పోలవరం సాధన కోసం పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పాలేటి సతీష్, తలమాల డేవిడ్‌రాజు, గింజుపల్లి అనిల్, వేల్పుల శేషగిరి పాల్గొన్నారు.



సావిత్రిభాయ్‌ఫూలే జీవితం స్ఫూర్తిదాయకం

నందిగామ, జనవరి 3: స్త్రీ విద్యను ప్రోత్సహించి మహిళల అభ్యున్నతికి సావిత్రిభాయ్ పూలే ఎంతో కృషి చేశారని ఉపాధ్యాయురాలు బి.వి. స్వర్ణలత అన్నారు. బుధవారం నెహ్రూనగర్ మండల పరిషత్ పాఠశాలలో సావిత్రిభాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో మహిళల విద్య నిషేధం ఉన్న సమయంలో ఆమె ఎంతో ధైర్యంగా ముందుకు సాగి ఉన్నత విద్యనభ్యసిం చారన్నారు. ఆమె స్ఫూర్తితోనే నేడు సమాజంలో మహిళలు విద్యారంగంలో ముందుకు సాగుతున్నారన్నారు. ఈసందర్భంగా పాటశాలకు చెందిన కరిస్మా అనే చిన్నారి సావిత్రిభాయ్ పూలే వేషధారణతో అలరించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం అజయ్‌కుమార్ నాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సావిత్రిభాయ్‌పూలే జయంతిని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పల్లగిరి గ్రామంలో

నందిగామరూరల్, జనవరి 3: పల్లగిరి గ్రామంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిభాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం విద్యార్థిని తిరుమల సావిత్రి భాయ్ పూలేపై వేసిన నృత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు సి.హెచ్ విజయలక్ష్మిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం మద్ది పుల్లారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు

వీరులపాడులో

వీరులపాడు అంబేద్కర్ భవన్‌లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి శేషం స్వామి, జిల్లా కన్వీనర్ బంకా మహేష్, నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి కృష్ణలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశంలో విద్యకోసం ఆమె ఎంతగానో పోరాడారన్నారు.



చందర్లపాడులో

సావిత్రిబాయిపూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని చందర్లపాడు మండల పరిషత్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. లక్ష్మీనారాయణ, రాజ్‌కుమార్, ఎ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా అయ్యప్ప పడి పూజలు

కంచికచర్ల, జనవరి 3: కంచికచర్ల శ్రీశివసాయి క్షేత్రంలో బుధవారం గణపతి హోమం నిర్వహించారు. బుధవారం రాత్రి కేరళ గురువు పద్మనాభన్ నంబూద్రి ఆధ్వర్యంలో కలశ పూజలు, అయ్యప్ప పడిపూజలు వైభవంగా నిర్వహించారు. క్షేత్రం వ్యవస్థాపకుడు, సర్పంచ్ గద్దె ప్రసాద్, పావని దంపతులతో పాటుఅయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



పేరకలపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య

వీరులపాడు, జనవరి 3: అభివృద్ధి, సంక్షేమంకోసమే ప్రభుత్వం జన్మభూమి, మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దని నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం వీరులపాడు మండలం దొడ్డదేవరపాడు, వెల్లనువరం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం తోపాటు గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకువెళ్లడమే ముఖ్య మంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి రామారావు, మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్‌రాజు, ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, సర్పంచ్‌లు బోజడ్ల దూండి సంగమేశ్వరరావు, మందా చిన్నపుల్లయ్య, ఎంపీటీసీ సభ్యుడు ఆళ్ల సూర్యప్రకా శరావు, ఎంపీడీవో కె రామకృష్ణ, తహసీల్దార్ రాజకుమారి పాల్గొన్నారు.

కంచికచర్ల మండలంలో

గ్రామాల్లో కోట్లాది రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య చెప్పారు. బుధవారం పేరకలపాడు, గండేపల్లి గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ, పేరకలపాడులో 4.77 కోట్లతో, గండేపల్లిలో 3.28 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేసినట్టు చెప్పారు. ప్రజలు ముందుకు వచ్చి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. తొలుత ఎంఎల్‌ఏ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, సర్పంచ్ కృష్ణ వీరనారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణ వెంకట శివపార్వతి, ప్రత్యేకాధికారి సుజాత, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ రామారావు,ఎంపీడీఓ వైపీ రెడ్డి,తహసీల్దార్ పద్మజ, పాల్గొన్నారు.

నందిగామలో



జన్మభూమిలో మాట్లాడుతున్న చిరుమామిళ్ల శ్రీనివాసరావు

జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని 3, 4 వార్డులలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మునిసిపల్ పరిధిలో ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పెద్దయెత్తున అందజేశామని, ఇంకా లబ్దిదారులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, కమిషనర్ సి.హెచ్ మల్లేశ్వరరావు, వైస్ చైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో



జొన్నలగడ్డలో సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్న ఎంపీడీవో సుమమాలిని

జొన్నలగడ్డ, కొణతమా త్మకూరు, దాములూరు గ్రామాలలో బుధవారం జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. ఆయా గ్రామాలలో ప్రజలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పలు గ్రామాలలో రేషన్, పెన్షన్ కార్డులను ఆయా గ్రామాల సర్పంచ్‌లు లగడపాటి పుష్పరేణి, మేడా కోటేశ్వరరావు, కొలకలూరి విజయలక్ష్మి, పంపిణీ చేశారు. సీమంతాలు నిర్వహించారు. దాములూరు గ్రామంలో ప్రజలు సమస్యలపై గ్రామ సభను అడ్డుకొన్నారు. పోలీసులు ప్రజలకు సర్ది చెప్పి సమస్యలను అధికారులకు తెలియజేయాలన్నారు. ఉపాధి హామీ సొమ్ము చెల్లింపులో జాప్యం జరుగుతుందని, సొమ్ము వెంటనే చెల్లించాలని గ్రామంలో రహదారులు అభివృద్ధి చేయాలని, ఇంటింటికీ మంచినీటి కుళాయితో పాటు వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు లగడపాటి సువర్చల, వ రదజొయిన పార్వతి, తహసీల్దార్ ఎస్ శ్రీరామకృష్ణ, ఎంపీడీఓ సుమమాలిని పాల్గొన్నారు.



యాచకులకు అన్నదానం

నందిగామ, జనవరి 3: పట్టణంలోని పలు దేవాలయాల వద్ద యాచకులకు బుధవారం లయన్స్‌క్లబ్ 100వ వేడుకలలో భాగంగా క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చల్లా వెంకట నర్సయ్య, గన్నవరపు అప్పారావు, మహంకాళి సూర్యప్రకాశరావు, మారం సత్యనారాయణ, చల్లా గాంధీ, గాజుల రాజేశ్వరరావు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న షణ్ముఖశర్మ ఆధ్యాత్మిక ప్రవచనం

నందిగామరూరల్,జనవరి 3: స్థానిక ముక్కోటి మహామండపంలో 118వ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేద షణ్ముఖశర్మ ఆధ్యాత్మిక ప్రవచనం సంగీత సాహిత్య ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. గురువారం దాదాసాహెబ్ పాల్కె అవార్డు గ్రహీత కె విశ్వనాథ్, ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌లు ముక్కోటి ముగింపు ఉత్సవాల్లో పాల్గొం టారని ఉత్సవ కమిటీ సభ్యుడు మంగినా ధాచార్యులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ హరీష్

జనం వచ్చేలా చర్యలు తీసుకోవాలి

అధికారులపై సబ్ కలెక్టర్ ఆగ్రహం

నందిగామ, జనవరి 3: జన్మభూమి సభలకు జనసమీకరణ చేయని మునిసిపల్ అధికారులపై సబ్ కలెక్టర్ హరీష్ మండిపడ్డారు. బుధవారం సాయంత్రం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జన్మభూమి సభలకు స జనం హాజరు కాకపోవడంతో కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి సభలకు జనం రాకపోవడం మీ వైఫల్యమే అంటూ అధికారులపై మండిపడ్డారు. రేపటి నుండి జరిగే సమావేశాలకు జనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించాలని హెచ్చరించారు.

మార్కెట్ ధరలు

• నందిగామ
మిర్చి : గరిష్ఠం : 8600
కనిష్ఠం :3900

కూరగాయల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	10	10
వంగ	18	18
బెండ	15	20
పచ్చిమిర్చి	20	20
బజ్జీ మిర్చి	32	32
కాకర	20	20
బీర	26	26
కాలిఫ్లవర్ హైబ్రీడ్	10	12
క్యాబేజి	14	15
క్యారెట్	44	40
దొండ	18	18
బంగాళ దుంప	13	13
ఉల్లిపాయలు	40	40
గోరు చిక్కుళ్లు	20	20
దోస	18	18
సొర (ఒకటి)	8	8
అరటి (ఒకటి)	5	6
చామదుంప	34	35
మునగ (ఒకటి)	8	8
కంద	24	24
బీట్‌రూట్	22	23
కీరదోస	12	13
బీన్స్	24	25
క్యాప్సికం	40	40
చిలకడ దుంప	20	20

సామూహిక సీమంతాలు



సమావేశంలో మాట్లాడుతున్న వాసిరెడ్డి ప్రసాద్

చందర్లపాడు, జనవరి 3: ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరిం చేందుకు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని కోనాయపా లెం, కాండ్రపాడు గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కెవి సాంబశివరావు, సర్పంచ్ వాసిరెడ్డి విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గుత్తికొండ కల్పన, దేశం నాయకుడు గుత్తికొండ రాంబాబు, స్పెషలాఫీసర్ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ నాయకుల నిరసన

జన్మభూమి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కార్యక్రమంగా నిర్వహిస్తున్నారని ఎంపీపీ కస్తాల రవిబాబు ఆరోపించారు. బుధవారం కాండ్రపాడులో జరిగిన జన్మభూమి సభ వద్ద వైసీపీ నాయకులతో కలిసి ఆయన నిరసన తెలిపారు. వేదిక వద్ద బైఠాయించిన వైసీపీ నాయకులు అధికారులకు గులాబీ పువ్వులు అందజేసి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు కొండా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు రేపు

వీరులపాడు, జనవరి 3: ఈ నెల 5వ తేదీన మండలంలోని జయంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలోని మధిర, ఎర్రుపాలెం, కంచికచర్ల, వీరులపాడు, మండలంలోని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దొడ్డా వాసు బుధవారం తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కూడా అర్హులని తెలిపారు. ఉద యం 9 గంటలకు ప్రతి పాఠశాల నుంచి తరగతికి ఒక టీమ్‌వంతున హాజరు కావాలని తెపారు. అదేరోజు గ్రామంలో ఐదోతరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్ ఆగ్రహంతో కదిలిన యంత్రాంగం



జన్మభూమి సభ నిర్వహిస్తున్న హెబిటేషన్ కమిటీ సభ్యులు

నందిగామ, జనవరి 3: జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో మునిసిపల్ అధికారు లలో చలనం కలిగింది. జన్మభూమి కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం కాకుండా మొక్కుబడిగా నిర్వహిస్తున్న అధికారులపై మంగళవారం రాత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన అధికారులు బుధవారం షెడ్యూల్ ప్రకారం జన్మభూమి నిర్వహించేందు ఏర్పాట్లు చేశారు. షెడ్యూల్ ప్రకారం మునిసిపాలిటీలోని అన్ని వార్డులలో హెబిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిత్యం జన్మభూమి సభలు నిర్వహించాల్సి ఉంది. మునిసిపాలిటీ నిర్దేశించిన వార్డులలో తప్ప మిగిలిన వార్డులలో పాత జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తులు, వాటి స్థితి గతులపై చర్చించాల్సి ఉంది. విద్య, ఆరోగ్యం, ఆహారం తదితర అంశాలపై రోజు వారీ చర్చ జరపాల్సి ఉంది. ఈక్రమంలో బుధవారం కొన్ని వార్డులలో టెంట్‌లు ఏర్పాటు చేసి షెడ్యూల్ అమలు చేసేందుకు మునిసిపల్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే సిబ్బంది కొరత ఉన్నందున ఏక కాలంలో జన్మభూమి సభలు నిర్వహించలేక పోతున్నామని అధికారులు తెలిపారు. పట్టణంలోని ఎనిమిదవ వార్డులో హెబిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు.

సావిత్రిబాయిపూలేకు ఘన నివాళి



నందిగామ, జనవరి 3:బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి దాసరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వేపం స్వామి, జిల్లా కన్వీనర్ బంకా మహేష్‌లు సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె బాబూరావు, ఎం ప్రకాశరావు, శ్రీను, సుధాకర్, పాల్గొన్నారు.

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?**

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. **హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?**

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. **తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?**

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. **భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?**

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. **'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.**

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. **హిమాలయ నదుల గూర్చి తెలపండి?**

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. **అవపాతం అంటే ఏమిటి?**

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. **హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తుపానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతేకాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. **పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.**

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. **పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?**



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదు లేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. **మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?**

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది

2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.

3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు

4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.

6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.

7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.

8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?**

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. **భారతదేశ అక్షరాస్యత ఎంత?**

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. **జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?**

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. **2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?**

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. **భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. **భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. **ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. **ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. **జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?**

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. **లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీ జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. **మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?**

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల 2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల 3.విద్య, సైన్స్ సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. **దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.**

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...

1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.

2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.

3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. **భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?**

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. **కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.**

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునేవారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది

2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.

3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది

4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది

5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. **భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?**

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. **కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

జగ్గయ్యపేట నియోజకవర్గ

సినిమాలు

కమల:	హలో
నటరాజ్ ఏ/సీ:	ఎంసీఏ
సాయికృప :	టు కంట్రీస్

బులియన్

బంగారం :
రూ. 30,500(24 క్యారెట్లు-10గ్రా)
రూ. 28,060(22 క్యారెట్లు-10గ్రా)
వెండి: రూ.40,000(కేజీ)

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ సరఫరా తేదీ-ఫోన్ నెం.-ఆన్‌లైన్ నెం.
జయసంతోషి 23.12.17వరకు 222359, 223492; 9848824365
అన్నపూర్ణ 25.12.17వరకు 225500, 225400; 9666023456
శ్రీరామసత్య 29.12.17వరకు 225666;9848824365

సంక్షిప్తం

తాతయ్యకు ఘన సత్కారం



తాతయ్యను సత్కరిస్తున్న మహిళా సంఘం సభ్యులు

జగ్గయ్యపేట, జనవరి 3 : జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణా జలాలను అందించే పథకానికి శంకుస్థాపనచేసి, పనులు శరవేగంగా జరిగేలా వారం వారం సమీక్షిస్తున్న ఎమ్మెల్యే తాతయ్యను నాలుగో వార్డు జన్మభూమి సభలో జయం మహిళా సంఘం ఘనంగా సత్కరించింది. మహిళల చిరకాల వాంఛను నేరవేరుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళాసంఘం సభ్యులు కల్పన, ఝాన్సి, ఆర్‌పి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చార్ట్‌పేపర్‌పై సావిత్రిబాయి పూలే చిత్రం



జగ్గయ్యపేట, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రముఖ చిత్రకారుడు, ఫోటోగ్రాఫర్ అల్లి చంద్రశేఖర్ చార్టు పేపర్ పొడిరంగులతో ఆమె చిత్రాన్ని గీచి మహిళలకు అంకితం ఇచ్చారు.

ముగిసిన అయ్యప్ప బిక్ష

జగ్గయ్యపేట, జనవరి 3: అయ్యప్ప దేవాలయంలో 51 రోజుల పాటు అయ్యప్ప ధీక్షాస్వాములకు నిర్వహించిన బిక్ష కార్యక్రమం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే తాతయ్య, మాజీ ఎమ్మెల్యే ఉదయభాను, ఛైర్మన్ ఇంటూరి రాజగోపాల్ తదితరులు హాజరయ్యారు. అయ్యప్ప దేవస్థాన కమిటి సభ్యులు, భక్తబృందం పాల్గొన్నారు.

ఆరోగ్య ంపై అవగాహన

జగ్గయ్యపేట, జనవరి3: జన్మభూమి రెండో రోజు కార్యక్రమంలో భాగంగా పలు వార్డులలో ఆరోగ్య కార్యక్రమాలపై ప్రభుత్వ శాఖలు ప్రచారం నిర్వహించారు. 11వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ చారుగుండ్ల కొండా పాల్గొని ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.



ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్, అధికారులు

నిషేధిత భూముల జాబితాలో

సర్వే నెంబర్ 322కు మినహాయింపు



జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, ఛైర్మన్ ఇంటూరి, ఫ్లోర్ లీడర్ రాఘవ తదితరులు

జగ్గయ్యపేట, జనవరి 3 : ప్రభుత్వ నిషేధిత భూముల జాబితాలో ఉన్న వైవై కాలనీ సర్వే నెంబర్ 322ను తొలగింపచేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చెప్పారు. పట్టణంలో బుధవారం ఆరో వార్డు జన్మభూమి సభలో ఛైర్మన్ ఇంటూరి రాజగోపాల్ సర్వే నెంబర్ 322 నిషేధించటం వల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి, అక్కడ స్థలాలు, ఇళ్లు ఉన్న వాళ్లు ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తావించారు. అనంతరం మాట్లాడిన తాతయ్య అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించానని, రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 87మందికి మంజూరైయ్యాయని, పెన్షన్ల కింద నెలకు వార్డులో రూ.3.80లక్షలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఐదో వార్డులో జరిగిన వార్డుసభలో మునిసిపల్ ఛైర్మన్ ఇంటూరి రాజ గోపాల్, టీడీపీ ఫ్లోర్‌లీడర్లు గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్న ప్రాశన, అక్షరాభ్యాసం నిర్వహించారు. రుణ మాఫీ చెక్కులను అందజేశారు. సభల్లో కమిషనర్ పి.రమేష్, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ గఫూర్, వార్డు కౌన్సిలర్లు, హ్యాబిటేషన్, అంగన్‌వాడీ అధికారులు పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ తెలిపారు. బండిపాలెం, వేదాద్రి గ్రామాలలో బుధవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తీసుకొని ప్రభుత్వం నుంచి మంజూరైన రేషన్ కార్డులు, ఉపకార వేతనాలను అందజేశారు. ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞలు నిర్వహించారు. సర్పంచ్‌లు పెంట్యాల లక్ష్మి, జగజ్జీవన్‌రావ్, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకటనరసింహారావు, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి జగ్గయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

● జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జయంతిపురం గ్రామ వీఆర్‌వో ఆర్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో కుటుంబ సంక్షేమం, వైద్య ఆరోగ్యంపై చర్చా కార్యక్రమం నిర్వహించడంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లిఖార్జునరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఇస్లావత్ సుశీల, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

● **వత్సవాయిలో...:** రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జన్మభూమి కార్యక్రమం బుధవారం కంభంపాడు, వేములనర్వ గ్రామాల్లో జరిగింది. వేములనర్వ గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యకు జవాబుదారుగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కంభంపాడులో జరిగిన గ్రామసభలో పలు సమస్యలపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. మంచినీటి సమస్య పరిష్కరించాలని, డ్వాక్రా గ్రూపుల రివాల్వింగ్ ఫండ్, రుణాల మంజూరులో జరిగిన అవకతవకలపై అధికారులు వెంటనే సమాధానం చెప్పాలని టీడీపీ నాయకుడు గుంటి దాసు పలు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. ఎండీవో జయచంద్ర ప్రశ్నలకు ఆయా శాఖల అధికారులతో సమాధానం చెప్పించారు. అనంతరం గ్రామాల్లో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వేములనర్వలో జరిగిన కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎండీవో జయచంద్ర, తహసీల్దార్ బోజరాజు, ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, జడ్పీటీసీ సభ్యురాలు ఎల్.కమల, ఎంఈవో నాగరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు శాంతిబాబు, సుభాష్, సర్పంచ్‌లు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, పొదిలి పద్మ, జిల్లా మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు చావా అనసూయ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలో తాతయ్య వెల్లడి



కంభంపాడులో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

● **పెనుగంచిప్రోలులో...:** జన్మభూమి గ్రామసభల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా జరిగిందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని తోటచర్ల గ్రామంలో బుధవారం సర్పంచ్ రామానాథం, అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అర్జీలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎం ఈశ్వరరావు, ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, ఉపసర్పంచ్ వేముల సైదేశ్వరరావు, వైద్యాధికారి అనిల్ కుమార్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

● మండలంలోని వెంకటాపురం గ్రామంలో జన్మభూమి గ్రామసభలో గ్రామ వైసీపీ నాయకుడు మార్కపూడి గాంధీ పింఛన్‌ల మంజూరులో అధికారులు ఏకపక్షంగా చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సర్పంచ్ మార్కపూడి సుగుణమ్మ అధ్యక్షతన గ్రామసభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మార్కపూడి గాంధీ మాట్లాడుతూ అర్హతగల వారు వితంతు పింఛన్లకు దరఖాస్తు చేసి సంవత్సరాలు గడుస్తున్నా వారికి మంజూరు చేయకుండా అధికార పార్టీకి చెందిన వారికే పింఛన్లు మంజూరు చేస్తున్నారని, గాంధీతోపాటు ఆ పార్టీ నాయకులు మాదల ఉగ్రనరసింహారావు, తదితరులు అధికారులపై విరుచుకుపడ్డారు. దీనిపై స్పందించిన ప్రత్యేక అధికారి ఈశ్వరరావు మాట్లాడుతూ అర్హతగలవారి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పింఛన్లు మంజూరు అయ్యేలా తాము చర్యలు తీసుకుంటామని సర్ది చెప్పి వారిని శాంతింప చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కుంటముక్కల భద్రమ్మ, ఎంపీడీవో వై శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు



బండిపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



తోటచర్లలో డ్వాక్రా మహిళలకు రుణాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

జగ్గయ్యపేట, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. కమలాసెంటర్‌లో పూలే, సావిత్రిబాయి పూలేల విగ్రహానికి రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యానదయ్య, కార్యదర్శి డి. శ్రీనివాసరావు, ఎం.రాంబాబుగౌడ్, మల్లేశ్వరరావు, టి.కృష్ణ, ఏ. శివకుమారి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్థానిక సెంట్రల్ స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపారు. స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను హెచ్‌ఎం కుమార్ సత్కరించారు. విద్యార్థినులు సావిత్రిబాయి పూలే వేషధారణలో స్ఫూర్తిని కలిగించారు. మహిళా బీసీ సంఘం ఆధ్వర్యంలో పోలంపల్లి రాధ, పద్మ తదితరులు సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



సెంట్రల్‌స్కూల్‌లో మహిళా టీచర్లకు సన్మానిస్తున్న హెచ్‌ఎం

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో చిల్లకల్లులో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పూలేకు నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

దేశంలో మొట్ట మొదట బాలికల కొరకు స్కూలు ఏర్పాటు చేసి బలహీన వర్గాల మహిళలకు చదువు నేర్పిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆరేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆమోద స్పింటెక్స్‌ను సందర్శించిన ఎస్జీఎస్ విద్యార్థులు

జగ్గయ్యపేట ఎస్జీఎస్ కళాశాల ఎంకాం, బీకాం విద్యార్థులు ఆటోనగర్‌లో ఆమోద స్పింటెక్స్ కంపెనీని బుధవారం సందర్శించారు. కంపెని జీఎం వైఎస్ చౌదరి విద్యార్థులకు కంపెనీలో తయారయ్యే దారాల రకాలను దగ్గరుండి చూపించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రవి, రవికుమార్, జ్యోత్స్న, ధనేశ్వరరావు పాల్గొన్నారు. - **జగ్గయ్యపేట**



నూజివీడు
నియోజకవర్గం

నూజివీడు - ముసునూరు - ఆగిరిపల్లి - చాట్రాయి

పంచాయతీ షాపు సీజ్

ఆగిరిపల్లి, జనవరి 3: గ్రంథాలయం కాంప్లెక్స్‌లో పంచాయతీకి చెందిన షాపును బుధవారం అధికారులు సీజ్ చేశారు. ఇటీవల కాంప్లెక్స్‌లోని షాపులకు వేలం నిర్వహించగా ఒక దుకాణాన్ని దక్కించుకున్న ఓబులాపురపు నిర్మల ఆరు నెలలుగా లక్ష రూపాయల అద్దె బకాయి చెల్లించకపోవడంతో కార్యదర్శి రాజేష్ దుకాణాన్ని సీజ్ చేశారు.

సినిమాలు

ద్వారకా - హలో
తిరుమల - ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)
సత్యనారాయణ - 2 కంట్రీస్
మినీసత్యనారాయణ - ఒక్క క్షణం

సంక్షిప్తం


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు నాగేశ్వరరావు

జాతీయ సమావేశాలు విజయవంతం చేయాలి

సీపీఐ నేత నాగేశ్వరరావు పిలుపు

నూజివీడు టౌన్, జనవరి 3: సీపీఐ జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయాలని సభ్యుడు కొమ్మన నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. నూజివీడు అమర్‌భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో చర్చించటం జరుగుతుం దన్నారు. ఈనెల ఎనిమది నుంచి పదో తేదీ వరకు విజయవాడలో జరిగే సమా వేశాలను జయప్రదం చేయాలన్నారు. పట్టణ కార్యదర్శి వి.అనిల్‌కుమార్, చాట్రాయి మండల కార్యదర్శి తల్లాడ భాస్కర్‌రావు, రాయల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి ఎల్ఎల్ఆర్‌ను అందజేస్తున్న ఎంవీఐ నాగేశ్వరరావు

డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరి

మేళాలో ఎంవీఐ నాగేశ్వరరావు

నూజివీడు టౌన్, జనవరి 3: వాహనచోదకులు విధిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగిఉండాలని ఎంవీఐ వై.నాగేశ్వరరావు అన్నారు. సారథి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుభద్రతా నిబంధనలు అనుసరించి వాహనాలను నడపా లన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల వద్దకే వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్‌లను పంపిణీ చేయటం జరుగుతోందన్నారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.శ్రీధర్, ఏవో రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


పొలసానపల్లిలో ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం


నూజివీడులో ఉపాధ్యాయినులకు సత్కారం


పోలవరంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

విద్య ద్వారానే స్త్రీ విముక్తి

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

నూజివీడు రూరల్, జనవరి 3: విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని బాలికల పాఠశాలలు ప్రారంభించి, దేశంలోనే విద్యా ఉద్యమాన్ని చేపట్టిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రియాయి పూలే అని పొలసానపల్లి ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.స్వర్ణలత అన్నారు. పాఠశాలలో బుధవారం ఆమె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.స్వర్ణలతను ఘనంగా సత్కరించారు. సిబ్బంది దేవదత్తు, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● **నూజివీడు టౌన్, జనవరి 3:** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. మానవత చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ట్రస్ట్ చైర్మన్ ఎన్.బి.ఇబ్రహీమ్ నివాళులర్పించారు. సభ్యులు మానూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


తెల్లదేవరపల్లిలో సత్కారం

● **చాట్రాయి, జనవరి 3:** పోలవరం మెయిన్ ఎలిమెంటరీ ఆదర్శ పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆర్. నాగేశ్వరరావు మాట్లాడుతూ సావిత్ర స్త్రీ విద్యకు పునాదివేశారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● **విస్సన్నపేట, జనవరి 3:** విస్సన్నపేట, తెల్లదేవరపల్లి పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. తెల్లదేవరపల్లి యూపీ పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లను ప్రధానోపాధ్యాయులు కె.రంగా తదితరులు సత్కరించారు. విస్సన్నపేట జిల్లాపరిషత్ హైస్కూల్లో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయురాలు వెంకటేశ్వరమ్మ తదిరులు పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి కృషి

గ్రామసభలో మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన

ముసునూరు, జనవరి 3: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. సూరేపల్లిలో సర్పంచ్ కొల్లి అనిల్‌కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. 1993 నుంచి గట్టుపోరంబోకు భూములను సాగు చేసుకుంటున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వకుండా అధికారులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని, కార్యాలయాకు వెళితే సమాధానం కూడా చెప్పడం లేదని గ్రామస్థులు వాగ్వాదానికి దిగడంతో సభలో కొద్దిసేపు గందరగోళ నెలకొంది. పోలీసుల జోక్యంతో సభ సజావుగా సాగింది. స్పందించిన ముద్దరబోయిన రాజకీయాలకు అతీగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయడానికి అధికార యంత్రాంగం కృషిచేస్తున్నారన్నారు. కొందరు రైతులు డీడీలు తీసి సంవత్సరాలు గడుస్తున్నా నూతన ట్రాన్స్‌ఫారాల ఏర్పాటును జాబితా ప్రకారం చేయకుండా ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌బాబు తనకు అనుకూలంగా వున్నవారికే ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు అలాగే లోవోల్టేజి సమస్యతో నష్టపోతున్నామన్నారు. వెంటనే పరిష్కరిస్తామని ఎంపీడీవో కె.పార్థసారథి హామీఇవ్వడంతో రైతులు శాంతించారు. అనంతరం నూతన రేషన్‌కార్డులతోపాటు డ్వాక్రా మహిళలకు ఒక కోటి 35లక్షల రుణాల చెక్కు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సూరేపల్లిలో 21 అర్జీలు, లోపూడిలో 165 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ కె.బి.సీతారామ్ తెలిపారు. ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ చల్లగుళ్ల జ్యోతిర్మయ్, సీడీపీవో మంగమ్మ, టీడీపీ నాయకులు దేవినేని ఢలరామ్, గద్దె రఘుబాబు, శెట్టిపల్లి అప్పారావు పాల్గొన్నారు.

ఇద్దరు మహిళలు బైండోవర్

ఆగిరిపల్లి, జనవరి 3: పెట్రోల్ బంకు ఎదురుగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు మహిళలపై ఎస్సై ఎం.లక్ష్మణ్ బైండోవర్ కేసు నమోదు చేశారు. గతంలో పట్టుబడిన దరావతు రమాదేవి, గగులోతు బుజ్జిల పై స్థానికుల ఫిర్యాదు మేరకు బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పరిచారు. వీరి నుంచి రూ.లక్ష విలువచేసే వ్యక్తిగత పూచికత్తు బాండ్‌ను తీసుకున్నారు.



డీఈ కార్యాలయం ఎదుట విద్యుత్ ఉద్యోగుల ప్రదర్శన

కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

నూజివీడు టౌన్, జనవరి 3: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు డీఈ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ పశ్చిమ కృష్ణా కార్యదర్శి ఎన్.సి.హెచ్.శ్రీనివాసరావు మాట్లా డుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 27నుంచి చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్మికుల సంఘం నాయకులు రమేష్, సతీష్, చందు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి జి.రాజు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మూసా, డివిజన్ అధ్యక్షుడు ఎం.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

చాట్రాయి, జనవరి 3: మర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నూజివీడుకు చెందిన కిక్కవరపు కిరణ్ క్రీడా దుస్తులు బుధవారం అందజేశారు. ఇటీవల చాట్రాయిలో జరిగిన మండలస్థాయి ఆటలపోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు కేశవరావు, పీఈటీ దాసరి సతీష్, దాత కిక్కవరపు కిరణ్ తదితరులు అభినందించారు.


క్రీడాకారులతో ఉపాధ్యాయులు, దాత

నూజివీడులో కూరగాయల ధరలు

వంగ రూ.17, టమాట రూ.10, బెండ రూ.22, బీర రూ.28, కాకర రూ.22, పచ్చిమిర్చి రూ.21, దోస రూ.20, దొండ రూ.20, చిక్కుడు రూ.42, బంగాళదుంప రూ.14, చేమదుంప రూ.36, కంద రూ.26, ఉల్లిపాయలు రూ.39, ఆకుకూరల కట్ట రూ.2.

శోభనాచలుని హుండీ ఆదాయం రూ.1.28 లక్షలు

ఆగిరిపల్లి, జనవరి 3: ఆగిరిపల్లి శ్రీశోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,28,725 వచ్చిందని ఆవో ఆచంట శ్రీనివాస్ తెలిపారు. గత ఏడాది జూన్ 23 నుంచి ఇప్పటి వరకు ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించి కానుకలను బుధవారం లెక్కించినట్లు ఆయన తెలిపారు.

సంక్షిప్తం


హజరత్ మహబూబ్ సుబాని దర్గా

ఉరుసు ఉత్సవం నేడు

ఆగిరిపల్లి, జనవరి 3: హైస్కూల్ రోడ్డులోని హజరత్ మహబూబ్ సుబాని దర్గా 46వ ఉరుసు మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దర్గా వద్ద ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి, గుర్రాలు, ఒంటెలతో గంధ ఊరేగింపు నిర్వహించనున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు షేక్ బాషా, ఖాదర్‌బాషా తెలిపారు. ఉత్సవంలో భాగంగా వేలాదిమందికి అన్నసంతర్పణ జరుగుతుందన్నారు. శుక్రవారం దర్గాలో దీపారాధన నిర్వహిస్తామన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ముసునూరు, జనవరి 3: ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే పచ్చదనం, పరిశుభ్రతతోనే సాధ్యమని ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రరావు అన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా వేల్పుచర్ల పంచాయతీ కార్యాలయంలో వీఆర్వో దేవసహాయం ఆధ్వర్యంలో గ్రామస్థులకు, విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మరుగుదొడ్ల వినియోగంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ 5 నుంచి

విస్సన్నపేట, జనవరి 3: పుట్రేల రోడ్డులోని కల్చరల్ రిక్రియేషన్ క్లబ్‌లో ఈనెల ఐదో తేదీ నుంచి పజ్జూరి రమేష్, ఈడా గణేష్ మెమోరియల్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు మొదటిబహుమతిగా రూ.ఏడు వేలు, రెండో బహుమతిగా రూ.ఐదువేలు, మూడో బహుమతిగా రూ.నాలుగు వేలు, నాలుగో బహుమతిగా రూ.మూడు వేలు చొప్పున అందజేస్తారు. ఎంట్రీఫీజు రూ.300 చెల్లించి పేర్లు ఈ నెల ఐదో తేదీలోపు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 84998 20707 నంబరుకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.


చిన్నాగిరిపల్లి సభలో మాట్లాడుతున్న బచ్చుల అర్జునుడు


మిట్టగూడెంలో ఇళ్ల స్థలాలపై ప్రశ్నిస్తున్న మహిళలు


చనుబండలో ముగ్గులను పరిశీలిస్తున్న శారదాదేవి తదితరులు

సీఎం కృషితో అభివృద్ధి బాట..

• జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు • వెల్లువలా అర్జీలు • అధికారుల తీరుపై ప్రజలు, ప్రజాప్రతినిధుల ఆగ్రహం

ఆగిరిపల్లి, జనవరి 3: చంద్రబాబు తన తెలివితేటలనే పెట్టుబడిగా పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నారని ఎమ్మెల్సీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు అన్నారు. చిన్నాగిరిపల్లిలో బుధవారం జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను చర్చించేందుకు అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలు ప్రభుత్వం ప్రజలకోసం చేస్తున్న మంచి పనులను భగ్నం చేసేందుకు రోడ్లమీదకు వచ్చి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు పక్కాఇళ్లు కట్టకుండానే కట్టినట్లుగా చూపి 4,600 కోట్లు దోచుకున్నట్లు కాగ్ బట్టబయలు చేసిందన్నారు. రికార్డుస్థాయిలో డ్వాక్రా మహిళలకు లింకేజి రుణాలు ప్రభుత్వ అందజేస్తుందన్నారు. ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదల వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి దాదాపు రూ.నాలుగు కోట్ల వరకు మంజూరు చేశారన్నారు. ప్రత్యేకాధికారి సి.ఎస్.ఎ. ప్రసాద్, తహసీల్దార్ సి.హెచ్.ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో గౌసియాబేగం, చిట్నేని వెంకటశివరామక్రష్ణారావు పాల్గొన్నారు.

పోతవరప్పాడులో 13, తోటపల్లిలో 64, చిన్నాగిరిపల్లిలో 72 దరఖాస్తులు వచ్చాయి. చిన్నాగిరిపల్లిలో ఏడుగురికి కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఆరోగ్యశాఖ ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాల్లో 169 మందికి ఉచిత వైద్యసేవలు, మందులు పంపిణీ చేశారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

నూజివీడు రూరల్, జనవరి 3: దిగవల్లి, తూర్పుదిగవల్లి, మిట్టగూడెం గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. మిట్టగూడెం సర్పంచ్ వెలివెల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జన్మభూమి ఇన్‌చార్జి కె.శారదాదేవి పాల్గొన్నారు. గ్రామస్థులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకురావడంతోపాటు ఇళ్ల స్థలాల మంజూరు చేయించాలని కోరారు. దీనిపై తహసీల్దార్ జి.విక్టర్‌బాబును ప్రశ్నించగా గత జన్మభూమిలో ఆరుగురు లబ్ధిదారులు ఇళ్ళస్థలాల కోసం అర్జీలు ఇచ్చారు. వాటిని ఆన్‌లైన్ చేశామన్నారు. భూమి లేకపోవడంతో కొనుగోలుచేసి అందజేసేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.అనురాధ, డీఎస్‌వో బెనర్జీ తదితరులు మహిళా సంఘాలకు ప్రభుత్వం అందజేసిన రూ.84,48,000 బ్యాంకు లింకేజి రుణాల చెక్కును అందజేశారు. అలాగే చంద్రన్న బీమా బాండ్లు, రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీల్లో పాల్గొన్నవారికి అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్లూరి వెంకట రవీంద్ర బహుమతులు అందజేశారు. దిగవల్లిలో మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు బాణావతు భద్రు, మండల పార్టీ అధ్యక్షుడు పొట్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు ప్రజలకు తెలియడానికే జన్మభూమి

చాట్రాయి, జనవరి 3: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియ చెప్పడానికే ప్రభుత్వం జన్మభూమి - మాఊరు నిర్వహిస్తోంది భూపరిపాలనశాఖ కార్యదర్శి శారదాదేవి అన్నారు. చనుబండలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు సరైన అవగాహనలేక వినియోగించుకోలేకపోతున్నారన్నారు. ప్రజలు సభలకు వచ్చి పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులపై చిన్నచూపు తగదని, ఇక్కడ నైపుణ్యలైన వైద్యులతోపాటు, సాంకేతిక నిపుణులు ఉన్నారన్నారు. ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవద్దన్నారు. తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వైద్యులు, సిబ్బంది అంకితభావంతో సేవలందిస్తే ప్రజలు ఇక్కడికే వస్తారన్నారు. ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీడీవో వెంకటరమణ, సర్పంచ్ మోరంపూడి అనసూర్య, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శులు మందపాటి బసవారెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు నక్కా రాము, చీదిరాల మారేశ్వరరావు, కందుల కృష్ణ, మౌలాలీ పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

గ్రామసభలో గర్భిణులకు సర్పంచ్ మోరంపూడి అనసూర్య సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిత్తపూరులో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఇదే సమయంలో పలువురు మహిళలు డ్వాక్రా రుణమాఫీ జరగలేదని మొరపెట్టుకున్నారు.

సబ్‌డివిజన్ 'గ్రిగ్'లో సత్తాచాటిన 'దిగవల్లి'

నూజివీడు రూరల్, జనవరి 3: దిగవల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు సబ్‌డివిజన్ గ్రిగ్‌మెమోరియల్ పోటీల్లో ప్రతిభ చూపినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఆర్.భవానీ తెలిపారు. మైలవరంలో జరిగిన పోటీల్లో సీనియర్ బాలికల విభాగం సాఫ్ట్‌బాల్లో ప్రథమస్థానం సాధించగా, త్రోబాల్లో జూనియర్ విభాగంలో బాలికలు విజయం సాధించారన్నారు. విజేతలను పీఈటీ నాగేశ్వరరావును పాఠశాల సిబ్బంది, సర్పంచ్ ముదగన గిరిబాబు, ఎస్ఎంసీ చైర్మన్ కె.రమేష్, వైస్‌చైర్మన్ పి.సూర్యనారాయణ అభినందించారు.



పోటీల్లో గెలుపొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు


విజేతలతో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

క్రీడల్లో చిన్నంపేట విద్యార్థుల ప్రతిభ

చాట్రాయి, జనవరి 3: అవనిగడ్డలో ఇటీవల జరిగిన గ్రిగ్‌మెమోరియల్ బాలికల ఆటల పోటీల్లో చిన్నంపేట సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు సీనియర్స్ విభాగం ఖోఖోలో విన్నర్స్‌గా, టెన్నికాయిట్‌లో రన్నర్స్‌గా, 400మీటర్ల పరుగులో మూడో స్థానంలో నిలిచారు. విజేతలను ప్రిన్సిపాల్ పలగాని శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?**

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. **హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?**

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. **తుంగభద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?**

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. **భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?**

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. **'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.**

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. **హిమాలయ నదుల గూర్చి తెలపండి?**

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. **అవపాతం అంటే ఏమిటి?**

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. **హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. **పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.**

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. **పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?**



పటం : గంగ, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. **మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?**

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?**

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. **భారతదేశ అక్షరాస్యత ఎంత?**

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. **జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?**

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. **2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?**

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. **భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. **భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. **ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. **ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. **జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?**

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. **లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. **మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?**

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. **దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.**

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. **భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?**

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. **కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.**

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. **భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?**

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. **కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

తిరువూరు
నియోజకవర్గం

తిరువూరు - విస్సన్నపేట - ఎ.కొండూరు - గంపలగూడెం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రమ్య గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర - హలో
న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీకృష్ణా - ఒక్క క్షణం
వెంకట్రామా- ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)

ఆటల పోటీలు నేటి నుంచి

తిరువూరు. జనవరి 3: శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా గురువారం నుంచి ఆరో తేదీ వరకు డిగ్రీ కళాశాల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు బుధవారం తెలిపారు. తిరువూరు, ఎ.కొండూరు, నూజివీడు, విస్సన్నపేట, మైలవరం, రెడ్డిగూడెం, చాట్రాయి, గంపలగూడెం మండల విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారన్నారు.

ఏడీజే కోర్టు ప్రారంభం నేడు

తిరువూరు. జనవరి 3: అడిషనల్ ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టును డిజిటల్ చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి రామసుబ్రమణ్యన్ గురువారం ప్రారంభిస్తారని విజయవాడ జిల్లా 12వ అదనపు న్యాయమూర్తి వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ విధానం వలన సమయం, వ్యయ వృథా కాదన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు

గంపలగూడెం, జనవరి 3: ఉటుకూరుకు చెందిన వాసవీ, వనితా, కన్యకా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలం రాజులదేవరపాడు గ్రామంలో అమ్మనాన్నల వృద్ధాశ్రమానికి ఉటుకూరుకు చెందిన పద్మనాభుని చిన్న నరసింహారావు రెండు వేల రూపాయలు విలువచేసే నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ జిల్లా అదనపు కోశాధికారి సర్వేశ్వరరావు, వాసవీ, వనితా, కన్యకా క్లబ్‌ల ప్రతినిధులు నాగేంద్రరావు, స్వాతి, దుర్గాప్రసన్న, యుగంధర్, రమాదేవి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఇసుక రవాణాపై తహసీల్దార్‌ను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



విమర్శలకు సమాధానం ఇస్తున్న టీడీపీ నాయకులు

అర్హులకు పథకాలు అందడంలేదు

ఎమ్మెల్యే రక్షణనిధి, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం

గంపలగూడెం, జనవరి 3: పక్కాగృహాలు, పింఛన్లు అర్హులకు మంజూరు చేయడం లేదని, దీనిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని టీడీపీ నాయకులకు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి వినగడప జన్మభూమి గ్రామసభలో సవాల్ విసరడంతో ఇరువర్గాలు బాహాబాహీకి తలపడ్డాయి. వినగడప, కొత్తపల్లి, లింగాల పంచాయతీ కార్యాలయాల వద్ద బుధవారం అధికారులు జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. అంతకుముందు గ్రామసభలో ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హులకు పింఛన్లు, పక్కాగృహాలు, రేషన్‌కార్డులు మంజూరు చేశామని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. దీనికి రక్షణనిధి సమాధానమిస్తూ ప్రభుత్వ విధానాలను తూర్పార పట్టారు. రక్షణనిధి మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా ఫ్యాక్టరీలకు తరలిస్తూ ఇసుక డంప్‌లు నిర్వహిస్తున్నారని, కట్టలేరు ఇసుకను ఏరియాల వారీగా పంచుకున్నారని, ఒక ఇసుక కూపన్‌పై 20 ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తోంది ఎవరో తనకు తెలుసునన్నారు. పింఛన్, పక్కాగృహం, మరుగుదొడ్డి మంజూరు చేసే పరిస్థితి ప్రజల నుంచి గెలిచిన సర్పంచ్‌కి, ఎమ్మెల్యేకు లేకుండాపోయిందన్నారు. అధికారమంతా జన్మభూమి కమిటీలకు అప్పగించారన్నారు. దీనిపై స్పందించిన డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు ఇసుక దందా చేస్తున్న వారి పేర్లు బయటపెట్టాలని, తమ పార్టీవారు ఉంటే సస్పెండ్ చేయిస్తామన్నారు. తానే స్వయంగా ఇసుక అక్రమ రవాణాదారులను స్వయంగా పట్టిస్తానని ఎమ్మెల్యే సభలో వివరణ ఇచ్చారు. 20 నుంచి 30 ఎకరాలు భూములు ఉన్నవారికి పక్కాగృహాలు మంజూరు చేసి పూరిగుడిసెల్లో ఉన్నవారిని పక్కన పడేశారని, ఇద్దరు బిడ్డలున్న వితంతువులకు పెన్షన్ ఇవ్వకుండా తమ సొంత వ్యక్తులకు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై ఎమ్మెల్యే, ఎంపీపీల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, ఎంపీటీసీ సభ్యుల సంఘం అధ్యక్షుడు వీరారెడ్డి, టీడీపీ లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆనందస్వరూప్, పుల్లయ్యచౌదరి, తహసీల్దార్ షకీర్ ఉన్నీసాబేగం, ఎంపీడీవో కుర్రా ప్రభాకరరావు, ఎంఈవో సోమశేఖర్‌నాయక్, సర్పంచ్ నరెడ్ల వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

తిరువూరు. జనవరి 3: అక్కపాలెం మండల పరిషత్ పాఠశాలలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం బోసుబొమ్మ సెంటర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆర్.ఆర్.కె.చారి, కాలసాని నాగేశ్వరరావు, నాయుడు రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెంలో..

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 113 మంది ఉపాధ్యాయురాళ్లను పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉటుకూరు, సత్యాలపాడు, గంపలగూడెం జిల్లాపరిషత్ హైస్కూల్, వినగడప యూపీ స్కూల్స్‌లో ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో యూటీఎఫ్ కార్యాలయంలో మరో ఆరుగురు ఉపాధ్యాయురాళ్లను సత్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు బూరుగు జమలయ్య, శ్రీనివాసరావు, శేషిరెడ్డి, వెంకట్రామయ్య, శ్రీనివాసరావు, సంజీవరెడ్డి, సుధాకరరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, ఎన్ఎస్‌పీ ఎడమకాల్వ కమిటీ ఛైర్మన్ పుల్లయ్యచౌదరి పాల్గొన్నారు.

వాసవీక్లబ్ అధ్యక్షుడిగా సూర్యప్రకాశరావు

గంపలగూడెం, జనవరి 3: వాసవీక్లబ్ అధ్యక్షుడిగా నేరేళ్ల సూర్యప్రకాశరావును గోసవీడు మదనవేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సముద్రాల శ్రీనివాసరావు, కోశాధికారిగా నేరేళ్ల నగేష్‌తోపాటు మరో 27 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. క్లబ్ డిప్యూటీ గవర్నర్ కొత్తగుండ ప్రసాద్, రీజనల్ ఛైర్మన్ లక్ష్మణరావు, రామకృష్ణ, నాళ్ల చిన్నసత్యంబాబు, ఒదినేపల్లి వెంకటేశ్వరరావు, జగన్మోహనరావు, సముద్రాల నరసింహారావు పాల్గొన్నారు.



సమస్యలు గుర్తించి.. పరిష్కారానికి కృషి

జయప్రకాష్ నారాయణ



తిరువూరులో మాట్లాడుతున్న జయప్రకాష్ నారాయణ



పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్ తదితరులు

తిరువూరు. జనవరి 3: అన్ని వర్గాల సమస్యలు గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకే ప్రభుత్వం సాధికార మిత్రులను ఏర్పాటు చేసిందని నియోజకవర్గం జన్మభూమి పరిశీలకుడు, కల్లుగీత కార్మికుల ఫెడరేషన్ ఛైర్మన్ తాతా జయప్రకాష్‌నారాయణ అన్నారు. మూడు, నాలుగు వార్డుల్లో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో మాట్లాడుతూ చంద్రబాబు వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా వర్గాలకు రుణాలు అందించి ఆర్థిక ప్రగతి సాధించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకాధికారి ఎ.డి.ఎ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి, వైస్‌ఛైర్మన్ సోమవరపు నరసింహారావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు, వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కందిమళ్ల శేషగిరిరావు, కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ హుస్సేన్ పాల్గొన్నారు.

మండలంలోని వామకుంట్ల, వావిలాలల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారి రవికుమార్, ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, తహసీల్దార్ ఎన్.విజయకుమార్, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, సర్పంచ్‌లు గోదా మంగమ్మ, రాజవరపు కృష్ణయ్య, బండి పార్థసారథి, చెకూరి సుజాత తదితరులు పాల్గొన్నారు.

సమర్థంగా సంక్షేమ పథకాలు

ఎ.కొండూరు, జనవరి 3: లోటుబడ్జెట్‌తో పరిపాలన ప్రారంభించిన సీఎం చంద్రబాబు అన్ని ఒడుదుడుకులు ఎదుర్కొని అభివృద్ధి, సంక్షేమం పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి అన్నారు. పోలిశెట్టిపాడు, మారేపల్లిల్లో బుధవారం జరిగిన జన్మభూమిలో పాల్గొని మాట్లాడుతూ వచ్చిన అర్జీలను పరిశీలించి అర్హులందరికీ సంక్షేమం అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వితంతువులు, దివ్యాంగులకు, వృద్ధులకు పింఛన్‌తోపాటు యువతకు ఉపాధి కోసం రుణాలు ప్రభుత్వ మంజూరు చేస్తుందన్నారు. ఎంపీపీ వాసం మునియ్య, టీడీపీ నాయకులు అలవాల రమేష్‌రెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్ యశోద, ఎంపీటీసీ సభ్యురాలు గ్రేసమ్మ, ఎంపీడీవో నాంచారరావు, మారేపల్లిలో తహసీల్దార్ సురేష్‌కుమార్, సర్పంచ్ నాగేంద్రమ్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొండపర్వలో 214 అర్జీలు

విస్సన్నపేట, జనవరి 3: కొండపర్వ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జన్మభూమి గ్రామసభ జరిగింది. సర్పంచ్ మట్టా సుజాత అధ్యక్షతన జరిగిన సభలో 214 అర్జీలను అధికారులకు అందజేశారు. ఎంపీడీవో జి.రాణి, జడ్పీటీసీ సభ్యురాలు మట్టా ధనలక్ష్మి, ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సీడీపీవో ఇందిరాకుమారి, ఏవో చాముండేశ్వరి, మండల టీడీపీ అధ్యక్షుడు నెక్కళపు శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా బీసీసెల్ కార్యదర్శి పలగాని మాధవరావు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి పట్టాదార్ పాస్ పుస్తకాలు, రేషన్ కార్డులు అందజేశారు. సీడీపీవో ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. చంద్రుపట్ల గ్రామసభలో టీడీపీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. 47 అర్జీలు వచ్చాయి. జవ్వాది వెంకటేశ్వరరావు, సుధీర్‌బాబు, వడ్లమూడి మాధవరావు, సర్పంచ్ కాటూరి మరియమ్మ పాల్గొన్నారు.

సినిమాలు

నటరాజ్	: 10	సిరికృష్ణ	: ఒక్కక్షణం
రేవతి	: మళ్ళీరావా	సిరి వెంకట్	: ఎంసీఏ
మినీ రేవతి	: జూలియట్ లవర్ఆఫ్ ఇడియట్	వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
వినాయక్	: టు కంట్రీస్	రామ్‌శాంతి	: సీతరామునికోసం
		బృందావన్	: తొలిపరిచయం
		రామరాజు	: హలో

మున్సిపల్ స్కూళ్లకు కార్పొరేట్ లుక్

చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్ , జనవరి 3 : పట్టణంలోని మునిసిపల్ స్కూళ్ళను డబ్బా స్కూళ్ళుగా పిలిచేవారని, ఈ పాఠశాలలకు కార్పొరేట్ స్టైల్ కల్పిస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు.

5వ వార్డులో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో చైర్మన్ పాల్గొని ప్రసంగించారు. పాఠశాలలకు బెల్ సహకారంతో రూ.50 లక్షల ఫర్నీచర్ అందించామన్నారు. ఈవారంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో వెయ్యి బెంచీలను సమకూర్చామన్నారు. పట్టణంలో గ్రీనరీని అభివృద్ధి చేశామన్నారు. పాండురంగస్వామి ఉత్సవాలను గత నాలుగేళ్ళుగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం 2200 ఎన్టీఆర్ ఇళ్ళు మంజూరు చేసిందన్నారు. తాజాగా 6400 జి+3



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్, తదితరులు

ఇళ్ళు నిర్మించేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల ప్రకారం సీఎం చంద్రబాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి కాపులకు రుణాలు అందిస్తున్నారన్నారు. తన వార్డులో రెండు కోట్ల వ్యయంతో ఒక తాగునీటి రిజర్వాయరును నిర్మిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కొనకళ్ళ బుల్లయ్య, చిలంకుర్తి తాతయ్య, బచ్చుల అనీల్‌కుమార్, కొట్టె వెంకట్రావు, శ్రీధర్, డాక్టర్ పి.వి .రమేష్‌కుమార్, ఇలియాస్‌పాషా, షేక్ అమీర్, అబ్దుల్ అజీం, కమిషనర్ జస్వంతరావు, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండపల్లి పాండు రంగారావు, పాండురంగస్వామి ఆలయ అర్చకుడు టేకి గంగాధరం, రిటైర్డు వ్యాయామ ఉపాధ్యాయుడు నడికోట నాగేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. బాలింతలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. 5, 6, 7, 8 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

సంక్షిప్తం



మాట్లాడుతున్న వేదపండితులు విష్ణుభొట్ల సూర్యనారాయణ శర్మ

రమణమహర్షి బోధనలు ఆచరణీయం

మచిలీపట్నం-టౌన్ , జనవరి 3 : భగవాన్ రమణ మహర్షి బోధనలు ఆచరణీయమని ఘనాపాఠి విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ అన్నారు. రమణ మహర్షి 138వ జయంతి సందర్భంగా రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అరుణాచల నామస్మరణ జరిగింది. రమణ మహర్షి చిత్రపటానికి పలువురు భక్తులు పూలమాలలు వేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మికవేత్త సూర్యానారాయణ శర్మ మాట్లాడుతూ అరుణాచలాన్ని ఒక గొప్ప జ్ఞాన కేంద్రంగా గుర్తించారన్నారు. రమణ మహర్షి గురుబోధ, గురుతత్వాలను ఈసందర్భంగా సూర్యనారాయణశర్మ వివరించారు. మానవులు ఒక్కసారైనా అరుణాచలాన్ని సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కొల్లిపర నాగేశ్వరప్రసాద్, ఎ.వి.ఆర్.రాజు, పవన్‌కుమార్, పి.వి.ఫణికుమార్, ఆలయ మేనేజర్ టి.వి.వి .మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, తదితరులు

సంక్షేమం అందించేందుకే జన్మభూమి

మచిలీపట్నం- రూరల్ , జనవరి 3 : ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 5 విడత జన్మభూమి నిర్వహిస్తుందని ఎంపీపీ కాగిత వెంక టేశ్వరరావు అన్నారు. మండల పరిధిలో వరుసగా రెండో రోజు నిర్వహించిన కెపిటిపాలెంలో ఆయన మాట్లాడారు. వాడపాలెం, తుమ్మల చెరువు, నెలకుర్రులో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో గత 4 విడత జన్మభూమి కార్యక్రమంలో అర్జీ చేసిన దారఖాస్తుదారులు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని తమ గోడు చెప్పుకోవడాని ప్రజాప్రతినిధులు కానరావడం లేదని పెదవి విరిచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కుంచే నాని, తదితరులు పాల్గొన్నారు.



చల్లరాస్తా సెంటర్‌లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

సావిత్రి బాయి పూలే సేవలు ఆదర్శనీయం

మచిలీపట్నం- రూరల్ , జనవరి 3 : సావిత్రి బాయి పూలే సేవలు ఆదర్శనీయమని సామాజిక కార్యకర్త మైనంపూడిసాయిబాబా అన్నారు. స్థానిక చల్లరాస్తా సెంటర్‌లో బుధవారం సావిత్రి బాయి పూలే 186 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాయిబాబు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే చేసిన సేవలు గర్వకారణమని పలువురు వక్తలు ప్రసంగించారు. సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈకార్యక్రమంలో దోవారి ధనలక్ష్మీ, వీర్ల అంజనాదేవి, పద్మావతి, అయూబ్‌బేగ్, ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, షేక్ మౌలాలి, నరహరిశెట్టి ప్రసాద్, ఆరిఫ్ పాషా, సూరిశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలు నెరవేర్చాలి

మచిలీపట్నం-టౌన్ , జనవరి 3 : సావిత్రిబాయి పూలే ఆశయాశయాల మేరకు బాలికల విద్యకు టీచర్లు తగిన ప్రాధాన్యత కల్పించాలని బీటీపీ రాష్ట్ర అధ్యక్షుడు చేబ్రోటు శరత్ చంద్ర అన్నారు. స్థానిక బస్టాండు సెంటర్‌లోని బీటీపీ కార్యాలయంలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మట్టా రాజేష్, బి.రవికుమార్, కొనకళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీటీపీ నాయకులు శరత్ చంద్ర, రవికుమార్ తదితరులు

ఉచిత హోమియో వైద్య శిబిరం

మచిలీపట్నం- రూరల్, జనవరి 3 : స్థానిక 12 వార్డులో పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ దేవేంద్ర కుమార్ ఉషా హోమియో క్లీనిక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, వార్డు ప్రజలు పరీక్షలు చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లోగిశెట్టి వెంకటస్వామి, జన్మభూమి కమిటీ సభ్యులు, మునిసిపల్ సభ్యులు పి.శ్రీనివాస్, దేవి, ప్రశాంతి, జయచంద్ర,కళాశాల ప్రిన్సిపల్ మాలతిరేఖ, అధ్యాపకులు క్రిష్ణ, హిమాలినిదేవి, మేరికృపాబాయి, ఎన్.ఎస్.ఎస్.కో- ఆర్డినేటర్ కె.రాజమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

క్యాటరింగ్‌కు రుణాలు అందజేయండి

మచిలీపట్నం-టౌన్, జనవరి 3 : క్యాటరింగ్ సంస్థలకు రుణాలు ఇప్పించాలని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూరికి క్యాటరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డపాటి వెంకట కుటుంబరావు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పి.వి.ఫణికుమార్, గాదె శ్రీనివాసరావు, చోడవరపు ప్రసూన తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సంకు సురేంద్రరావు తదితరులు

పిల్లల అంధత్వ నివారణకు కృషి

● డాక్టర్ సురేంద్రరావు

మచిలీపట్నం-టౌన్ , జనవరి 3 : పిల్లల్లో అంధత్వం పెరుగుతోందని దీనిని దృష్టిలో ఉంచుకుని వివిధ దేశాల్లో నేత్ర వైద్యశాలలు నిర్మిస్తున్నామని గ్లోబల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (జీపీవో) డైరెక్టర్, ప్రవాసాంధ్రుడు డాక్టర్ సంకు సురేంద్రరావు అన్నారు. స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాల రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన గౌతమి నేత్ర వైద్యశాలను బుధవారం డా. సురేంద్రరావు ప్రారంభించారు. ఈ వైద్యశాలకు శిష్టా రామమోహనరావు, నాగమణి దంపతులు దాదాపు కోటి రూపాయల ఇంటిని దానం చేశారు. ఈసందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ సంస్థ జీపీవో ఆధ్వర్యంలో ఇరాన్, ఇరాక్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, సౌత్ ఆఫ్రికాల్లో నేత్రవైద్యశాలలు స్థాపించామన్నారు. ఈ గౌతమి నేత్ర వైద్యశాలకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. రాజమండ్రి గౌతమి నేత్రాలయ కార్యదర్శి వి.వి.కుమార్ మాట్లాడుతూ, బందరులో అతివిలువైన రిట్‌కేం పరికరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ పరికరం ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రిలో మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, డా. జానకి, డాక్టర్ హనుమంతరావు, డా. శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ బి.శ్రీనివాసాచార్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం హిందూ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులకు అవగాహనా సదస్సు జరిగింది. కాగా, ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్య బృందంతో పాటు రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణసింగ్, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టిబాలాజీ, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.